RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)

You can download news from our 'AMS News Agency'

Logon to our website and registar.

www.ashishmediaservices.blogspot.com

Contant No. :9247698676

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 28 ‖ సంచిక :120 ‖ హైదరాబాద్ ‖ ఆదివారం,జూన్ 08, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12



# కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఫిక్స్

- ఎట్టకేలకు మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్
- కొన్ని నెలలుగా తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై కొనసాగుతున్న ఊహాగానాలకు తెర
- రేపు కేబినెట్ విస్తరణలో ముగ్గురికి చోటు దక్కే అవకాశం ఉంది
- అయితే ఈ ముగ్గురు ఎవరనే దానిపై ఉత్కంఠ నెలకొంది
- ఇప్పటి వరకు ఎస్సీ సామాజికవర్గానికి కేబినెట్‌లో ప్రాధాన్యత లేదు.

**హైదరాబాద్**

గత కొన్ని నెలలుగా తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై కొనసాగుతున్న ఊహాగానాలకు తెరపడింది. ఎట్టకేలకు మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆదివారం తెలంగాణ కేబినెట్ విస్తరణ జరుగనుంది. మంత్రివర్గంలో కొత్తగా ముగ్గురికి చోటు దక్కనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇప్పటి వరకు 12 మంది కేబినెట్‌లో మంత్రులుగా ఉన్నారు. మరో ఆరు స్థానాలను భర్తీ చేయాల్సి ఉంది. అయితే ఏడాదిన్నరకు పైగా కేబినెట్ విస్తరణ జరగలేదు. దీంతో కాంగ్రెస్ పార్టీలో ఆశావాహుల సంఖ్య పెరిగింది. తమకు అవకాశం ఇవ్వాలంటూ అధిష్టానం చుట్టూ నేతలు తిరుగుతున్న పరిస్థితి. ఇటీవల మీనాక్షీ నటరాజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్‌గా నియమితులైన తర్వాత ఆశావాహులంతా కూడా ఆమె కలిసి మంత్రి పదవి కోసం వినతులు చేశారు. కొత్తగా ఎన్నికైన నేతలు, సీనియర్ నేతలు తమకు అవకాశం కల్పించాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డితో పాటు, ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ పెద్దలను కలుస్తున్నారు. ఈ క్రమంలో మంత్రి వర్గ విస్తరణపై కాంగ్రెస్ హైకమాండ్ సంకేతాలు ఇచ్చింది. రేపు మంత్రి వర్గ విస్తరణ ఉండే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీనిపై ఈరోజు రాజ్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. మంత్రి వర్గ విస్తరణకు సంబంధించి ఏర్పాట్లు చేయాల్సిందిగా రాజ్‌భవన్ వర్గాలను సీఎం కోరినట్లు తెలుస్తోంది. రేపు కేబినెట్ విస్తరణలో - మిగతా3లో

# ఏపీ గ్రీన్ కో ప్రాజెక్టు ఒక అద్భుతం

- తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- గ్రీన్ కో ప్రాజెక్టు దేశానికి, ప్రపంచానికి మార్గదర్శిలా నిలిచింది
- తెలంగాణలో సింగరేణి బొగ్గు, థర్మల్ పవర్‌తో పాటు పెద్ద ఎత్తున గ్రీన్ ఎనర్జీ తీసుకోవాలని ఆలోచిస్తున్నాం
- తెలంగాణ ప్రభుత్వం 2015 న్యూ ఎనర్జీ పాలసీ తెచ్చింది



**ఇంటర్నెట్ డెస్క్:**

ఏపీలోని కర్నూలు జిల్లాలో నిర్మితమవుతోన్న పిన్నాపురం గ్రీన్ కో ప్రాజెక్టు దేశానికి, ప్రపంచానికి మార్గదర్శిలా నిలిచిందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. దీనికి ఏపీని అభినందిస్తున్నానని ఆయన అన్నారు. తెలంగాణలో సింగరేణి బొగ్గు, థర్మల్ పవర్‌తో పాటు పెద్ద ఎత్తున గ్రీన్ ఎనర్జీ తీసుకోవాలని ఆలోచిస్తున్నామని అందుకోసమే, తెలంగాణ ప్రభుత్వం 2015 న్యూ ఎనర్జీ పాలసీ తెచ్చిందని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. తెలంగాణలో 2029-30 నాటికల్లా కనీసం 20 వేల మెగా వాట్స్ గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని భట్టి తెలిపారు. ఏపీలోని పిన్నాపురం గ్రీన్ కో ప్రాజెక్టు ను భట్టి ఇవాళ సందర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పాణ్యం మండలం పిన్నాపురం గ్రీన్ కో ప్రాజెక్టు నిర్మాణం పూర్తయి విద్యుత్ ఉత్పత్తికి సిద్ధంగా ఉందని, రానున్న రోజుల్లో పిన్నాపురం గ్రీన్ కో ప్రాజెక్టు నుంచి వివిధ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా చేయవచ్చని ఆయన తెలిపారు. తెలంగాణలో కూడా ఇలాంటి పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు.. పిన్నాపురం గ్రీన్ కో ప్రాజెక్టును సందర్శించానని భట్టి తెలిపారు. పవర్ స్టోరేజ్ కోసం గ్రీన్ కో ప్రాజెక్టు వాడే టెక్నాలజీ అద్భుతంగా ఉందని, 4 వేల మెగా - మిగతా3లో



## కాళేశ్వరం కొట్టిన దెబ్బ.. ఆనాటి కథలు..

- ఈటెలపై తుమ్మల ఫైర్
- కాళేశ్వరం కమిషన్‌కు ఈటెల అసత్యాలు వాంగ్మూలం ఇచ్చారు
- కమిషన్ అడిగిన ప్రశ్నలకు ఈటెల పొంతనలేని సమాధానం ఇచ్చారు
- ఆయన చెప్పిన సబ్ కమిటీ.. కాళేశ్వరం కోసం వేసింది కాదు


**ఇంటర్నెట్ డెస్క్**

బీజేపీ నేత, హైదరాబాద్ మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్ మాటల్ని తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తప్పుబట్టారు. - మిగతా3లో



## మహారాష్ట్ర తరహాలో బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ రిగ్గింగ్

- కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపణ
- రిగ్గింగ్ ప్రజాస్వామ్యానికి 2024 మహారాష్ట్ర ఎన్నికలు బ్లూప్రింట్
- ఆ రిగ్గింగ్ ఎలా జరిగిందో ఈ ఆర్టికల్‌లో తెలుస్తుంది
- త్వరలో బీహార్ ఎన్నికల్లో జరుగ బోతోంది
- మ్యాచ్ ఫిక్స్ ఎన్నికలు ఏ ప్రజాస్వామ్య దేశానికైనా విషం లాంటింది



## ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఎలాన్ మస్క్

- కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు యోచన
- అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపునకు సొంత డబ్బును నీళ్లలా ఖర్చు చేసిన మస్క్ ఇప్పుడు అదే ట్రంప్ వైఖరిని తప్పుబడుతున్నారు
- ఇటీవలే డోజ్ శాఖ నుంచి వైదొలిగిన మస్క్..



## ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

- ఐదుగురు మావోలు మృతి
- తెలుగు నేతలే టార్గెట్‌గా ఆపరేషన్
- ఘటన స్థలంలో రెండు ఏకే 47 రైఫిళ్లు, పేలుడు పదార్థాలు స్వాధీనం
- ఈ నెల 5 నుంచి జరుగుతున్న ఎదురు కాల్పుల్లో మొత్తం ఏడుగురు మావోయిస్టులు మృతి

## రైతాంగ ప్రయోజనాలకు ఎప్పటికైనా


# కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష

- రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న నిందలు, దందాలు, చందాలు..
- నీళ్ల విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, బీజేపీ దుష్ప్రచారం చేస్తున్నాయి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్**

గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర రైతాంగానికి, రైతాంగ ప్రయోజనాలకు ఎప్పటికైనా కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న నిందలు, దందాలు, చందాలు.. ఇదే కాంగ్రెస్ పాలన అని విమర్శించారు. నీళ్ల విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, బీజేపీ దుష్ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లలో ఒక దగ్గర పగుళ్లు వస్తే దాన్ని పట్టుకొని దున్నపోతు ఈనిందని కాంగ్రెస్ వాళ్లు అంటే.. దాన్ని పట్టుకొని దుడ్డెని కట్టేయమని బీజేపీ వాళ్లు అంటున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే - మిగతా3లో





## తప్పుడు వార్తలను నమ్మి ప్రజలు మోసపోవద్దు

- 500 రూపాయల నోట్లను ప్రభుత్వం ఉపసంహరించుకోవటం లేదు
- ఈ నోట్లు దేశవ్యాప్తంగా చట్టబద్ధంగా చెల్లుబాటు అవుతాయి
- వాటి జారీ, స్వీకరణ యథావిధిగా కొనసాగుతుంది'

# సంపాదకీయం

## సముద్ర కాలుష్యాన్ని నివారించాలి

మానవజీవితం నీటితో ముడిపడి ఉన్నది. జీవులు ద్భవించింది, పరిణ మించింది నీటి ఆధారంగానే. ప్రపంచం మొత్తం మహాసముద్రాల బలం మీదనే ఉందని మనకు ఇప్పటికే తెలుసు, భూమిలో 70 శాతం మహా సముద్రాలు ఉన్నాయి. మహా సముద్రాలు మన జీవితాన్ని మాత్రమే కాకుండా మొత్తం భూమి, పర్యావరణాన్ని కూడా ప్రభావితం చేస్తాయి. భూమిపై లభించే మొత్తం నీటిలో 97 శాతం మహా సముద్రాలలో ఉంది. మనం ఊపిరి పీల్చు కోవాల్సిన ఆక్సిజన్లో 70 శాతం మహా సముద్రాల ద్వారా ఉత్పత్తి అవుతుంది. జీవుల శరీరము లో 70-80 శాతము నీరే ఉంటుంది . సముద్ర సంపదను తన ఆర్థిక ప్రగతికి పునాదిగా మార్చుకున్నాడు మనిషి. నేడు ఒక అంచనా ప్రకారము ప్రపంచ జనాభా లో 25% సముద్రతీర ప్రాంతాలలోనే నివసిస్తున్నారు. నీరులేనిది జీవుల మనుగడ ఉండదు ... ఏప్రాణీ బ్రతకదు. సాగర జీవసంపద విశేషమైనది. సాగరంలో దొరికే జీవ సంపదలో ప్రధాన స్థానము చేపలదే. తరువాత తాబేళు , తిమింగళాలు, సీల్సు, మున్నగు నవి. సముద్ర తీరాన్ని ఆధారముగా చేసుకొని లభించే పక్షిజాతి అనేకము. ఇవి కాక కోరల్స్, మత్యాల నిచ్చే ఆల్చిప్పలు మున్నగునవి. సముద్రంలో పనికిరాని పదార్ధము లేదు. ఆ వైద్యపరంగా వాడుతారు. సముద్రాలలో గ్యాస్ లభిస్తుంది. ప్రపంచ సముద్ర దినోత్సవం ప్రతి ఏటా జూన్ 8న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించ బడుతుంది. సముద్ర రక్షణ గురించి ప్రజల్లో అవగాహన పెంచడం కోసం ఈ దినోత్సవాన్ని జరుపు కుంటున్నారు. 1992 లో బ్రెజిల్ లోని రియోడి జనీరోలో ధరిత్రి సదస్సు జరిగింది. ఆ సందర్భముగా సముద్రాలమీద అవగాహన పెంచాలని నిర్ణయించారు. నాటి వరకు తుఫాన్ లును మాత్రమే చూసిన తీర ప్రజలకు 2005 లో వచ్చిన సునామీ %ా%.. అది సృష్టించిన బీభత్సం తర్వాత ఇక సాగర దినోత్సవం ద్వారా సముద్రాల మీద ప్రజల ఆలోచనలను మార్చాల్సిన అవసరము ఉందని తీర్మానించు కున్నారు. 2008 లో ఐక్యరాజ్య సమితి చేసిన తీర్మానం ద్వారా 2009 నుండి ప్రపంచ సాగర దినోత్సవ నిర్వహణ ప్రారంభ మైంది. నాటి నుండి ప్రతియేటా జూన్ 08 న " సముద్ర/ సాగర దినోత్సవం" గా జరుపు కుంటున్నారు. ప్రపంచ సముద్ర దినోత్సవం" మహా సముద్రాలు సంబంధిత విషయాలు, ఆహార భద్రత, జీవవైవిధ్యం, పర్యావరణ సమతుల్యత, సముద్ర వనరులు వినియోగం, వాతావరణ మార్పు మొదలైన వాటి యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకో వడానికి ప్రజలకు అవగాహన కల్పిస్తుంది. ఇంటర్నేషనల్ హైడ్రోగ్రాఫిక్ ఆర్గనైజేషన్ వారు జలభాగాన్ని మొత్తం ఐదు మహాసముద్రాలు గా విభజించారు. ఐదు మహా సముద్రాలతో కలిసి మొత్తం 100 నుండి 110 సముద్రాలను గుర్తించ వచ్చును. వీటిలో అట్లాంటిక్ లో అత్యధికంగా 40, ఫసిఫిక్ లో 33, ఆర్కిటిక్ లో 17, అంటార్కిటిక్ లో 11, హిందూమహా సముద్రములో 9 ఉన్నాయి. భూగోళము మీద మూడింట రెండు వంతులు మేర సముద్రము ఆవరించి వుంది. విస్తారమైన ఉప్పునీటి భాగాన్నే సముద్ర మంటారు. మానవులు వినియోగించే అధిక శాతం ప్రోటీన్లు సముద్ర జీవులైన చేపలు, రొయ్యలు మొదలగు మత్స్యసంపద ద్వారా వస్తున్నదే. వాతావరణంలో మార్పులను మానవ నివాసానికి అనుకూల ముగా మారుస్తున్నది సముద్రాలే. మానవులకు నీటివనరులను అందించే వర్షాలు కురిసేది సముద్ర జలాలు నీరు ఆవిరవడంవలనే. గాలి విస్తున్నది. ఉష్ణోగ్రతను నియంత్రిస్తున్నది సముద్రాలే. మనిషి సహజ వాయువు, ముడి చమురు నిక్షేపాలును సముద్ర గర్భము నుండే పొందుతున్నారు. సముద్ర జీవులను ఆహార, ఔషధ తయారీ లో వినియోగించడం జరుగుతుంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ వాణిజ్యంలో 80% ప్రజలకు మరియు సమాజానికి అంతర్జా తీయ షిప్పింగ్ ఉపయోగ పడుతుంది. మహా సముద్రాలైనా, సముద్రాలైనా వాటికుండే ప్రత్యేక లక్షణం నిరంతర చలనం. సముద్ర జలాలు ఒక్క క్షణము కూడా నిలకడగా ఉండవు. నిరంతరం ఏర్పడే అలలు అంతు చిక్కని లోతు సముద్ర జలాల ప్రత్యేకతలు. సూర్య చంద్రుల ఆకర్షణ శక్తి వల్ల సముద్రపు నీరు పైకి లేస్తుంది. అలా లేచిన నీటిని భూమి ఆకర్షణ శక్తి తనవైపు ఆకర్షిస్తుంది. అందువల్ల ఆ నీరు క్రమంగా ఒక అల రూపంలో సముద్రతీరం వైపు సాగుతూ వస్తుంది. సముద్రాలు, మహా సముద్రాలు, చిన్న నీటి వస్తువులు భూమిపై జీవనానికి ఆధారం. అవి లేకుండా ఆధునిక నాగరికత అసాధ్యం. మానవుడు సముద్రాలను చాలా చక్కగా ఉపయోగిస్తాడు. నీటి ఉ ఉపరితలంపై పదివేల నౌకలు ప్రయాణిస్తాయి, సైనిక జలాంత ర్గాములు నీటి కింద ఉన్నాయి. ప్రతిరోజూ వేలాది టన్నుల చేపలను లోతుల నుండి తీసి, సముద్రపు అడుగుభాగం నుండి చమురు బయటకు పంపుతారు. నీటి ఉపరితలంపై ఏదైనా పరికరాల పని ఎగ్జాస్ట్ వాయువుల ఉద్గారంతో పాటు, తరచూ వివిధ సాంకేతిక ద్రవాల లీకేజీతో కూడి ఉంటుంది. ఉదాహరణకు, ఇంధనం. అదనంగా, వ్యవసాయ క్షేత్రాలకు శుద్ధి చేయడానికి ఉపయోగించే రసాయనాలు, సమీపంలోని విశ్రాంతి గృహాల నుండి మురుగు నీరు మరియు చమురు ఉత్పత్తులు క్రమంగా సముద్రాల లోకి వస్తున్నాయి. ఇవన్నీ చేపల మరణానికి, నీటి రసాయన కూర్పులో స్థానిక మార్పులు మరియు ఇతర అవాంఛనీయ పరిణామాలకు దారితీస్తుంది. నీటి వనరులను నీటిని పొంద టానికి మాత్రమే కాకుండా, రవాణా, పారిశ్రామిక మరియు వైద్య ప్రయో జనాల కోసం కూడా ఉపయోగ పడుతుంది. భూమి యొక్క నీటి వనరులను ఉపయోగించే ప్రక్రియలో, చాలా హాని కలుగు తున్నది. సముద్రాలకు జరిగే ప్రధాన నష్టం కాలుష్యం. ఏదైనా సముద్రానికి కాలుష్యానికి ప్రత్యేకమైన, స్థిరమైన మూలం ప్రవహించే నదులు. అనేక నగరాల గుండా వెళుతున్న నీరు కాలువలు, నదుల ద్వారా అదనపు కాలుష్యంతో సముద్రాలలో కలుస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా, మిలియన్ల క్యూబిక్ మీటర్ల రసాయనాలు, ఇతర ద్రవ వ్యర్థాలు సముద్రాలలో చేరుతున్నాయి. ప్రస్తుతానికి మానవ అవసరాలకు, అనియంత్రిత చమురు తీయడం సమస్య తీవ్రంగా ఉంది. ఇది సముద్ర జీవులకు కోలుకోలేని నష్టాన్ని కలిగిస్తుంది. అలాగే, కొన్ని జాతుల చేపలు (ప్రధానంగా ట్యూనా చేపల కుటుంబం నుండి) క్లిష్టమైన పరిస్థితిలో ఉన్నాయి, ఎందుకంటే అవి యూ. ఎన్. గణాంకాల ప్రకారం 90% వద్ద పట్టుబడు తున్నాయి. సముద్ర జలం వల్ల లబ్దిపొందు తూన్న మానవుడు తాను కలిగిస్తున్న నష్టం గురించి గాని, సముద్ర జలాలలో వస్తున్న మార్పును అంతగా పట్టించు కోవడంలేదు. తన చర్యల వల్ల కాలుష్యము అధికమై భూతాపము పెరిగి ధృవాలలోని మంచు కరిగిపోతుందని సముద్రమట్టము పెరుగుతుందని గమనించి, మానవుడు మేల్కొనక తప్పదు. నేటి వరకు పర్యావరణమంటే అడవులు, నదుల వరకే అనుకుని వాటికి సంబంధించిన అవగాహన మాత్రమే కల్పిస్తున్న అంతర్జాతీయ సంస్థలు సముద్ర జలాల గురించి ప్రజలకు తెలియ చెప్పాల్సిన అవసరాన్ని గుర్తించాలి.

# లాటిన్ అమెరికా యోధుడు జోస్ ముజికా

ఉరుగ్వే మాజీ అధ్యక్షుడు జోస్ 'పెపె' ముజికా 89వ ఏట 2025 మే 13న మరణించారు. అతడి జీవిత సహచరి, ఉద్యమ సహచరి లూసియా టొపోలన్స్కీ గతంలో గెరిల్లా యోధురాలు, సెనేటర్ కూడా. ఒక గెరిల్లా యోధుడి నుండి దేశాధ్యక్షుడి దాకా కొనసాగిన ముజికా జీవనయానం చాలా ప్రత్యేకమైనది. ఏండ్ల తరబడి ఒంటరిగా ఖైదు జీవితాన్ని అనుభవిం చాడు. ఆ తర్వాత ప్రజల హృదయాలను గెలుచుకున్న నేతగా ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందాడు. ఉరుగ్వేలోని మాంటెవిడియో లో ముజికా 1935 మే 20న జన్మించాడు. వాళ్లది ఒక మధ్యతరగతి కుటుంబం. ఎనిమిదేళ్ళకే తండ్రిని పోగొట్టుకున్నాడు ముజికా. దాంతో తన పొట్ట పోసుకోడానికి అన్ని రకాల పనులనూ చేయాల్సి వచ్చింది. రొట్టెలు ఇళ్ళకు సరఫరా చేయడం నుంచి పువ్వులు అమ్మడం వరకూ రకరకాల పనులు చేశాడు. యుక్తవయస్సు వచ్చాక కొద్దికాలం పాటు మధ్యేవాద-మితవాద పార్టీ అయిన నేషనల్ పార్టీలో పని చేశాడు. ఆ పార్టీ రాజకీయాల పట్ల విముఖత ఏర్పడి ప్రత్యామ్నాయ రాజకీయాల అన్వేషణలో పడ్డాడు. 1959లో జరిగిన క్యూబన్ విప్లవం ముజికాను ఎంతో ఉత్తేజితుడిని చేసింది. 1962లో తన 27వయేటా ఇతరులతో కలిసి ముజికా నేషనల్ లిబరేషన్ మూవ్‌మెంట్ (ఎం.ఎల్.ఎన్-టి) అనే సంస్థను స్థాపించాడు. అది ఒక గెరిల్లా ఉద్యమం. ఉరుగ్వేలోని నియంతృత్వ ప్రభుత్వాన్ని కూలదోయడమే దాని లక్ష్యం. తన విప్లవ జీవిత కాలంలో ముజికా నాలుగుసార్లు పట్టుబడ్డాడు. ఆరుసార్లు తూటాలు శరీరంలోంచి దూసుకు పోయినా బతికాడు. జైలు నుండి రెండు సార్లు తప్పించు కున్నాడు. దీర్ఘకాలం క్రూరమైన నిర్బంధాన్ని తట్టుకున్నాడు. ఉరుగ్వేలోని సైనిక నియంతృత్వ పాలనలో అతడిని దారుణంగా చిత్రహింసలు పెట్టారు. తన పద్నాలుగేండ్ల జైలు జీవితంలో పదేండ్ల పాటు ఒక లోతైన నూతిలో ఒక్కడే నిర్బంధించబడ్డాడు. 1985లో సైనిక పాలన అంతం కావడంతో గెరిల్లా యోధులం దరికీ క్షమాభిక్ష లభించింది. దాంతో ముజికా బయటపడ్డాడు. విడుదల అనంతరం ముజికా సాయుధ పోరాట మార్గాన్ని విడనాడాడు. ప్రజాతంత్ర రాజకీయాలవైపు మొగ్గు చూపాడు. మూవ్‌మెంట్ ఆఫ్ పాపులర్ పార్టిసిపేషన్ (ఎం.పి.పి) అనే పార్టీని ఇతరులతో కలిసి స్థాపించాడు. అది ఒక విశాల ప్రాతిపదికన ఏర్పడ్డ వామపక్ష సంఘటన. 1994లో ముజికా ఛాంబర్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ (ప్రజాప్రతినిధుల సభ)కు ఎన్నికయ్యాడు. ఆ తర్వాత సెనేట్‌కు ఎన్నుకోబడ్డాడు. పార్లమెంటులో అతడు ఒక సూత్రబద్ధమైన నాయకుడిగా నిజాయితీగా, నిరాడంబరంగా జీవించే నేతగా గౌరవాన్ని పొందాడు. 2009లో ముజికా అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. తనకు కేటాయించిన అధ్యక్ష భవనంలో ఉండడానికి తిరస్కరించి దేశ రాజధాని మాంటెవిడియో శివార్లలో తనకున్న చిన్న రేకుల షెడ్డు ఇంటిలోనే ఉండడానికి ఇష్టపడ్డాడు. అధ్యక్షుడిగా తనకు వచ్చే జీతంలో తొంభైశాతం వరకూ దానంగా ఇచ్చేవాడు. "రాజకీయ నేతలు తమ ప్రజల మాదిరిగా జీవించాలే తప్ప ప్రత్యేక స్థాయి గల కొద్ది మందిలా ఉండకూడదు" అని చెప్పేవాడు. 2010-15 మధ్య అధ్యక్షుడిగా ఉన్న కాలంలో ఉరుగ్వేను మార్చడానికి ముజికా ఎన్నో చర్యలు చేపట్టాడు. క్రమం తప్పకుండా వేతనాలను పెంచాడు. పేదరికంలో ఉన్న జనాభా సగానికి పైగా దాన్నుంచి బయటపడ్డారు. పేదరికపు రేటు ఏడు శాతానికి తగ్గింది. నిరుద్యోగం గణనీయంగా తగ్గింది. జీడీపీ సుమారు 5.4 శాతం పెరిగింది. అబార్షన్‌ను చట్టబద్ధం చేయాలన్న దీర్ఘకాలిక డిమాండ్‌ను ఆమోదించి చట్టం చేశాడు. మరిజువానాపై ప్రభుత్వ నియంత్రణ అమలు చేసి మాదక ద్రవ్య వ్యాపారులకు కళ్లెం వేశాడు. నయా ఉదారవాదం చెప్పే నియమాలకు కట్టుబడకుండా ముజికా తన విధానాలను అమలు చేశాడు. నయా ఉదారవాదానికి, అది పెంచి పోషించే వినిమయతత్వానికి ముజికా బద్ధ వ్యతిరేకి. "ఇంకా ఇంకా ఎక్కువ సంపాదించాలనుకున్న వారే నిజమైన పేదవాళ్లు" అని ముజికా ప్రకటించాడు. పర్యావరణ పరిరక్షణకు, పర్యావరణ హిత అభివృద్ధికి ముజికా కట్టుబడి వ్యవహరించాడు. నేడు ఉరుగ్వే ప్రపంచంలోనే పర్యావరణానికి అత్యంత అంకితభావంతో కట్టుబడిన దేశంగా ఉంది. ఆ దేశంలో ఉత్పత్తి అయ్యే విద్యుత్తులో 98 శాతం బయోమాస్ నుండి, గాలి నుండి, సూర్యుడి నుండి వస్తుంది.

ఉరుగ్వే చట్టాల ప్రకారం ఒకసారి అధ్యక్షుడైనవాడు వరుసగా రెండు సార్లు ఆ పదవిలో ఉండకూడదు. ఆ నిబంధనను అనుసరించి ముజికా పదవి నుండి వైదొలగాడు. ఐతే, ఆ సమయానికి 60 శాతం ప్రజానీకం ముజికా విధానాలకు ఆమోద ముద్ర వేశారు. ముజికా 2020 వరకూ సెనేటర్‌గా కొనసాగాడు. జీవితాంతమూ అతడు లాటిన్ అమెరికా ఐక్యతనే కోరుకున్నాడు. లాటిన్ అమెరికా ఖండంలోని తక్కిన వామపక్ష, అభ్యుదయ వాదులందరికీ ముజికా స్ఫూర్తినిచ్చాడు. 2024లో ముజికాకు అన్నవాహిక వద్ద క్యాన్సర్ సోకినట్టు నిర్ధారించారు. తన అనారోగ్యాన్ని లెక్క చేయకుండా ముజికా 2024 ఎన్నికల్లో తమ అభ్యర్థి యమాందు ఒర్సి గెలుపు కోసం ప్రచారం చేశాడు. జనవరి 2025లో ముజికా ఇక తనకు వైద్యం వద్దని తిరస్కరించాడు. "ఒక సైనికుడు ఎప్పుడో ఒకప్పుడు విశ్రాంతి తీసుకోవాలి" అన్నాడు. ముజికా మరణం లాటిన్ అమెరికా లోను, ప్రపంచ ప్రజల్లోను విషాదాన్ని నింపింది. పేదలకు, శ్రామిక వర్గానికి అనుకూలంగా ఉండే రాజకీయాల సమున్నత వారసత్వాన్ని ముజికా మనకి వదలి వెళ్ళాడు. అతడి నిరాడంబరత, ప్రజలతో మమేకం కావడం, అవినీతికి అతీతంగా ఉండడం, న్యాయానికి అచంచలంగా కట్టుబడి వ్యవహరించడం ఎంతో గౌరవాన్ని తెచ్చిపెట్టాయి. మెక్సికో అధ్యక్షుడు క్లాడియా షీన్‌బామ్ "ముజికా లాటిన్ అమెరికాకు, యావత్ ప్రపంచానికి కూడా ఒక గొప్ప ఉదాహరణ" అన్నారు. చిలీ అధ్యక్షుడు గేబ్రియల్ బోరిక్ "ఇప్పటికన్నా ఇంకా మెరుగుగా చేయవచ్చునన్న తీరని దాహాన్ని మాకు మీరు మిగిల్చి వెళ్లారు. గుండె కొట్టుకుంటున్నంత వరకూ, ప్రపంచంలో అన్యాయం ఉన్నంత వరకూ పోరాటం చేయడం కన్నా గొప్ప పని ఇంకొకటి లేదని మీరు చాటి చెప్పారు" అన్నారు. లాటిన్ అమెరికా నేడు అల్లకల్లోల పరిస్థితుల్లో ఉంది. "ఇప్పటికి చేసినదానికన్నా ఇంకా మెరుగ్గా చేయవచ్చు"నని ముజికా చెప్పినదాన్ని ఆచరించడం పెద్ద సవాలుగా మారింది. గేబ్రియల్ బోరిక్ ప్రభుత్వం చిలీలో చాలా ఎక్కువ అంచనాలతో గెలుపొందింది. కాని ఇప్పుడా ప్రభుత్వం సంక్షోభంలో ఉంది. ప్రజా తీర్పుకు అనుగుణంగా బోరిక్ వ్యవహరించడం లేదని ఎక్కువ మంది భావిస్తున్నారు. రాజ్యాంగ సభ ఒక అభ్యుదయకర రాజ్యాంగాన్ని తయారుచేసింది. కాని దానిని జాతీయ రెఫరెండంలో ప్రజలు తిరస్కరించారు. రెండవ మారు తయారెచేతున్న ముసాయిదా రాజ్యాంగం పట్ల ప్రజలకు ఏమంత విశ్వాసం కలగడం లేదు. బొలీవియా లోని మూవ్‌మెంట్ ఫర్ సోషలిజం (ఎం.ఎఫ్.ఎస్) లో చీలికలు ఏర్పడ్డాయి. మాజీ దేశాధ్యక్షుడు ఇవో మొరేల్స్‌ను ప్రస్తుత అధ్యక్షుడు లూయిస్ ఆర్సె పక్కనబెట్టాడు. ఆగస్టులో అధ్యక్ష స్థానానికి ఎన్నికలు జరగబోతున్నాయి. ఎం.ఎఫ్.ఎస తన అభ్యర్థిగా ఎడ్వర్డో డెల్ కాస్టిలోను నిలబెట్టింది. మొరేల్స్ దీనిని సవాలు చేస్తూ నామినేషన్ వేయడానికి తయారౌతున్నాడు, కాని రాజ్యాంగం రెండు సార్లు కన్నా ఎక్కువగా అధ్యక్ష పదవిని చేపట్టకూడదని నిబంధన విధించింది. ఐనా మొరేల్స్ దీన్ని కూడా ధిక్కరిస్తూ స్థానిక ఆదివాసీలను పెద్దఎత్తున సమీకరించి దేశ రాజధానిలో ప్రదర్శన నిర్వహించాడు. దీన్ని పోలీసులు అడ్డుకున్నారు. బాష్ప వాయువు సైతం ప్రయోగించారు. బొలీవియాలోని వామపక్ష శక్తులు ఇలా చీలిపోవడం తీవ్ర నష్టానికి దారి తీయవచ్చు. ఈక్వెడార్‌లో ఏప్రిల్ 14న జరిగిన ఎన్నికలలో సిటిజెన్ రివల్యూషన్ అభ్యర్థి లూయిసా గొంజాలెజ్ గెలుపు ఖాయమని అందరూ భావించారు. ఎగ్జిట్ పోల్స్ కూడా ఆమెదే గెలుపు అని ప్రకటించాయి. కాని అధికార వ్యవస్థలన్నింటినీ దుర్వినియోగం చేసి మితవాద అభ్యర్థి డేనియల్ నోబోవా గెలిచినట్టు ప్రకటించారు. అక్కడ వామపక్ష శక్తులను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నారు. బ్రెజిల్‌లో మితవాద శక్తులు పుంజుకుంటున్నాయి. పచ్చి మితవాది అయిన జైర్ బోల్సనారో ఇప్పటికే ఒకసారి అధ్యక్ష పదవిని నిర్వహించాడు. అక్కడి రాజకీయ పరిస్థితుల్ని బలంగా ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తున్నాడు. అర్జెంటినాలో మరో మితవాది అయిన జేవియర్ మిలేయీ నాయకత్వంలో ప్రభుత్వం నడుస్తోంది. ముజికా కాలంలో లాటిన్ అమెరికాలో పలు దేశాల్లో వామపక్ష శక్తుల నాయకత్వంలో ప్రభుత్వాలు నడిచేవి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. అయితే, అంతా అయిపోయిందనుకోడానికి లేదు. కొలంబియా చరిత్రలో మొట్టమొదటిసారి ఒక వామపక్ష అధ్యక్షుడు ఎన్నికయ్యాడు. మెక్సికోలో, హొండురస్‌లో కూడా వామపక్షవాదులే దేశాధ్యక్షులుగా ఉన్నారు. వీరుగాక వెనిజులాలో మదురో మళ్లీ ఘన విజయం సాధించాడు. తక్కిన దేశాల్లో సిసలైన వామపక్ష శక్తులు పట్టుదలగా ప్రజల్ని సమీకరించి పోరాడుతున్నాయి. అర్జెంటినాలోని శ్రామికవర్గం సాగిస్తున్న పోరాటం ప్రశంసనీయం. ఈ మొత్తం అల్లకల్లోల పరిస్థితిలో కూడా క్యూబా ఒక ఆశాకిరణంలా నిలిచివుంది. ఎన్ని తీవ్ర సవాళ్లు ఉన్నా, ట్రంప్ ప్రభుత్వం పగబట్టినట్టు వ్యవహరిస్తున్నా, విద్యుత్తు, ఇంధనం, ఆహారం, ఔషధాలు వంటి నిత్యావసరాల సరఫరా సైతం చాలా చిక్కుల్లోపడ్డా, క్యూబా మాత్రం సోషలిజానికే కట్టుబడి వ్యవహరిస్తోంది. క్యూబన్ కమ్యూనిస్ట్ పార్టీ, క్యూబన్ ప్రభుత్వం ప్రజల్ని అంటిపెట్టుకునే వుంటూ సమిష్టిగా ప్రతికూలతలను ఎదుర్కొంటోంది. ఇన్ని కష్టాల నడుమ కూడా క్యూబా తన అంతర్జాతీయతను ప్రదర్శిస్తూ తన వైద్య సేవలను ఇతర దేశాలకు అందిస్తోంది. క్యూబాకు, పోరాడుతున్న లాటిన్ అమెరికా వామపక్ష శక్తులకు విజయం చేకూరాలని ఆశిస్తూ మన సంఘీభావాన్ని తెలుపుదాం.

# బ్రెయిన్ ట్యూమర్‌పై అవగాహన ఏదీ?

ప్రతి సంవత్సరం జూన్ 8ను అంతర్జాతీయ బ్రెయిన్ ట్యూమర్ దినంగా ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశం ప్రజల్లో బ్రెయిన్ ట్యూమర్ పట్ల అవగాహన పెంపు, బాధితులకు మానవీయ మద్దతు కల్పించడం, అలాగే శాస్త్రీయ పరిశోధనలకు ప్రోత్సాహం ఇవ్వడం. జర్మన్ బ్రెయిన్ ట్యూమర్ అసోసియేషన్ 2000వ సంవత్సరంలో ఈ దినోత్సవాన్ని ప్రారంభించింది. అప్పటి నుంచీ ఈ రోజు అనేక మంది జీవితాల్లో ఆశను నింపే ఉద్యమంగా మారింది. బ్రెయిన్ ట్యూమర్ అనేది మెదడులోని కణాలు నియంత్రణ లేకుండా పెరగడం వల్ల ఏర్పడే గడ్డ. ఇవి మెదడులో ఏర్పడిన ప్రాథమిక ట్యూమర్‌లు కావచ్చు లేదా శరీరంలోని ఇతర భాగాల నుంచి మెదడుకు వ్యాపించిన మెటాస్టాటిక్ ట్యూమర్‌లు కావచ్చు. ఈ ట్యూమర్‌లు కొన్ని సార్లు సౌమ్యంగా ఉండవచ్చు (బినైన్), మరికొన్నిసార్లు మెలిగ్నెంట్‌గా మారి ప్రాణాంతకంగా మారుతాయి. అయితే, రెండు రకాల ట్యూమర్లూ మెదడుపై ఒత్తిడిని కలిగించి, మానసిక, శారీరక పనితీరును ప్రభావితం చేయగలవు. బ్రెయిన్ ట్యూమర్ లక్షణాలు చాలా విభిన్నంగా కనిపించవచ్చు. ఉదయపు తలనొప్పులు, మూర్ఛ, జ్ఞాపకశక్తి లోపం, చూపులో మార్పులు, చేతులు కాళ్లలో బలహీనత, నడకలో తడబాటు, మాట్లాడడంలో తేడా, భావోద్వేగాల్లో మార్పులు వంటి సమస్యలు కనిపించవచ్చు. వీటి గురించి సరైన అవగాహన లేకపోతే రోగ నిర్ధారణ ఆలస్యమై, చికిత్స ప్రయోజనకరంగా మారదు. ఇటువంటి సందర్భాల్లో ముందస్తు గుర్తింపు జీవితాన్ని నిలుపుతుంది. ఈ లక్షణాలను గమనించినప్పుడు వైద్య సలహా తీసుకోవడం అత్యవసరం. బ్రెయిన్ ట్యూమర్ నిర్ధారణకు ఎమ్ఆర్ఐ, సీటీ స్కాన్, బయోప్సీ వంటి పద్ధతులు ఉపయోగిస్తారు. చికిత్సలో శస్త్రచికిత్స, రేడియేషన్ థెరపీ, కీమోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, ఇమ్యూనోథెరపీ వంటి విధానాలు వినియోగించ బడతాయి. ట్యూమర్ స్థితిగతులు, రోగి ఆరోగ్య పరిస్థితి ఆధారంగా చికిత్స మారుతుంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం కనీసం మూడు లక్షల మందిలో బ్రెయిన్ ట్యూమర్ కొత్తగా గుర్తించ బడుతోంది. పిల్లల క్యాన్సర్ రోగాల్లో ఇది మూడవ స్థానంలో ఉంది. భారత దేశంలో సంవత్సరానికి సుమారు 40,000 నుంచి 50,000 కొత్త కేసులు నమోదవుతున్నట్లు నేషనల్ క్యాన్సర్ రిజిస్ట్రీ ప్రోగ్రాం అంచనా వేస్తోంది. భారత దేశంలో బ్రెయిన్ ట్యూమర్ రోగులలో సగం మంది నలభై ఏళ్ల లోపువారే. ఇది మానవ వనరులపై తీవ్ర ప్రభావం చూపుతోందని చెప్పవచ్చు. అంతేకాదు, భారత్ వంటి దేశాల్లో వైద్య వసతుల కొరత, అవగాహన లోపం, ఆర్థిక పరిమితులు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల లేకపోవడం వంటి అంశాలు చికిత్సను మరింత కష్టతరంగా చేస్తున్నాయి.

ఈ దినోత్సవం ద్వారా ప్రజల్లో అవగాహన పెంపుకు తోడుగా, రోగులకు మానసిక బలాన్నివ్వడం, శాస్త్రీయ పరిశోధనలకు నిధులు సేకరించడం, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల సహకారంతో ఉచిత స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించడం వంటి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని స్పష్టమవుతోంది. ముఖ్యంగా మొబైల్ డయాగ్నస్టిక్ సెంటర్లు, ఆరోగ్య బీమా అవగాహన కార్యక్రమాలు, పేద రోగులకు చికిత్సా బదిలీ పథకాలు అవసరమవుతున్నాయి. ఈ రోజున మనం ప్రతి బాధితుడికి మద్దతుగా నిలబడితే, ప్రతి శాస్త్రవేత్త పరిశోధనకు కావాల్సిన వనరులు అందించగలిగితే, ప్రతి కుటుంబానికి అవగాహనను అందించగలిగితేం భవిష్యత్తులో మెదడు ఆరోగ్యానికి భద్రత కల్పించ గలుగుతాం.

# సముద్రాలను కాపాడుకోలేమా !

భూగ్రహాన్ని 71 శాతం వరకు జలమే ఆక్రమించుకొని అసంఖ్యాక జీవుల మనుగడకు ఊపిరి పోస్తున్నది. సముద్ర జలాల ప్రాణికోటికి ప్రాణ వాయువును అందిస్తూ, బిలియన్ల మానవాళికా జీవనోపాధులను కల్పిస్తూ, దాదాపు 80 శాతం జీవ వైవిధ్యాన్ని కాపాడడానికి మహా సముద్రాలు ప్రధాన భూమికను నిర్వహిస్తున్నాయి. నేటి డిజిటల్ యుగంలో సముద్ర జలాలు అతిగా చేపలను పట్టడం, ప్లాస్టిక్ కాలుష్యం, వాతావరణ ప్రతికూల మార్పులు, సముద్ర ఉపరితలాల ఉష్ణోగ్రతలు పెరగడం, జల ఆమ్లీకరణ, సముద్ర జీవ వైవిధ్యం లాంటి పలు తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటున్నది. నేడు కేవలం 17 శాతం నేల, 8 శాతం మహాసముద్రాలు మాత్రమే పరిరక్షించబడుతున్నాయి. మహాసముద్రాల దీర్ఘకాలిక మనుగడలు, బీచ్‌లు, సముద్ర సంపద, జల చక్రం, కార్బన్ చక్రం, సముద్ర ఆహారం, ఉపరితల రవాణా, ఓడ రేవులు, సముద్ర క్రీడలు, సముద్ర శ్వచ్ఛత, సముద్ర వనరుల వినియోగం మొదలగు పలు అంశాలు మహాసముద్రాలతో ముడిపడి ఉన్నాయి. ధరణిని నీలి గ్రహంగా పిలవడానికి నీలి వర్ణపు మహాసముద్రాలే కారణం. మనం 30 శాతం వరకు సముద్రాలను సంరక్షించుకోగలిగితే వాతావరణ సానుకూల మార్పులు, జీవ వైవిధ్య పరిరక్షణ, సుస్థిర జీవ వ్యవస్థలు సుసాధ్యం అవుతాయి. నేడు భూమండలంపై పసిఫిక్ (అత్యంత పొడవైన, లోతైన), అట్లాంటిక్(అతి లవణ సాంద్రత), ఇండియన్, అర్కిటిక్(అతి చిన్న, అతిశీతల, అతి ఇరుకైన), అంటార్కిటిక్(సదరన్) అనబడే ఐదు ప్రధాన మహాసముద్రాలు ఉన్నాయని మనకు తెలుసు. 1992లో ఐరాస కీసుకున్న తీర్మానం ప్రకారం ప్రతి ఏట 08 జూన్ రోజున విశ్వవ్యాప్తంగా "ప్రపంచ మహాసముద్రాల దినోత్సవం (వరల్డ్ ఓసియన్ డే)" పాటించుట ఆనవాయితీగా మారింది. మహాసముద్రాల ప్రయోజనాలను ప్రజలకు వివరించడం, వాటిని పరిరక్షించుకుంటేనే భవిష్యత్తు తరాల మనుగడ సుసాధ్యం అవుతుందని వివరించడం జరుగుతుంది. సముద్ర చేపలను పరిమితులకు మించి అతిగా పట్టడం వల్ల అపార్థాలు జరుగుతాయని వివరించడం ప్రధానమైనదిగా భావిస్తున్నారు. ప్రపంచ మహాసముద్రాల దినం-2025 ఇతివృత్తంగా "ఆశ్చర్యం : మనల్ని కాపాడే దానిని కాపాడుకోవడం (వార్ : సస్టేనింగ్ వాట్ సస్టేన్స్ అజ్)" అనబడే అంశాన్ని తీసుకున్నారు. శాస్త్రీయ పరిజ్ఞానాన్ని జోడిస్తూ, ఆవిష్కరణలను ఊతం ఇస్తూ, సాంప్రదాయ పద్ధతులకు మెరుగులు దిద్దుతూ మహాసముద్రాల ఆరోగ్యాలను కాపాడడం కొనసాగాలి. ప్రతి ఏట 13 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్ర జలాల్లోకి చేరుతున్నాయి. నేడు మహాసముద్రాలను డంపింగ్ యార్డులుగా పరిగణించడం ప్రమాదకరం, ఆక్షేపణీయం. దీని వల్ల మహమ్మారి వైరస్‌లు, సునామీలు, తుఫాన్లు, అకాల వర్షాలు, తీవ్ర అనారోగ్యాలు లాంటి విపత్తులు వస్తున్నాయి. నేడు మహాసముద్రాలను కాపాడడానికి దాదాపు 2,000లకు పైగా సంస్థలు కృషి చేయడం ముదావహం. భూమిపై ఉన్న జలవనరుల్లోనే 90 శాతం వరకు జీవావరణం దాగినఉంది. భూమి ఉపరితల జలాల్లో 97 శాతం మహాసముద్రాల్లోనే దాగి ఉన్నాయి. అన్ని మహాసముద్రాల ఘనపరిమాణం 1.35 బిలియన్ క్యూబిక్ కిలోమీటర్లు ఉండగా, సముద్రాల సగటు లోతు 3,700 మీటర్లుగా రికార్డు అయ్యింది. సముద్రాల్లో 2,30,000 రకాల జీవజాతులు గుర్తించబడినవి. ప్రపంచ మానవాళి దృష్టిని మహాసముద్రాల పరిరక్షణ వైపు మరల్చడంతో పాటు సముద్రాలను నిలబెడితేనే అవి ప్రాణికోటిని కూడా నిలుపుతాయని గుర్తుంచుకోవాలి. దాదాపు 3 బిలియన్ల ప్రజలు సముద్ర జలాలపై పోషకాహారం కోసం ఆధారపడి జీవనోపాధులను పొందుతున్నారని, దాదాపు 10 శాతం ప్రజలు సముద్ర చేపల మీద ఆధారపడి జీవితాలను గడుపుతున్నారని తెలుసుకోవాలి. ప్రభుత్వాలు, సంస్థలు, వ్యక్తులు, పౌర సమాజం చేయి చేయి కలిపి మహాసముద్రాలను పరిక్షించుకోవాలి, రేపటి సుస్థిరాభివృద్ధికి బాటలు వేయాలి. జలమే జీవనాధారమని, సముద్రాలను కాపాడితేనే ఉజ్వల భవిత అని భావిస్తూ సముద్ర దేవతకు రక్షణ గొడుగు పడుతూ, రక్షించమని వేడుకుందాం.

# మహోపకారి ప్రవక్త ముహమ్మద్

అరబ్బుల మత, రాజకీయ నాయకుడు, ఇస్లాం చివరి ప్రవక్త ముహమ్మద్ లేదా మహమ్మద్. ముస్లింలు ఇస్లాంను, ఏకేశ్వరో పాసక మతముల ప్రకటనలో చివరి మెట్టుగా భావిస్తారు. ఇస్లాం పరంపర ఆదామ్ ప్రవక్తతో ప్రారంభ మైనది. అనేక ప్రవక్తల గొలుసు క్రమంలో మహమ్మద్ చివరివారు. ముస్లిమేతరులు సాధారణంగా మహమ్మద్ ను ఇస్లాం మత స్థాపకునిగా భావిస్తారు. కాని ఇస్లాం మతం ప్రారంభమైంది ఆది పురుషుడైన ఆదమ్ ప్రవక్తతో అని విశ్వాసం. సాంప్రదాయ ముస్లిం జీవితకర్తల ప్రకారం మహమ్మద్ సి.570లో మక్కాలో జన్మించి, 8వ జూన్, 632లో మదీనాలో పరమ పదించారు. మక్కా, మదీనా రెండూ అరేబియన్ ద్వీపకల్పం లోనివే. ఖురాన్ లో "ముహమ్మద్ " అని పేర్కొన బడింది. ముహమ్మద్ అనే పదానికి అరబ్బీ మూలం హమ్ (హ మ్ ద్) అర్ధం. హమ్ ద్ పదానికి ము చేర్చిన ముహమ్మద్ అగును. అంటే శ్లాఘించ బడిన వాడు లేదా కీర్తించ బడినవాడు అని అర్థం. ఈ పేరునే ముహమ్మద్, మొహమ్మద్, మహమ్మద్, మహమ్మదు అని రాస్తారు. టర్కీవాసులు మహ్మెట్ లేదా మహమెట్ అని, అహ్మద్ అనీ పలుకుతారు. మహమ్మద్ తొలి ముస్లిం మూల నివేదిక ప్రకారం 611లో 40 ఏళ్ళ వయసులో హిరా గుహలో ధ్యానం చేస్తుండగా, దివ్య దృష్టిని పొందారు. ఈ విషయాన్ని సమీప వ్యక్తులకు వర్ణిస్తుండగా, దేవ దూత జిబ్రాయిల్ ఆయనకు కనిపించి, ఖురాన్ ప్రవచనాలను గుర్తు పెట్టుకుని, ఇతరులకు బోధిం చమని అల్లాహ్ ఆదేశించినట్లు చెపుతారు. మహమ్మద్, అరబ్బులకు తెలిసిన జుడాయిజమ్ (యూదు మతము)ను కాని క్రైస్తవ మతాన్ని కాని పూర్తిగా తిరస్కరించ లేదు. ఇబ్రాహీం ప్రవక్త అవలంబించిన ఇస్లాం మతమును ప్రకటిస్తున్నానని చాటారు. తక్కువ సమయంలోనే అనేకుల విశ్వాసం పొందినా, విగ్రహారాధనా వలంబీకులైన అరబ్ తెగల ద్వేషాన్ని తప్పించు కోవడానికి తాత్కాలికంగా 622లో మక్కా నుండి వలస వెళ్ళి, తన సహచరులతో కలిసి యస్రిబ్ (నేటి మదీనా)లో స్థిరపడినారు. ఇక్కడే మహమ్మద్ తొలి ముస్లిం సముదాయమును స్థాపించి, నాయకులైనారు. తర్వాత ఖురేషులు మరియు మదీనా వాసులైన విశ్వాసులకు మధ్య జరిగిన యుద్ధంలో మహమ్మద్, ఆయన అనుచరులు విజయం సాధించారు. మహమ్మద్ మృతి చెందే నాటికి అరేబియా ద్వీప కల్పాన్ని సమైక్య పరిచి, ఉత్తరాన సిరియా మరియు పాలస్తీనా ప్రాంతాలలో ఇస్లాంను వ్యాపింప చేశారు. మహమ్మద్ తర్వాత ఖలీఫాల నేతృత్వంలో ఇస్లామీయ సామ్రాజ్యం పాలస్తీనా సిరియా, ఇరాక్, ఇరాన్, ఈజిప్టు, ఉత్తర ఆఫ్రికా, స్పెయిన్ దేశాలకు వ్యాపించింది. ముస్లింలు, ముస్లి మేతరుల మధ్య వర్తక సంబంధాలు, మత ప్రచార కార్య కలాపాలు మహమ్మద్ ప్రవచించిన మతాన్ని భూమి నలు చెరగులా వ్యాప్తి చెందించడానికి దోహద పడ్డాయి. మహమ్మద్ జీవితాన్ని గురించి ఖురాన్, సీరత్ హదీస్ సేకరణలు తెలుపు తున్నాయి. హదిత్ సేకరణలలో ముహమ్మద్ జీవితానికి సంబంధించి అనేక అప్రామాణిక సాంప్రదాయాలు ముస్లిం ముస్లిమేతర పండితులు ఏకగ్రీవంగా అంగీకరిస్తారు. అయితే ముహమ్మద్ చారిత్రక, జీవిత విశే షాలను మాత్రం అందరూ అంగీకరిస్తారు. 20 ఏప్రిల్, 570 లో రబీ అల్-అవ్వాల్ పన్నెండవ రోజు మక్కాలో ప్రవక్త ముహమ్మద్ జన్మించారని కొందరు ముస్లింలు నమ్ముతారు. షియాల ప్రకారం 26 ఏప్రిల్ 571గా భావిస్తారు. మహమ్మదు ప్రవక్త, చాలా సంవత్సరాలు వర్తకుడు గాను, ప్రబోధకుడి గానూ గడిపారు. తాను కరవాలాన్ని చేబట్టింది కేవలం 10 సంవత్సరాలు మాత్రమే. అదియూ స్వీయ , ముస్లింల రక్షణకొరకు మాత్రమే యుద్ధాలు చేశారు. కొద్దిమంది గల సేనతో, అదియూ అరకొర ఆయుధాలతో యుద్ధాలు చేసి విజయం పొందడం ఆయన విశ్వాస పటుత్వానికి , అల్లాహ్ దయకు ప్రతీక. 622లో ముహమ్మద్ మక్కావీడి మదీనాకు వలస వెళ్ళారు. ఈ వలస తేదీతోనే ఇస్లామీయ క్యాలెండర్ యొక్క మొదటి సంవత్సరం ప్రారంభం అవుతుంది. ఈ శకానికే హిజ్రీ శకం అంటారు. ఇస్లామిక్ క్యాలెండర్లో రబీ ఉల్ అవాల్ 3 వ నెల, దీనిని హిజ్రీ క్యాలెండర్ అని కూడా పిలుస్తారు. అరబిక్‌లో, "రబ్బీ" అనే పదానికి వసంతం అని, "అల్ అవ్వాల్" అంటే మొదటిది అని అర్థం. అందువల్ల రబ్బీ ఉల్ అవ్వాల్ మొత్తంగా 'ది ఫస్ట్ స్ప్రింగ్' గా అనువదించారు. రబీ ఉల్ అవాల్ ఇస్లామిక్ చరిత్రలో అత్యంత ముఖ్యమైన నెల. పవిత్ర ప్రవక్త మొహమ్మద్ (స) జన్మించడం ద్వారా ఈ నెలకు ప్రాముఖ్యత చేకూరింది. ఇది మానవ చరిత్రలో అత్యంత ముఖ్యమైన మరియు గొప్ప సంఘటన. కాబట్టి, ఈ నెలను ప్రవక్త (స) పుట్టిన నెల అని పిలుస్తారు. మహమ్మద్ ప్రవక్త పేరు ఉచ్ఛరించి నపుడు సల్లల్లాహు అలైహి వస ల్లమ్ (అతని మీద శాంతి కలుగుగాక) అని పలుకుతారు. ముహమ్మదు ప్రవక్త కొన్నిరోజులు అనారోగ్యం పాలయ్యారు, తదనంతరం 63 సంవత్సరాల వయస్సులో జ్వరం, తలనొప్పి, బలహీనతతో చాలా రోజుల తరువాత మదీనా నగరంలో 8 జూన్ 632 సోమవారం తన భార్య ఈషా ఇంట్లో పరమపదించారు. మరణించిన స్థలంలో, ఈషా ఇంటిలో ఖననం చేయబడ్డారు. తరువాత, ఆయన సమాధి,

## అర్హత గల ఏజెన్సీల నుండి దరఖాస్తుల స్వీకరణ

### జిల్లా ఆసుపత్రుల పర్యవేక్షకులు డా. ఎం. కోటేశ్వర్

మంచిర్యాల జిల్లా జూన్07వ్రుదయం ప్రతినిధి): తెలంగాణ వైద్య విధాన పరిషత్, జిల్లా ప్రధాన పర్యవేక్షణ అధికారి పరిధిలోని లక్షెట్టిపేట లో గల సామాజిక ఆసుపత్రిలో మెడికల్ ఎక్విప్మెంట్ సమకూర్చేందుకు డి. పి. సి. ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఆసుపత్రుల పర్యవేక్షకులు డా. ఎం. కోటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలు జిల్లా అధికారిక వెబ్ సైట్ https://mancherial.telangana.gov.in లో పొందుపరచడం జరిగిందని, ఆసక్తి, అర్హత గల ఏజెన్సీల ప్రతినిధులు ఈ నెల 13వ తేదీ ఉదయం 11 గంటలకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని ఎఫ్- 24 లో గల జిల్లా ప్రధాన ఆసుపత్రుల పర్యవేక్షణ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. ఈ ప్రకటనను రద్దు చేసేందుకు, వాయిదా వేసేందుకు కమిటీకి పూర్తి అధికారాలు ఉంటాయని తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ముగ్గులు పోసిన...ఎఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య



వర్ధన్నపేట జూన్ 7 (వుదయం ప్రతినిధి) మండలంలోని , దమ్మన్నపేట గ్రామములో ఇందిరమ్మ ఇండ్ల పథకం లో భాగంగా మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ముగ్గులు పోసే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట ఎఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య , మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆబిడి రాజి రెడ్డి లు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, పేదల పెన్నిధి బలహీనవర్గాల ఆశాజ్యోతి వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్.నాగరాజు ఆదేశాల మేరకు విచ్చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ముగ్గులు పోసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటి నిర్మాణాన్ని నిరుపేదల కల నిజమైందని వారన్నారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్నగౌడ్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాగిడి శశిధర్ రెడ్డి,బక్కతట్ల లింగా రాజు,దుబ్బ ఎల్లయ్య,నూనె పద్మ,పోషంపెల్లి పూల,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్ల కొమురయ్య,టెంపుల్ డైరెక్టర్ నూతనగంటి రాజు,దొమ్మటి రాము గౌడ్,మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బక్రీద్ వేడుకలు




అందోల్ ,జూన్07వ్రుదయం ప్రతినిధి): త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పర్వదిన వేడుకలు ఘనంగా ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో వేడుకలను నిర్వహించారు. పండుగ సందర్భంగా మెదక్ , సంగారెడ్డి జిల్లా తోపాటు గ్రామాలు, పట్టణాల్లోని మసీదులు, ఈద్గాలకు తెల్లవారుజాము నుంచే క్యూకట్టారు. ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. కొత్తబట్టలు ధరించి పండుగ వాతావరణంలో జరుపుకున్నారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.మెదక్ జిల్లా అల్లాదుర్గం కేంద్రంలోని ఈద్గా వద్ద జరిగిన ప్రార్థనలకు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు హాజరయ్యారు.

అనంతరం అక్కడ ప్రత్యేక ప్రార్థన చేశారు. మెదక్ జిల్లా అల్లాదుర్గంలో స్థానిక ఎస్సై శంకర్ ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు

## వ్యక్తి గత సహాయకులు బానోతు అనిల్ నాయక్ - ఉషరాణి ల నూతన వధూవరులను ఆశీర్వదించిన...

వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు.....

పర్వతగిరి, జూన్07వ్రుదయం ప్రతినిధి): పర్వతగిరి మండల పరిధిలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే



విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు రోళ్ళకల్లు సాధ్యతండా నందు ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు (పి ఏ) బానోతు అనిల్ నాయక్ - ఉషరాణి ల వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించినారు. అనంతరం నల్లకుంట తండా నందు బానోతు సునీల్ -అనిత ల వివాహపూ విందు కార్యక్రమంలో నూతన వధూవరులను ఆశీర్వదించినారు.ఎమ్మెల్యే గారి వెంట ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, ఐనవోలు దేవస్థానం చైర్మన్ కమ్మ గోని ప్రభాకర్ గౌడ్, పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ భీలు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సభ్యుల ఎన్నిక....





అన్నపురెడ్డిపల్లి, జూన్07వ్రుదయం ప్రతినిధి): మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షుడు జబ్బురు రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీ కేంద్రంలో ప్రధానమంత్రి మోడీ అధ్యక్షతన 11 సంవత్సరాల సుపరిపాలన గురించి , కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లడం గురించి చర్చించి కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. భారతీయ జనతా పార్టీ మండల ఉపాధ్యక్షులుగా ఎన్నం శ్రీను , బల్ది సత్యనారాయణ, బగ్గు నాగేశ్వరరావు, మామిళ్ళపల్లి రమేష్, మండల ప్రధాన కార్యదర్శి లుగా నాగుల్ల నరసింహారావు, రాచకొండ వెంకటేశ్వరరావు, సెక్రెటరీ లుగా మొగిలి రామకృష్ణ, పాయం సుధారాణి, కాకటి రాణి, బత్తుల వెంకటరావు, ట్రెజరీ సడియం శివరామకృష్ణ లను అనుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...


## రోళ్ళకల్లు, సాధ్యతండ, నల్లకుంట సోమారం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల బడిబాట కార్యక్రమంలో పాల్గొని.....

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచమని గ్రామస్తులు, తండావాలను కోరినారు....
వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు.....



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు రోళ్ళకళ్ళు, సాధ్యతండ, సోమారం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల బడిబాట కార్యక్రమంలో పాల్గొని అమలు గురించి అడిగి,పాఠశాలను సందర్శించి బడిబాట కార్యక్రమం అమలు గురించి అడిగి తెలుసుకున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించడంతో పాటు మన ఊర్లో ఉన్న బడిని మనమే కాపాడుకోవాలని ఎమ్మెల్యే నాగరాజునాయకులకు,అధ్యాపకులకుసూచించారు. ఈ విద్య సంవత్సరానికి సరఫరా చేసిన ఉచితపాఠ్యపుస్తకాలను సిద్ధం చేశారన్నారు. గతంలో విద్యా వ్యవస్థను నిర్లక్షం చేశారని పేర్కొన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.అలాగే పలు వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి రేపు మీకు పుట్టబోయే బిడ్డలను కూడా ప్రభుత్వ పాఠశాలకే పంపించాలని వారితోఎమ్మెల్యే నాగరాజు హామీ తీసుకున్నారు. ఈకార్యక్రమంలప్రిన్సిపల్ అధ్యాపకులు , జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, జాటోతు శ్రీనివాస్, ఐనవోలు దేవస్థానం చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, లాద్య లచ్చు నాయక్, మాజీ సర్పంచ్ బాల్లే మల్లేశం, ఉద్యమ కారుల ఫోరం మండల అధ్యక్షులు చల్ల వెంకటేశ్వర్లు, రాపాక నాగయ్య, ఎస్ కె అక్బర్ పాషా మండల మైనారిటీ నాయకులు, ఎస్ కె. మహ్మద్ అలీ, ఎస్ టి సెల్ మండల అధ్యక్షులు బానోతు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ కు ప్రత్యేక యోగా ప్రదర్శనలు జిల్లా కలెక్టర్



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జూన్07వ్రుదయం ప్రతినిధి): . (బోడపాటి వరప్రసాద్)డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మూడు రెవెన్యూ డివిజన్ పరిధిలో సీనియర్ సిటిజన్స్ కు ప్రత్యేక యోగా ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు లిజూన్ 8వ తేదీన ఉదయం 7 నుంచి 8 గంటల వరకు మూడు రెవెన్యూ డివిజనల్ కేంద్రాల్లో నిర్వహణలిఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'యోగాంధ్ర 2025' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా మే 21 నుండి జూన్ 21వ తేదీ వరకు నెల రోజుల పాటు యోగా పై అవగాహన కల్పిస్తూ ప్రత్యేక యోగా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ యోగా అవగాహన కార్యక్రమాలలో భాగం గా డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సీనియర్ పౌరులతో ప్రత్యేక థీమాటిక్ యోగా శిబిరాలు నిరహించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ప్రత్యేక కార్యక్రమం 08.06.2025 (ఆదివారం) ఉదయం 7.00 నుండి 8.00 గంటల వరకు మూడు ప్రధాన డివిజనల్ కేంద్రాల్లో జరిగేలా ఏర్పాట్లు చేస్తున్నారు.అమలాపురం డివిజన్ కి సంబంధించి అమలాపురంలోని మెట్ల సత్యనారాయణ పార్క్ నందు ,కొత్తపేట డివిజన్ కి సంబంధించి కొత్తపేట ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో లో ,రామచంద్రపురం డివిజన్ కి సంబంధించి రామచంద్రపురం లోని శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ కళాశాలలో యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ యోగా ప్రదర్శనలు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో, ఆయా డివిజన్లలో ఉన్న స్థానిక సీనియర్ సిటిజన్ల భాగస్వామ్యంతో నిర్వహించనున్నారు. వారి శారీరక ఆరోగ్యానికి తోడుగా మానసిక ప్రశాంతతను కల్పించే విధంగా ప్రణాళికాబద్ధంగా యోగా ఆసనాలు, శ్వాస నియంత్రణ (ప్రాణాయామం), ధ్యానం (మెడిటేషన్) వంటి అంశాలపై అవగాహన కల్పించనున్నారు.వయోవృద్ధుల్లో ఆరోగ్య చైతన్యం పెంపుతో పాటు, యోగా పట్ల ఆసక్తిని కలిగించడమే ఈ కార్యక్రమాల ఉద్దేశమని..వయోవృద్ధులందరూ యోగా కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ పిలుపునిచ్చారు.

# ఘనంగా మామిడి సోమయ్య జన్మదిన వేడుకలు

### -శుభాకాంక్షలు తెలిపిన పలువురు జర్నలిస్టులు





హైదరాబాద్,జూన్07వ్రుదయం పతినిధి): తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు, ఏవీఎన్ టీవీ న్యూస్ ఛానల్ సీఈఓ, మహానది పత్రిక ఎడిటర్ మామిడి సోమయ్య జన్మదిన వేడుకలు శనివారం వనస్థలిపురంలోని ఏవీఎన్ టీవీ, మహానది పత్రిక కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో పలువురు ఏవీఎన్ టీవీ సిబ్బంది, మహానది పత్రిక రిపోర్టర్లు పాల్గొని మామిడి సోమయ్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్, కోశాధికారి ఆర్. వెంకటేశ్వర్లు, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్ యర్రమిల్లి రామారావు, సీనియర్ జర్నలిస్టు జెనుగుర్తి ఉదయ్ భాస్కర్ రెడ్డి, ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా నాయకులు గోవింద రావు తదితరులు మామిడి సోమయ్యకు బొకే శాలువాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బంధుమిత్రులు, స్నేహితులతో కలిసి ఆయన కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.

## కొనసపోతే కొరివి అమ్మబోతే అడవి అన్నట్లుగా ఎరువుల వ్యాపారాస్తుల పరిస్థితి.



పరకాల జూన్ 7 (వుదయం ప్రతినిధి: ఏరువుల రిటైల్ డీలర్లు వ్యాపారం, కష్టాల కడలిపై, నష్టాల నావలా తయారైంది. గత రెండేళ్లుగా కొన్ని ఎరువుల కంపెనీలు, రిటైల్ డీలర్లకు ఇచ్చే మార్జిన్లు గణనీయంగా తగ్గించడంతో హోల్ సేల్ డీలర్లు ఎమ్మార్పీ ధరలకు అమ్ముచున్నారు రిటైల్ గా కొన్న డీలర్లకు భారీగా నష్టాలు వాటిల్లుతున్నవి.ప్రముఖ ఎరువుల కంపెనీలలో కొన్ని కంపెనీలు లాభాపెక్షే ధ్యేయంగా ఎరువుల కంపెనీ డీలర్ల పై కపట ప్రేమను చూపిస్తూ సీజను అన్సీజన్ పక్కనపెట్టి డిమాండేతర సరుకులకు ఎరువుల ఆర్డర్ తో పాటు లింకు రూపేనా కొన్ని రకాల సరుకులను తీసుకున్న హోల్ సేల్ డీలర్లుతో మాత్రమే వ్యాపారం చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లోనే డీలర్ మిత్రులు కొనబోతే కొరివి అమ్మబోతే అడవి లా తయారహింది. లింకులో తెచ్చుకున్న సరుకులు అమ్ముడుపోక వ్యాపారంలో లాభాలు రాక డీలర్లు చితికి పోతున్నారు. కడు దుర్భార జీవితం అనుభవిస్తున్నారు..ప్రస్తుత పరిస్థితుల్లో యూరియా బస్తాలు రిటైల్ డీలర్లు అమ్మే పరిస్థితిలో లేరు.ఐతే కొన్ని కంపెనీ లు ఇచ్చే మార్జిన్లు హమాలీ, డి. డి ఖర్చులకే పోతున్నాయి..! ఇవన్నీ పోగా డీలర్లకు మిగిలేది శూన్యం..!ఈ సీజన్లో కూడా యూరియా కొన్ని కంపెనీలు ఇదే విధంగా రిటైల్ డీలర్లకు ఇచ్చే మార్జిన్లు దిగ కోసి సరఫరా చేయనున్నట్లుగా సమాచారం వస్తోంది. ఎరువులపై గవర్నమేంట్ సబ్సిడీ ఇస్తున్నారు కానీ కంపెనీ వారు వారి లాభాపేక్షణకు ఆశపడి పక్కదారి పట్టిస్తున్నారు. ఇప్పటికి సీజన్ స్టార్ట్ కాలేదు కానీ కంపెనీ వారు కృత్రిమ కొరత సృష్టిస్తూ లింకులో యూరియా అమ్ముతున్నారు. ఇదివక్కడిన్యాయం.అధికారులు, కంపెనీ ప్రతినిధులు దీనిపై దృష్టి సారించి,, విచారణలు చేపట్టి తగిన చర్యలు తీసుకుని మీరు ఇచ్చే లింకులు రైతులకు ఇచ్చే విధంగా రూల్ పాస్ చెయ్యగలరు. రిటైల్ డీలర్లకు న్యాయసమ్మతమైన విధంగా యూరియా ఇవ్వగలరని పరకాల ఎరువులు పురుగు మందులు విత్తనాల డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు ఎరువులు పురుగు మందులు విత్తనాల డీలర్లు కోరడమైనది.

## జామలాపూర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు జున్న కన్నయ్య ను పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు....



పర్వతగిరి, జూన్07వ్రుదయం ప్రతినిధి): పర్వతగిరి మండల పరిధిలో శనివారం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు జమలాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జున్న కన్నయ్య ఇటీవల ప్రమాదవశాత్తు కాలు విరుగగా నేడు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించినారు.ఎమ్మెల్యే గారి వెంట ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్, పిన్నింటి సునీల్ రావు మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదలను ఆదుకోవడం కాంగ్రెస్ లక్ష్యం

ఆసిఫాబాద్, జూన్07వ్రుదయం ప్రతినిధి): నిరుపేద ప్రజలను ఆదుకోవడమే కాంగ్రెస్ లక్ష్యమని ఆ పార్టీ సీనియర్ నాయకుడు మహేష్ గౌడ్ అన్నారు. శనివారం ఆసిఫాబాద్ గ్రామీణంలోని సాలెగూడులో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల పత్రాలను పంపిణి చేశారు.

అనంతరం ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఆదే బాబురావు, కేశవ్, కిరణ్ [redacted]

## రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

జహీరాబాద్, జూన్07వ్రుదయం ప్రతినిధి): భూ సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న రెవెన్యూ శాఖలను సద్వినియోగం చేసుకోవాలని న్యాల్కల్ రెవెన్యూ అధికారులు కోరారు. న్యాల్కల్ మండలంలోని పలు గ్రామాల్లో శనివారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ ఈ సదస్సులో ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుతో స్థిర ఆదాయం పొందాలి

జనగామ, జూన్07వ్రుదయం ప్రతినిధి): జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో సాగు చేస్తున్న మూడెకరాల ఆయిల్ పామ్ తోటను శనివారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. ఆయిల్ పామ్ సాగు స్థిరమైన ఆదాయాన్ని అందిస్తోందని, రైతులు నష్టపోవడం జరగదని కలెక్టర్ చెప్పారు. కోతుల బెడద ఉండదని, వడగండ్ల వానలు వచ్చిన నష్టం ఉండదని తెలియజేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న పరకాల శాసనసభ్యులు రేవూరి.



పరకాల జూన్07(వుదయం ప్రతినిధి): గీసుగొండ మండల కేంద్రంలోని నంద నాయక్ తండ,సింగ్యాతండ,దూద్యతండా,ఎలుకుర్తి హవేలీ,ఊకల్ హవేలీ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ళకు భూమి పూజ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా కొబ్బరికాయ కొట్టి ఇంటి నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే పలువురు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ....ఇప్పటివరకు నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇందిరమ్మ ఇండ్లు,కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో భూములు కోల్పోయిన బాధితులకు 863 ఇండ్లు మంజూరు అయ్యాయని తెలిపారు.పేదింటి సొంత కళ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యమవుతుంది,గత ప్రభుత్వ పాలకుల నిర్వాహకం వల్ల ధనిక రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని అన్నారు.భారత దేశంలోనే రూ.5 లక్షలతో నిరుపేదల సొంతింటి కల నెరవేర్చే ఏకైక పథకం అని అన్నారు. ఇందిరమ్మల లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా లోన్ సదుపాయం కల్పించామని, ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు ఇండ్లను నిర్మించుకోవాలని అన్నారు. ఇందిరమ్మల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా లోన్ సదుపాయం కల్పించామని,అలాగే ఉచిత ఇసుకను పంపిణీ చేస్తున్నామని,ఉద్యమ, తెలంగాణ సెంటిమెంట్ తో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పిస్తామని చెప్పి గత బిఆర్ఎస్ ప్రభుత్వం మోసపూరిత మాటలతో ప్రజలను మోసం చేశారన్నారు. తప్పుడు ప్రచారాలతో ప్రజలను మభ్య పెట్టాలని బిఆర్ఎస్ నాయకులు చూస్తున్నారని అన్నారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చాక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకుంటున్నామని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని, ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

# ఘనంగా కామ్రేడ్ కోమటి వెంకయ్య 13వ వర్ధంతి



దమ్మపేట, జూన్07(వుదయం ప్రతినిధి): మండల పరిధిలోని నాచారం గ్రామంలో. సిపిఎం పార్టీ నాయకులు. అమరజీవి. కామ్రేడ్ కోమటి వెంకయ్య . 13. వ. వర్ధంతి. పార్టీ మండల కమిటీ సభ్యులు. పిల్లి నాయుడు. అధ్యక్షతన. జరిగింది. మొట్టమొదట. వెంకయ్య స్మారక స్తూపం వద్ద. పార్టీ జెండా ను. సీనియర్ నాయకులు. యంద్రాతి అప్పారావు ఎగుర వేశారు వెంకయ్య చిత్రపటానికి పూలమాల. మరో సీనియర్. ముండూరి భాస్కరరావు వేసి ఘనంగా నివాళులర్పించారు తరువాత జరిగిన సభలో. మండల కార్యదర్శి. మోరంపూడిశ్రీనివాసరావు. ముండూరి భాస్కరరావు. యంద్రాతిఅప్పారావు. దొడ్డాలక్ష్మినారాయణ. వక్తలు. మాట్లాడుతూ కోమటి వెంకయ్య ఆనాటి జమీందారులకు జాగిర్దాలకు వారి ఆగడానికి వ్యతిరేకంగా పేద ప్రజల తరఫున వ్యవసాయ కార్మికులు రైతులు బలహీన వర్గాల తరఫున నిలబడి పనిచేశారని ఘనంగా నివాళులర్పించారు ప్రపంచంలోనే మహత్తరమైన. మార్క్సిజం సిద్ధాంతం నమ్మి వెంకయ్య గారు తన ప్రాణం ఉన్నంతవరకు ఎర్రజెండా అభివృద్ధి కోసం పనిచేశారని ఘనంగా నివాళు లర్పించారు ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి ఆభోతు చెన్నకేశవులు కొండారు ఎల్లమంద భేతిని కుటుంబరావు సత్తెనపల్లి కుటుంబరావు ఎంద్రాతి సత్యనారాయణ కోమటి వెంకటేశ్వరరావు ముదుదొడ్ల రాంబాబు సిహెచ్ జగన్ డాక్టర్ రవీంద్ర కోమటి వెంకయ్య కుటుంబ సభ్యులు కోమటి రంగయ్య కోమటి వెంకయ్య కుమార్తెలు అన్నలు తమ్ముడు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

మరికల్ ధన్వాడ జూన్07(వుదయం ప్రతినిధి): దేవరకద్ర మండల కేంద్రాలలో శనివారం ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు ముస్లిం సోదరులు ఫలితమే జరుపుకున్నారు ప్రేమ త్యాగాల ఫలితమే ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ పర్వదినం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు మజీద్ నుండి బయలుదేరి ప్రత్యేక ప్రార్థనలు జరుపుకున్నారు వివిధ రాజకీయ నాయకులు ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ప్రత్యేకంగా మూలాన ప్రసంగాలు చేసి బక్రీద్ పండుగ ప్రత్యేకత ముస్లిం సోదరులకు తెలిపారు పిల్లలు పెద్దలు అందరూ ఈదుల్ లో నమాజ్



చేసుకొని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు ఎమ్మెల్యేలు వివిధ రాజకీయ నాయకులు ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ తెలిపారు

# కల్లూరు మహిళా ఎస్ఐపై దాడి.

### నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన పోలీసులు



సత్తుపల్లి జూన్ 7 (వుదయం ప్రతినిధి) శుక్రవారం రాత్రి తల్లాడకు చెందిన రాయల రామారావు అనుచరులతో కలసి కల్లూరు ఎన్ఎస్పి క్రాస్ రోడ్ చౌదరి హెూటల్ కు టిఫిన్ కోసం వెళ్ళగా హెూటల్ సిబ్బంది టిఫిన్ లేదని చెప్పడంతో గొడవ జరిగింది. విషయం తెలుసుకున్న కల్లూరు మహిళ ఎస్సై హరిత సిబ్బందితో చౌదరి హెూటల్కు చేరుకొని గొడవ జరగకుండా అదుపు చేయడానికి ప్రయత్నించగా అప్పటికే మద్య మత్తులో ఉన్న రామారావు మహిళ ఎస్ఐపై దురుసుగా ప్రవర్తించగా ఎస్సై రామారావు పై చేయి చేసుకోవడంతో తిరిగి ఎస్ఐ పై రామారావు దాడి చేయడంతో నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

# నర్మాలలో ఘనంగా బక్రీద్ వేడుకలు

సిరిసిల్ల, జూన్07(వుదయం ప్రతినిధి): గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో ఘనంగా బక్రీద్ వేడుకలు జరుపుకున్నారు. స్థానిక మానేరు నిజాం మస్జీద్ లో ముస్లిం సోదరులు భక్తి శ్రద్దలతో శనివారం ఉదయం 8:30 గంటలకు ప్రత్యేక ప్రార్థనలు జరుపుకున్నారు. ముస్లిం సోదరులు అందరికి స్థానికి ముస్లిం కమిటీ అధ్యక్షుడు షేక్ షబ్బీర్ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు పెట్టడం హర్షణీయం

కొత్తగూడెం, జూన్07(వుదయం ప్రతినిధి): కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శనివారం పాల్వంచలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మైనింగ్ కాలేజీని ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా అప్‌గ్రేడ్ చేయడం, దానికి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు పెట్టడం హర్షణీయం అన్నారు.

అలాగే, నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించినందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి, క్యాబినెట్‌కు అభినందనలు తెలిపారు.

# వడ్డేమాన్ లో శనేశ్వర స్వామికి ద్వాదశి తిలతైలా అభిషేక పూజలు

### పరమశివునికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు



నాగర్ కర్నూల్ జూన్ 07(వుదయం ప్రతినిధి) శ్రీ విశ్వవసు సంవత్సరం జేష్ఠ మాసం శుక్ల ద్వాదశి శనివారం నాడు జిల్లాలోని బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శనేశ్వర స్వామికి భక్తులచే తిల తైల అభిషేక, అర్చన ప్రత్యేక పూజలు, అభిషేకలువైభవంగా జరిగాయి.శ్రీసార్థసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం ద్వాదశి నాడు ప్రత్యేకంగా తిల తైల అభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానఅర్చకులు డాక్టర్ గవ్వమఠంవిశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ భక్తులు ప్రతి మాసంలో శనివారం నాడు అష్టమి, నవమి, త్రయోదశి, చతుర్దశి,అమావాస్య తిథులు ఉన్న రోజు శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా పూజించి అభిషేకించిన విశేష పుణ్యఫలతం దక్కుతుందని అన్నారు. ఈ మాసం శనేశ్వర స్వామిని పూజించిన ఆరాధించిన విశేష పలితం ఉంటున్నది అన్నారు. ఇక్కడ గోన బుద్ధారెడ్డి కాలం నాటి బ్రహ్మ సూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే సామూహిక మహాన్యాస పూర్వక రుద్రాభిషేకపూజలు,అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు తెలిపారు. భక్తులు జమ్మి చెట్టుకు19 ప్రదక్షణలు వేదమంత్రచరణల మద్య చేశారు. గణపతి, నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచే నిర్వహించారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, కమిటీ సభ్యులు కేంచే రాజేష్ ప్రభాకరచారి, పుల్లయ్య,వీర శేఖర్, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేటలో ఘనంగా బక్రీద్ వేడుకలు



నారాయణపేట టౌన్ జూన్ 7 (వుదయం ప్రతినిధి) బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఈద్గా దగ్గర ప్రత్యేక నమాజులు చేసి బక్రీద్ పండుగ వేడుకలను శనివారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. వివిధ పార్టీల నాయకులు బక్రీద్ పండుగ వేడుకల్లో పాల్గొని ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివా రెడ్డి, మాజీ చైర్మన్ లు నాగరాజు, సుధాకర్, డైరెక్టర్ శరణప్ప, మాజీ కౌన్సిలర్ లు బోయ రమేష్, అలెనూరు వినోద్, సతీశ్ గౌడ్, చంద్రకాంత్ , ఆర్టీఏ సభ్యులు పోషల్ రాజేష్, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయసాగర్,నాయకులు ప్రతాప్ రెడ్డి చెన్నారెడ్డి లతో పాటు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ.

### నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి.



ఖానాపురం జూన్07(వుదయం ప్రతినిధి): మండలంలోని అశోక్ నగర్ గ్రామంలోని ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు లబ్ధిదారులు భూక్య అనూషబద్రుతో కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే ముస్తఫా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టి సారంగపాణి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జాడి అచితం, మండల యూత్ మాజీ అధ్యక్షుడు వీరమనేని సాగర్ రావు, నాయకులు దేవినేని వేణుగోపాల్ రావు, పొనుగోటి ప్రవీణ్ రావు, ఇరుకు ప్రభాకర్ రావు,

ముసుకు మోహన్ రెడ్డి, అలవాల రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కదురు సారయ్య, కుస మునీందర్, బుర్ర మురళి, ఇరప లక్ష్మణ్, కర్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ కు ఎంపికైన జిల్లా పరిషత్ పైడిమడుగు పాఠశాల విద్యార్థిని దుర్గం వైష్ణవి...



కోరుట్ల జూన్ 07 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం పైడిమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న దుర్గం సాయిలు కుమార్తె దుర్గం వైష్ణవి ప్రతి సంవత్సరం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ఎన్ఎంఎంఎస్ ప్రతిభ పరీక్షల పోటీలో అర్హత సాధించి 48 వేల స్కాలర్షిప్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిరుమళ్ళ ఆనందు తెలిపారు బడిబాట కార్యక్రమంలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే వివిధ పోటీ పరీక్షలలో గ్రామీణ ప్రాంత విద్యార్థులు పాల్గొని గ్రామానికి మండలానికి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా సూచించారు ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల వసతులతో అందించే ఉచిత పాఠ్య పుస్తకాలు నాణ్యమైన మధ్యాహ్న భోజనం యూనిఫామ్ డిజిటల్ క్లాసెస్ స్కాలర్షిప్లను గ్రామస్తులు వినియోగించుకొని పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు ఈ సందర్భంగా స్కాలర్షిప్ గ్రహీత దుర్గం వైష్ణవిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏఏపిసి చైర్మన్ కాసోజులక్ష్మి ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు అభినందించారు ఇట్టి స్కాలర్షిప్ సాధించడంలో కృషి చేసిన ఉపాధ్యాయుల సేవలను ప్రధానోపాధ్యాయులు కొనియాడారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ వేములపల్లి.



ఖానాపురం జూన్07(వుదయం ప్రతినిధి): మండలంలోని రాగంపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అన్నెబోయిన ఎల్లయ్యపద్మ దంపతుల కుమార్తె వివాహానికి మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు హాజరై నూతన వధూవరులు రాధికహరీష్ లపై అక్షింతలు వేసే ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బత్తిని స్వప్నశ్రీనివాస్ గౌడ్, చెన్నారావుపేట మాజీ ఎంపీపీ జక్కా అశోక్ యాదవ్, మాజీ సర్పంచి భాషబోయిన ఐలయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏపూరి వెంకన్న, నాయకులు దుగ్యాల రాజేశ్వర్ రావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళను వేధించిన నిందితుడు అరెస్ట్

చెన్నూరు,జూన్07(వుదయం ప్రతినిధి): ఆదిలాబాద్‌లోని ఓ మహిళ ఫిర్యాదుతో మహారాష్ట్రకు చెందిన నిందితుడు గొంటిముక్కుల కిరణ్‌పై వన్ టౌన్‌లో కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు షీటీం ఇన్‌ఛార్జ్ ఏఎస్ఐ సుశీల తెలిపారు. నిందితుడు మహిళకు అనవసరంగా వాట్సాప్‌లో మెసేజ్‌లు, ఫోన్లు చేస్తూ, అసభ్య పదజాలంతో మాట్లాడినట్లు పేర్కొన్నారు. దీంతో బాధితురాలు షీటీం బృందాన్ని సంప్రదించినట్లు పేర్కొన్నారు. మహిళలకు అండగా షీటీం ఉంటుందని పేర్కొన్నారు.

# రాజ్ కుమార్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు టైలరింగ్ శిక్షణ ధృవపత్రాలను అందజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్,నాయకులు ఓంకార్




గద్వాల జూన్07(వుదయం ప్రతినిధి): జోగులాంబగద్వాలజిల్లాగద్వాలనియోజకవర్గంలోని గట్టు మండలం బోయలగూడెం గ్రామంలో శనివారం రోజు దాదాపు ముప్పై మంది మహిళలకు ఉచితంగా టైలరింగ్ లో శిక్షణ ఇచ్చిన అనంతరం వారికి మంజూరైన ధృవపత్రాలను అందజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్,నాయకులు ఓంకార్ చేతుల మీదుగా అందజేశారు ఈ సందర్భంగా ఓంకారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించి పురుషులకు ధీటుగా నిలబడాలని అన్నారు రాజ్ కుమార్స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు చేతివృత్తులపై శిక్షణ ఇవ్వడం పట్ల సంస్థ నిర్వాహకురాలు రత్నకుమారిని అభినందించారు. ఇంకా భవిష్యత్తులో శిక్షణలు కల్పించి మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా కృషి చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు రత్నకుమారి, మహిళలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదింటి కుటుంబం ఆనందంగా ఉంది- బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.



పరకాల జూన్ 7 (వుదయం ప్రతినిధి): నంగెం మండలంలోని గుంటూరుపల్లి,ఆశాలపల్లి, కాట్రపల్లి,కుంటపల్లి,సంగెం మండల కేంద్రం,చింతలపల్లి,పల్లారుగూడ,పోచమ్మ తండా గ్రామపంచాయతీ పరిధిలోని రెక్యానాయక్ తండలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ళకు భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి, ఇళ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే సంగెం మండల పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రొసిడింగ్ కాపీలను అందజేశారు. అనంతరం మన పాఠశాల మనందరి బాధ్యత ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేద కుటుంబాల పేదింటికలను నెరవేరిచేందుకు ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని అన్నారు. పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. లబ్ధిదారులకు విడుదలవారీగా రూ 5లక్షలు అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు. ఉచిత ఇసుకను పంపిణీ చేస్తామని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని, ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని, పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు. నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన సాయి తిరుపతి రెడ్డి.



పరకాల జూన్ 7 (వుదయం ప్రతినిధి):పరకాల పట్టణ ఎస్ జె గార్డెన్ లో పట్టణానికి చెందిన గొడుగు నాగరాజు – భార్గవిల కూతురు లాస్య నూతన వస్త్ర పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన పరకాల మాజీ ఎంపిటిసి, మలిదశ ఉద్యమకారుడు చందుపట్ల సాయి తిరుపతి రెడ్డి. వారితో పాటు కుంకుమేశ్వర ఆలయ కమిటీ మాజీ చైర్మన్ చందుపట్ల నరసింహ రెడ్డి , సీనియర్ నాయకులు బండి శ్రీధర్, బిఆర్ఎస్ పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి దుప్పటి సుజయ్ రణదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్.

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్.**
**ప్రజలంతా ప్రేమ అనురాగాలతో కలిసి మెలిసి ఉండాలి.**
**ఎండి కమరుద్దీన్.**
**బక్రీద్ వేడుకల్లో పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు.**



భూపాలపల్లి జూన్07వుదయం ప్రతినిధి): బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు.శనివారం మండలంలోని వెలిశాల లో జరిగిన బక్రీద్ వేడుకలలో సతీష్ గౌడ్.వెలిశాల మాజీ సర్పంచ్ ఎండి కమరుద్దీన్ కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రేమ, సౌభ్రాతుత్వంతో ఎలాంటి విభేదాలు లేకుండా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.అన్ని మతాలను గౌరవించే భారతదేశ సంస్కృతిలో బక్రీద్ పండుగ విశేష స్థానం కలిగి ఉందని అన్నారు.ఈ పండుగను ప్రతి ఏటా శాంతియుతంగా,స్నేహపూర్వక వాతావరణంలో జరుపుకోవడం సంతోషంగా ఉందని,హిందువులు సోదర భావంతో శుభాకాంక్షలు తెలియజేస్తూ కులమత బేదలకు అతీతంగా భవిష్యత్తులో కూడా ఈ సాంప్రదాయాన్ని కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో.జిల్లా నాయకులు దొంతుల శ్రీనివాస్ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాంపల్లి వీరేశం.మండల ప్రధాన కార్యదర్శి బండి రవీందర్.కాంగ్రెస్ నాయకులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ పై అవగాహన



జన్నారం, జూన్ 7(వుదయం విలేకరి) విద్యార్థులకు విజ్ఞానంతో పాటు వినోదాన్ని అందించడమే ఈషికా సంస్థ లక్ష్యమని ఆ సంస్థ డైరెక్టర్ పంచెరుపుల రఘు అన్నారు.ఆ సంస్థ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా జన్నారం మండల కేంద్రంలో విద్యార్థులకు సమ్మర్ క్యాంపు ను నిర్వహించారు.ఈ సమ్మర్ క్యాంపు శనివారంతో ముగిసింది.ఈ సందర్భంగా విద్యార్థులకు పర్యావరణం పై అవగాహన కల్పించేందుకు కడెం మండలంలోని ఉడుంపూర్ అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లారు.హైదరాబాద్ టైగర్ కన్జర్వేషన్ సొసైటీ ఇన్చార్జి వెంకట్, అటవీ అధికారులు ఆధ్వర్యంలో విద్యార్థులకు అడవులలో ఉండే జంతువులు,మొక్కలు, పర్యావరణం, ప్రకృతి పరిరక్షణ తదితర అంశాల గురించి స్పష్టమైన అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులు కాసేపు ప్రకృతి ఒడిలో పరవశించిపోయారు.ఈ కార్యక్రమంలో అటవీ అధికారులు ఉన్నారు.

## జేఈఈ స్టేట్ రెండవ ర్యాంకర్ కు ఘన సన్మానం...

**జేఈఈ ర్యాంకర్ సింధుజా కు ఘనసన్మానం....**
**ప్రతి విద్యార్థి సింధుజాను స్ఫూర్తిగా తీసుకోవాలి...**
**డిఆర్డిఏ- సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య నల్లబెల్లి జెడ్పిహెచ్ ప్రధానోపాధ్యాయులు రమేష్....**



పర్వతగిరి, జూన్ 7 ( వుదయం ప్రతినిధి):

నల్లబెల్లికి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన సింధుజా జేఈఈ అడ్వాన్స్ లో స్టేట్ సెకండ్ ర్యాంక్, ఆల్ ఇండియా ఎస్సీ కేటగిరీలో 336 ర్యాంకు సాధించడం చాలా గర్వకారణం అని, ప్రతి విద్యార్థి సింధు జాను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నంత చదువుల్లో రాణించాలని డిఆర్డిఏ- సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య నల్లబెల్లి జెడ్పిహెచ్ ప్రధానోపాధ్యాయులు రమేష్ లు అన్నారు. శనివారం మండలంలోని నల్లబెల్లి ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో గోలి సింధు జాను, ఆమె తల్లిదండ్రులు కవిత బాబులను ఉపాధ్యాయులు గ్రామస్తులు పూలమాలలు, శాలువులతో ఘనంగా సన్మానించారు. ముందుగా ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాల ఉపాధ్యాయులు గ్రామైక్య సంఘాల ప్రతినిధుల సమన్వయ సహకారంతో బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో గోలి కొమురయ్య, హెచ్ఎం రమేష్ లు మాట్లాడుతూ పేద కుటుంబానికి చెందిన సింధుజా ఐదవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యనభ్యసించి, జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో స్టేట్ సెకండ్ ర్యాంకు సాధించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ చెంగల్ల శ్రీలత ఉపాధ్యాయులు టి కుమారస్వామి శ్రీనివాస్ వెంకటేష్ పిఎస్ ప్రధానోపాధ్యాయులు కర్ర వివో ఏలు కొండేటి సుమన్, అనిత వినోద్ వివో ప్రతినిధులు అంబాల మానస తక్కలపల్లి వనిత, కరోబార్ సుధాకర్ ఆశ వర్కర్లు పూలమ్మ రజిత పాఠశాల విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగ సందర్భంగా మైనార్టీ సోదరులకు శుభాకాంక్షలు....

**కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్**



కోరుట్ల జూన్ 07 (వుదయం ప్రతినిధి) పవిత్ర బక్రీద్ పండుగ సందర్భంగా కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణ ఈద్గా వద్ద ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులను కలిసి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా తిరుమల గంగాధర్ మాట్లాడుతూ త్యాగానికి సహనానికి ప్రత్యేకగా నిలిచే బక్రీద్ పండుగను శాంతి సామరస్యాలు వెల్లి విరిచేలా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు బక్రీద్ పండుగ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులందరూ బక్రీద్ పండుగను సుఖసంతోషాలతో భక్తిశ్రద్ధలతో ప్రశాంతమైన వాతావరణంలో ప్రతి ఒక్కరు పండుగ జరుపుకోవాలని కోరుకుంటున్నానన్నారు జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా దేవునిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవించాలని ఇస్లాం విశ్వాసానికి త్యాగానికి ప్రత్యేకంగా జరుపుకునే పర్వదినం బక్రీద్ పండుగ అని ఇట్టి బక్రీద్ పండుగ భక్తి విశ్వాసానికి ప్రత్యేక మహమ్మద్ ప్రవక్త బోధించిన సమైక్యతను సోదర భావనని అందరూ అనుసరించాలని ఆకాంక్షిస్తూ అందరిలో స్నేహభావాన్ని కలిగించాలని కోరుకుంటున్నానన్నారు దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లిం సోదర సోదరీమణులందరూ బక్రీద్ పండుగను జరుపుకుంటారని పేదల పట్ల జాలి దయా కరుణ కలిగి ఉండటమే బక్రీద్ పండుగ పర్వదినం ఇచ్చే సందేశం అని ప్రజలందరికీ అల్లాహ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు ఈకార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ తోపాటు ఎంబేరి సత్యనారాయణ చిటిమెల్లి రంజిత్ గుప్తా పసుల కృష్ణప్రసాద్ ఎతిరాజం నర్సయ్య ఏఆర్ అక్బర్ చిట్యాల లక్ష్మీనారాయణ సదుల వెంకటస్వామి రహీం షాహిద్ మొహ్మద్ షేక్ తెద్దు విజయ్ దర్శనాల రాజు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జాబితాపూర్ లో బడిబాట కార్యక్రమం.

**-ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి బంగారు బాట వేయండి**




జగిత్యాల జూన్ 07(వుదయం విలేఖరి):జగిత్యాల రూరల్ మండలంలోని జాబితాపూర్ గ్రామంలో శనివారం రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు జూన్ 6 నుండి 19 నిర్వహించు బడిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్స్ సహకారంతో ఇంటింటికి తిరిగి,కరపత్రాలు అందజేస్తూ ప్రభుత్వ పాఠశాలలో ఉండే సదుపాయాల గురించి తెలియజేశారు.అత్యధిక విద్య అర్హతలు కలిగిన, అత్యంత అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే విద్యా భోదన జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు శేష చలపతి తెలిపారు.గ్రామంలో పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఎం అమరేశ్వరి,బి రాజసాగర్, రాజు,కే శ్రీనివాస్,బి శ్రీనివాస్, అంగన్వాడి టీచర్స్ ఉమారాణి, స్వరూప,కళావతి,జమున తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ ఇంటర్లో వికాస్ విజయదుందుభి



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జూన్07వుదయం ప్రతినిధి): ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం నందు రామచంద్రపురం పట్టణంలోని వికాస్ కళాశాల విద్యార్థులురామచంద్రపురం పట్టణంలోనూ అలాగే రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంకు సాధించి ఉత్తమ ఫలితాలు అందుకున్నారు రాయుడు భార్గవి 470 మార్కులకు గాను 466 మార్కులతో రామచంద్రపురం లో ప్రథమ స్థానం రాష్ట్రస్థాయిలో మూడో స్థానం సాధించింది ఇదే గ్రూపులో కొర్ల విజయహారిక 461 మార్కులు ఇళ్ల దివ్యశ్రీ 460 మార్కులు ఖుషి శుభశ్రీ 460 మార్కులు కుడుపూడి లక్ష్మీ శ్రీ 454 మొండి పావని 454 పెద్దిరెడ్డి పరిమళ 453 మార్కులు బైపీసీ గ్రూపు నందు 440 మార్కులకు గాను లంక హేమ 430 మార్కులుగేసాల సత్య శ్రీజ 415 మార్కులుదొమ్మేటి వీరలక్ష్మి నాలుగవందల మూడు మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ వాసంశెట్టి వెంకటరమణ ప్రిన్సిపల్ లక్ష్మీ ఝాన్సీ భాయి తెలిపారు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందికి కరస్పాండెంట్ వెంకటరమణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## జువ్వాడి నర్సింగరావు రజనీ దంపతుల పెళ్లిరోజు..

**నివేదిత వృద్ధాశ్రమంలో వృద్ధుల సమక్షంలో జువ్వాడి నర్సింగరావు రజనీ దంపతుల పెళ్లిరోజు వేడుకలు జరుపుకున్న కాంగ్రెస్ నేతలు...**



కోరుట్ల జూన్ 07 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు రజని దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఇటిక్యాల గ్రామ శివారులో గల నివేదిత వృద్ధాశ్రమంలో వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి పండ్లు 25 కేజీల బియ్యం నిత్యవసర సరుకులను అందజేశారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న నర్సింగరావు రజనీ దంపతుల పెళ్లిరోజు వేడుకలను వృద్ధాశ్రమంలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ గౌడ్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, మాజీ జడ్పిటిసి సభ్యులు తోట గంగాధర్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ సురేష్ గౌడ్ బీసీ సెల్ మండల అధ్యక్షులు లింబాద్రి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇందిరాల హరీష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బొల్లె నర్సయ్య పడాల లచ్చన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దూడ రంజిత్ రెడ్డి మర్రిపల్లి జనార్ధన్ సరికల్లా నరేష్ ఏనుగు రాకేష్ రెడ్డి ఆర్మూర్ గంగాధర్ ఏలేటి రాజు ముక్కెర రాజేష్ పల్లపు అశోక్ తోట మహేష్ ఎండి ఆదిబ్ తేలు రాజ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు


## మైనార్టీ సోదరులకు బక్రీద్ పండుగ పర్వదిన శుభాకాంక్షలు...

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు**



కోరుట్ల జూన్ 07 (వుదయం ప్రతినిధి) ముస్లింల పవిత్ర పండగ బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు శనివారం కోరుట్ల పట్టణంలోని ముస్లిం ప్రముఖుల ఇళ్లకు వెళ్లి బక్రీద్ పండుగ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఏంఏ నయీమ్ స్వగృహంలో పత్రికల వారితో మాట్లాడుతూ భారతదేశంలో నివసించే పౌరులందరికీ భారత రాజ్యాంగం సమాన హక్కులు కల్పించిందని ప్రజలందరూ కూడా బాధ్యతతో తమ విధులను నిర్వర్తించాలని అన్ని మతాల పట్ల సోదరభావంతో జీవించాలని అన్నారు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఇటీవల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఫోటోలు ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాల్లో పెట్టాలని అడుక్కుంటున్నారని అసభ్య పదజాలంతో మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు భారత ప్రధానమంత్రి రాష్ట్రాల ముఖ్యమంత్రుల చిత్రపటాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో విధిగా ఉంచాలని నిబంధన ఉందని ఈ విషయం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల కల్వకుంట్ల సంజయ్ కి అవగాహన లేకపోవడం దురదృష్టకరమని ఎమ్మెల్యే సంజయ్ కి రాజ్యాంగం మీద కూడా సరైన అవగాహన లేదని ఎమ్మెల్యే విధుల పట్ల కూడా అవగాహన లేదన్నారు ఎమ్మెల్యేగా అన్న మతాలను సమానంగా గౌరవించాల్సిన బాధ్యత ఉండి బక్రీద్ సందర్భంగా ఎక్కడ కనిపించకపోవడం పట్ల జువ్వడి కృష్ణారావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు ఈకార్యక్రమంలో జువ్వడి కృష్ణారావు తో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్ నాయకులు ఎంబేరి నాగభూషణం చిటిమెల్లి రంజిత్ గుప్తా ఎంబేరి సత్యనారాయణ ముల్క ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## త్యాగానికి ప్రతీక బక్రీద్ పర్వదినం బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు టౌన్ జూన్07వుదయం ప్రతినిధి): త్యాగానికి చిహ్నమైన బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరీ సోదరీమణులందరికీ పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. బక్రీద్ పర్వదినం పురస్కరించుకొని తన నివాసంలో ఏర్పాటుచేసి కార్యక్రమంలో ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లింలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగలలో ఈ బక్రీద్ పండుగ ఒకటని అన్నారు. ఈ పండుగ త్యాగానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బక్రీద్ పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## 10న ఇంటర్ ఫస్టియర్ ప్రవేశాలకు కౌన్సిలింగ్

నారాయణఖేడ్, జూన్07వుదయం ప్రతినిధి): నారాయణఖేడ్ లోని ఎస్టీ బాలుర గురుకులంలో ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ, బైపీసీ లో మిగిలిన సీట్ల భర్తీకి కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు గురుకుల కళాశాల ప్రిన్సిపల్ యాదగిరి శనివారం తెలిపారు. విద్యార్థులు ఈనెల 10న నిర్వహించి కౌన్సెలింగ్ కు హాజరు కావాలన్నారు. టెన్త్ మార్కుల మెమో, టీసీ, స్టడీ కండక్ట్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, రెండు సెట్ల జీరాక్సులు, మూడు కలర్ ఫోటోలు తీసుకురావాలని చెప్పారు.

## మంచినీటి ట్యాంకులను పరిశీలించిన కమిషనర్

సంగారెడ్డి, జూన్ 7(ఎ.ఎం.ఎస్): సంగారెడ్డి పట్టణంలోని మంచినీటి ట్యాంకులను కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి శనివారం పరిశీలించారు. ట్యాంకులను రెగ్యులర్ గా శుభ్రం చేయాలని సిబ్బందికి సూచించారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటిని అందించాలని సూచించారు. ఆయన వెంట ఏఈ రఘు, సూపర్వైజర్ గోపాల్ ఉన్నారు.


# సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకల్లో పాల్గొన్న భద్రాద్రి జిల్లా కలెక్టర్..:

**జితేష్ వి. పటేల్**




భద్రాద్రి కొత్తగూడెం జూన్ 7 (వృదయం ప్రతినిధి ) సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పటేల్, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు లతో కలిసి పాల్గొన్న జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ చీఫ్ ప్యాట్రన్ నాగా సీతారాములు విద్యార్థులకు భద్రాద్రి జిల్లా కొత్తగూడెంలో గత 36 రోజులుగా జరుగుతున్న సమ్మర్ క్యాంపు శుక్రవారంతో ముగిసింది. ముగింపు వేడుకల్లో కలెక్టర్ జీవి పాటిల్, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు లతో పాటుగా పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు మాట్లాడుతు ఈ సమ్మర్ క్యాంపులో నిస్వార్థంగా బాస్కెట్ బాల్, హ్యాండ్ బాల్, ఖో–ఖో, వాలీ బాల్, క్రికెట్, కబడ్డీ, యోగా, తదితర అంశాలపై శిక్షణ ఇచ్చిన కోచ్ లకు, ఈ క్యాంపులను ప్రోత్సహించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పటేల్ , ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గతంలో 14 క్యాంపులు ఉండగా ప్రస్తుతం 33 సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేసి విద్యతో పాటుగా క్రీడల్లోనూ విద్యార్థులకు ఆసక్తిని పెంచుతున్నట్లు తెలిపారు. జిల్లాలో క్రీడాకారులకు కొదవలేదని వారిలో నైపుణ్యాన్ని వెలికితీస్తే పతకాల వేటలో దూసుకుపోతారన్నారు. ఈ సమ్మర్ క్యాంపు విజయవంతం అవడానికి కోచ్ లతో పాటు పిల్లల తల్లితండ్రుల పాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో డివై.ఎస్ ఓ పరంధామ రెడ్డి, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు యుగంధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వై వెంకటేశ్వర్లు,చీఫ్ ప్యాట్రన్ సాబీర్ పాషా,కోశాదికారి కాశీ హుస్సేన్ మరియు కోచ్ లు ,తల్లిండ్రులు , పురప్రముఖులు పాల్గొన్నారు..

# విధి నిర్వహణలో ఉన్న మహిళా ఎస్ఐపై దాడి కాంగ్రెస్ నేతల దాడి



ఖమ్మం జూన్07వృదయం ప్రతినిధి): ఖమ్మం జిల్లా కల్లూరులో కాంగ్రెస్ నేతలు రెచ్చిపోయారు. విధి నిర్వహణలో ఉన్న మహిళా ఎస్ఐపై దాడి చేశారు. ఆమె ఛాతీపై చేయి వేసి పక్కకు తోసేశారు. శుక్రవారం రాత్రి తల్లాడకు చెందిన కాంగ్రెస్ నేత రాయల రాము కల్లూరు ఎన్ఎస్పీలోని ఓ హెూటల్‌కు వచ్చాడు. మద్యం మత్తులో ఉన్న రాము.. పరోటా విషయంలో హెూటల్ సిబ్బందితో వాగ్వాదం పెట్టుకున్నాడు. గొడవ ముదరడంతో రాము తన అనుచరులకు సమాచారం ఇచ్చాడు. తల్లాడ నుంచి కల్లూరుకు భారీగా చేరుకుని హల్‌చల్ చేశారు.దీంతో హెూటల్ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలికి చేరుకున్న కల్లూరు ఎస్ఐ హరిత.. పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నించారు. కానీ వారు వినకపోవడంతోపాటు మరింత రెచ్చిపోయారు. కాంగ్రెస్ నేత రాయలు రాము సహా అతని అనుచరులు పోలీసులను దూషిస్తూ మహిళా ఎస్ఐతో వాగ్వాదానికి దిగారు. పరుష పదజాలంతో ఆమెను దూషించారు. దీంతో ఎస్ఐ హరిత.. రాముపై చేయి చేసుకున్నారు. నన్నే కొడతావా అంటూ మహిళ అనికూడా చూడకుండా ఆమె ఛాతీపై చేసివేసి తోసేశాడు. అప్రమత్తమైన పోలీసులు రాముతోపాటు మరో ఐదుగురిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. మొత్తం ఆరుగురిపై కేసు నమోదుచేశారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. అధికారం మదంతో రెచ్చిపోయిన కాంగ్రెస్ నాయకులు మహిళా ఎస్ఐపై దాడిచేయడం పట్ల నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# కోరుట్లలో క్యాంపస్ డ్రైవ్...

కోరుట్ల జూన్ 07 (వృదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల శ్రీఅరుణోదయ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో 09 జూన్ 2025 సోమవారం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు హెచ్డిఎఫ్సి బ్యాంకు యందు ఉ ద్యోగాల కొరకు శ్రీఅరుణోదయ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుంది కావున కోరుట్ల పరిసర ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ సదవకాశాన్ని వృధా చేసుకోకుండా సద్వినియోగం చేసుకోగలరు ఉద్యోగాలు కల్పించడంలో భాగంగా మన శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ ఇప్పటి వరకు 13 క్యాంపస్ డ్రైవులు నిర్వహించడం జరిగింది 09 జూన్ 2025 సోమవారం నిర్వహించే 14వ క్యాంపస్ డ్రైవ్ లో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని శ్రీఅరుణోదయ డిగ్రీ కళాశాల యాజమాన్యం నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాల కల్పనలో ధ్యేయంగా ప్రతి రెండు నెలలకు ఒకసారి బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగాల కొరకు క్యాంపస్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం జరిగింది అదే విధంగా ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులందరూ సద్వినియోగం చేసుకోవాలని శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల యాజమాన్యం విన్నవించుకుంటున్నారు విద్యా అర్హతలు: గ్రాడ్యుయేషన్ 30 సంవత్సరాలు వయసు మించకూడదు డాక్యుమెంట్ వెరిఫికేషన్ ఎస్ఎస్సి ఇంటర్ డిగ్రీ కి సంబంధించిన సర్టిఫికెట్లు ఆధార్ కార్డు మీ యొక్క రెస్యూమ్ తీసుకొని ఇంటర్వ్యూకి రాగలరు మీకు సహాయం కొరకు ఈ కింది నెంబర్లను సంప్రదించండి 8106764653 నెంబర్ కి ఫోన్ చేసి మీ పేరు రిజిస్టర్ చేసుకొగలరు లేదా నేరుగా కళాశాలలో జరిగే ఇంటర్వ్యూ రోజు మీ పేరు రిజిస్టర్ చేసుకొగలరనీ కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్ 9440068131, ప్రిన్సిపాల్ నవీన్ కుమార్ 9700899111, ఆఫీస్

# ఎన్ఎంసి లో ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు...



కుత్బుల్లాపూర్, జూన్ 7,(వృదయం ప్రతినిధి), నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి మండల్ ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాయినగర్ ఈద్గా ప్రార్థన స్థలంలో కార్పొరేషన్ లోని ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు చేసి బక్రీద్ పండుగను భక్తి శ్రద్దాలతో ఘనంగా జరుపుకున్నారు. బక్రీద్ పండుగ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ పెద్దలు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ త్యాగం, ప్రేమ, సమానత్వానికి ప్రతీక బక్రీద్ అని ఈ బక్రీద్ పర్వదినాన ముస్లిం సోదరులు మేకలు, గొర్రెలను ఆ అల్లాకు బలిచ్చి అందులో ఒక భాగాన్ని పేదలకు, మరో భాగాన్ని బంధుమిత్రులకు, మూడవ భాగాన్ని కుటుంబ సభ్యులకు పంచుతూ త్యాగం, సమానత్వానికి, ప్రేమకు ప్రతీకగా బక్రీద్ పండుగ నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బాచుపల్లి మండల్ ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ సయ్యద్ సలీం, అధ్యక్షులు సయ్యద్ ఖలీల్ హుల్లా, వైస్ ప్రెసిడెంట్ శంషొద్దీన్, జనరల్ సెక్రటరీ ఎం ఏ నభీ, సయ్యద్ షకీల్, ఎండీ జహంగీర్, ఎండీ సలీం, అక్బర్, జుబేర్, ఫెరోజ్, వాజీద్, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా బక్రీద్

**-భక్తి పారవశ్యంతో పులకరించిన ఈద్గాలు**

**-ఈద్-ఉల్- అజ్హా ప్రత్యేక నమాజును గావించిన ముస్లింలు**

**-ఈద్గా వద్ద ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ కే.రాజేష్ రెడ్డి**





నాగర్ కర్నూల్ జూన్ 07 (వృదయం ప్రతినిధి )ముస్లింలు త్యాగానికి ప్రతీకగా భావించే బక్రీద్ పండుగను శనివారం భక్తిశ్రద్ధల మధ్య ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డు లోని ఈద్గా వద్ద ముస్లింలు బక్రీద్ సందర్భంగా ఈద్ ఉల్ అజ్హా ప్రత్యేక నమాజును గావించారు. ఈ సందర్భంగా జామియా జామియా అరబిక్ యూనివర్సిటీ మౌలానా అలీం హాఫీజ్ మహమ్మద్ షాకీర్ సిద్ధిఖీ బక్రీద్ పండుగ ప్రాముఖ్యతను తెలుపుతూ ఇబ్రహీం అలైహి సలాం అల్లా ఆజ్ఞతో త్యాగనిరతిని చాటుకున్నా ఘటనను కళ్ళకు కట్టినట్లు వివరించారు. ఇస్లాం ధర్మం త్యాగాలకు ప్రతీక అని ఆయన వివరించారు. ప్రతి ముస్లిం ఖురాన్ ను అనుసరిస్తూ మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో పయనించాలని సూచించారు. సమాజంలో సమానత్వం చూపే ధర్మం ఇస్లాం ధర్మం అని ఆయన అభివర్ణించారు. ముస్లింలు నిష్టతో ఫర్జ్ లను పాటిస్తూ దేవుడు చూపిన మార్గాన్ని అనుసరిస్తూ కుర్బానీ ఇవ్వాలని సూచించారు. అనంతరం హాఫీజ్ మహమ్మద్ మెహబూబ్ అలీ ఆధ్యాత్మిక ప్రసంగం చేస్తూ బక్రీద్ పండుగ లో అనుసరించాల్సిన నియమాలను నిష్టతో చేయాలని సూచించారు. ఇస్లాం ధర్మంలో ఎలాంటి విషయాలు తెలుసుకోవాలన్న ఆలిం లు హాఫీజ్ లు మత గురువులను నేరుగా ఆశ్రయించాలని మీ అనుమానాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఇస్లాం ధర్మం పట్ల అవగాహన లేని వారిని ఆశ్రయించి తప్పుడు మార్గాలను ఎంచుకోవద్దని సూచించారు. అనంతరం హాఫీజ్ మహమ్మద్ నూరుల్ హక్ ఈద్ ఉల్ అజ్హా ప్రత్యేక నమాజును చదివించి ఖుద్బ అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వక్ఫ్ కాంప్లెక్స్ భవన నిర్మాణ కమిటీ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్ ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతూ ఈద్గా వద్ద ముస్లింలకు శుభాకాంక్షలు తెలపడానికి వచ్చిన వివిధ రాజకీయ పార్టీల నాయకులకు ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల్ల రాజేష్ రెడ్డి ఇతర ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారని పంపిన సందేశం ప్రకారం ఎమ్మెల్సీ కూచకుల్లా దామోదర్ రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ నాగం జనార్దన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఇచ్చిన సందేశాన్ని ముస్లింలకు శు భాకాంక్షలు తెలుపుతూ వివరించారు. ఈద్గా వద్ద మున్సిపాలిటీ నిధుల నుంచి ఏర్పాటుచేసిన పెండల్స్, పారిశుద్ధ్యం పనులు తాగునీటి సౌకర్యం మైక్ సెట్ సౌకర్యం కల్పించిన మున్సిపల్ కమిషనర్ ఇతర అధికారులు పారిశుధ్య సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసిన పోలీసు శాఖ కు ముస్లింల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముస్లింలు భారీ సంఖ్యలో బక్రీద్ పండుగ నమాజ్ కోసం తరలివచ్చారు. అనంతరం ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుంటూ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ఖబ్రస్తాన్ లో తమ కుటుంబ సభ్యుల సమాధుల వద్దకు చేరుకుని గులాబీ పువ్వులు సమర్పించి ప్రత్యేక ఫాతిహాలు సమర్పించుకున్నారు. సమాధి అయినవారి మాగ్ఫిరత్ కోసం ప్రార్థించారు.

# ఆపరేషన్ సిందూర్ సైనికుడికి సన్మానం

**మజీద్ కమిటీ, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘన సన్మానం**



నాగర్ కర్నూల్ జూన్ 07 (వృదయం ప్రతినిధి)జిల్లా లోని నాగర్ కర్నూల్ మండల పరిధిలోని తూడుకుర్తి గ్రామానికి చెందిన సైనికుడు ముజీబ్ ఉర్ రెహమాన్ కు ఘన సన్మానం జరిగింది. ఆపరేషన్ సింధూర్ లో భాగంగా విధులు నిర్వహించి ఇటీవల బక్రీద్ పండుగ కోసం సెలవు పై స్వగ్రామానికి వచ్చిన ఆయనను మస్జిద్ కమిటీ, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శనివారం బక్రీద్ పండుగను పురస్కరించుకొని ఈద్గాలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమం మస్జిద్ కమిటీతో పాటు గ్రామ మాజీ ఉప సర్పంచ్ కర్ణాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం చేపట్టినట్లు మస్జిద్ కమిటీ బాధ్యులు మహమ్మద్ ఖాజా తెలిపారు. ఈ సందర్భంగా దేశం కోసం నిబద్ధతతో శత్రువు దేశంపై పోరాడి విజయం సాధించి స్వగ్రామానికి ఆపరేషన్ సింధూర్ లో భాగస్వామి అయిన సైనికుడు ముజీబ్ ఉర్ రెహమాన్ రావడం మాకు ఎంతో గర్వంగా ఉందని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సంఘాల పెద్దలు, మజీద్ కమిటీ పెద్దలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలకు 4,00,000 విరాళం



మధిర జూన్ 7(వృదయం ప్రతినిధి)మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఆదివారం జరగనున్న గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలకు 4,00,000 (నాలుగు లక్షల రూపాయలు) ఖమ్మం పటానికి చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి కురివెళ్ల ప్రవీణ్ కుమార్,శ్రీ సాయి పసురా ప్రాజెక్ట్స్ వారు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలకు పిఆర్టియు జిల్లా బాధ్యులు ఆర్.బ్రహ్మ రెడ్డి చొరవతో వారి మిత్రులు భారీ విరాళం ప్రకటించిన ప్రవీణ్ కుమార్ కు, పసురా ప్రాజెక్ట్స్ వారికి కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# కల్లెడ గ్రామంలో బక్రీద్ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన.... డాక్టర్ ఎండి యాకూబ్ అలీ జ్ఞాపకార్థంగా వారి కుమారులు...




పర్వతగిరి, జూన్ 7 జూన్07వృదయం ప్రతినిధి): మండలంలోని కల్లెడ గ్రామంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని డాక్టర్ ఎండి యాకూబ్ అలీ జ్ఞాపకార్థంగా వారి కుమారులు బక్రీద్ సందర్భంగా ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం రంజాన్ బక్రీద్ పండుగల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం 1000 నుండి 1500 మందికి నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందిని వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వార్థం, అసూయ, రాగద్వేషాలను విడిచిపెట్టి మానవుల్లో త్యాగాన్ని వ్యాపింపచేయడమే బక్రీద్ పండుగ ముఖ్య ఉద్దేశమని అన్నారు. కులమతాలకు ఆతీతంగా గ్రామస్తులందరూ పాల్గొని బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసి మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండీ. యూనస్ అలీ,మాషూక్ అలీ,వాహెద్ అలీ,ముస్తఫా అలీ, జియా అలీ,జావేద్ అలీ,కుమార్తెలు అల్లుళ్లు మరియు మాజీ సర్పంచ్ చిన్నపాక శ్రీనివాస్, ముదిరాజ్ మండల యూత్ నాయకులు పిట్టల రాజు, చినురి అశోక్ ,దొమ్మడి వెంకన్న, నక్క రాములు, దాసరి రాములు, దాసరి యాకయ్య, తక్కెలపల్లి శ్రీనివాస్, రాపాక యాకయ్య, బుర్కి దయాకర్, దాసరి రాజు, వెంకన్న, యాకాంబరం, పసుల శ్రీనివాస్, నాగుల బాబు, బొట్ల భాస్కర్, చీదురు తిరుపతి, చిదురు మల్లేశం లతో పాటు గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నూతన వివాహ మహెూత్సవంలో దివ్య - గణేష్ వధూవరులను ఆశీర్వధించిన వర్ధణపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్.....



పర్వతగిరి, జూన్ 7 ( వృదయం ప్రతినిధి): పర్వతగిరి మండల్ కేంద్రంలో ని కీ"శే బోట్ల బాల కుమారస్వామి స్వరూప పుత్రిక దివ్య వెడ్స్ గణేష్ వివాహ మహెూత్సవం నెక్కొంద సుమంగళి ఫంక్షన్ హాల్ లో వర్ధన్నపేటమాజీ ఎమ్మెల్యే ఆరు రమేష్ కి హాజరై ఆశీర్వధించారు. వీరితో వరంగల్ జిల్లా మాజీ రైతు బంధు సభ్యులు చింతపట్ల సోమేశ్వర్ రావు, బీజేపీ జిల్లా ఉప అధ్యక్షులు పట్టపురం ఏకాంతం గౌడ్, టిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులురంగుకుమార్,మాజీ సోషలమీడియా కన్వీనర్ బోట్ల మధు, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు జిల్లా శ్రీనివాస్ సింగర్ సింగారపు రమేష్, బోట్ల వెంకన్న,గ్రామ ప్రధాన కార్యదర్శి బోట్ల శ్రీకాంత్ బిఆర్ఎస్ మండల్ యూత్ నాయకులు చిన్నపెల్లి అజయ్, బోట్ల రఘు, ప్రశాంత్, రోహిత్. నిశాంత్ రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# చిన్నారి వస్త్రాలంకరణకు హాజరైన మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్.



ఖానాపురం జూన్07వృదయం ప్రతినిధి): మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మర్రి శ్రావణ్ వాణి దంపతుల కుమార్తె వస్త్రా అలంకరణకు మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ జెడ్పిటిసి బత్తిని స్వప్నశ్రీనివాస్ గౌడ్ హాజరై చిన్నారిపై పుష్ప అక్షింతలు వేసి చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మర్రి కవితారామస్వామి, పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడు దాసరి రమేష్, గ్రామస్తులు ఎడ్ల కాంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జన్నారంలో ఘనంగా బక్రీద్ వేడుకలు



జన్నారం, జూన్ 7(వృదయం విలేకరి) జన్నారం మండలం తో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో ముస్లిం సోదరులు బక్రీద్ ను భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు. శనివారం రోజున బక్రీద్ పండుగను పురస్కరించుకొని మండలంలోని పోన్కల్, జన్నారం, కవ్వాల్, తదితర గ్రామాలలో వారు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పోన్కల్ గ్రామ శివారులో ఉ న్న ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగని ముస్లిం పెద్దలు అన్నారు. జన్నారం ఎస్సై జి. అనూష ముస్లిం సోదరులకు బక్రీద్ శు భాకాంక్షలు తెలిపారు.

# భట్టి విక్రమార్క కృషితో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



మధిర జూన్ 7(వుదయం ప్రతినిధి)

మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు వివిధ వైద్యశాలలలో చికిత్స చేయించుకుని ఆర్థిక స్తోమత రిత్యా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క సిఫార్సుతో మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు, మధిర,అలీ నగరం, ఖమ్మంపాడు, కృష్ణాపురం, మహాదేవపురం, సిరిపురం, సిద్దినేని గూడెం, గ్రామాలకు చెందిన 20 మంది లబ్ధిదారులకు 8,49,000 రూపాయల విలువ గల చెక్కులను శనివారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, ముప్పా వెంకయ్య బాబు,అనుమోలు కృష్ణారావు, నిడమనూరి వంశీకృష్ణ, సంపసాల రామకృష్ణ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు షేక్ బాజీ పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు మాగం ప్రసాద్, బండారు నరసింహారావు, కోట దేవిడ్, తుమ్మల శ్రీనివాస్, కర్నాటి శీను, దూదేకుల జానీ మొదలగువారు పాల్గొన్నారు

# దమ్మన్నపేట గ్రామంలో లబ్ధిదారులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ముగ్గులు పోసిన...



పర్వతగిరి, జూన్07(వుదయం ప్రతినిధి): వర్ధన్నపేట మండలంలోని , దమ్మన్నపేట గ్రామములో శనివారం ఇందిరమ్మ ఇండ్ల పథకం లో భాగంగా మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ముగ్గులు పోసే కార్యక్రమంలో వర్ధన్నపేట ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య & మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యం% డ% బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆబిడి రాజ్ రెడ్డి లు పాల్గొని విలేఖర్లతో మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, పేదల పెన్నిధి , బలహీనవర్గాల ఆశాజ్యోతి వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్.నాగరాజు ఆదేశాల మేరకు పాల్గొని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ముగ్గులు పోసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ముగ్గులు పోసే కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించి ముగ్గులు పోస్తున్నాం ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పోషాలవెంకన్నగౌడ్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాగిడి శశిధర్ రెడ్డి,బక్కతట్ల లింగా రాజు,దుబ్బ ఎల్లయ్య,నూనె పద్మ,పోషంపెల్లి పూల,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్ల కొమురయ్య,టెంపుల్ డైరెక్టర్ నూతనగంటి రాజు,దొమ్మటి రాము గౌడ్,మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగిందన్నారు.

# కొమ్మురయ్యకు నివాళులర్పించినా కాంగ్రెస్ పార్టీ నాయకులు



రాయపర్తి జూన్ 7( వుదయం ప్రతినిధి ): మండలం సన్నూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాపాక కొమ్మురయ్య అనారోగ్యంతో మరణించగా,వారి పార్థివ దేహానికి పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు బ్లాక్ అధ్యక్షులు జాటోత్ ఆమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించి,ప్రగాఢ సానుభూతి తెలిపి,కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, మండల నాయకులు రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఆకుల సురేందర్రావు, విక్రం రెడ్డి, చిన్న పాక ఎల్లయ్య, సుదర్శన్ రెడ్డి, రామ్ రెడ్డి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలు భౌతిక క్షాయానికి పూలమాల వేసిన బిఆర్ ఎస్ నేతలు



రాయపర్తి జూన్ 7 (వుదయం ప్రతినిధి): మండలం ఊకల్ గ్రామంలో శ్రీరాముల మురళి మనోహర్ తల్లి శ్రీరాముల పిచ్చమ్మ ఈ రోజు అనారోగ్యంతో మృతిచెందగా వారి భౌతిక కాయానికి పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మాజీ ఎంపీపీ అనిమి రెడ్డి, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలోమాజీ ఎంపీపీ నాగపూరి రాంబాబు , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,పార్టీ నాయకులు సదా శ్రీనివాస్, పోలేపక బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి తిరుగుతూ ప్రవేశాలపై అవగాహన

జనగామ, జూన్07(వుదయం ప్రతినిధి): ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా రెండో రోజు జనగామ జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ఉపాధ్యాయులు శనివారం ఇంటింటికీ తిరుగుతూ బడిబాటపై అవగాహన కల్పిస్తున్నారు. పిల్లలను గుర్తించి ప్రభుత్వ బడుల్లో చేరేలా తల్లిదండ్రులకు సూచనలు ఇస్తున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎండబట్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రుద్రారంలో దుకాణ సముదాయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

పటాన్‌చెరు, జూన్07(వుదయం ప్రతినిధి): పటాన్చెరు మండల పరిధిలోని రుద్రారం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆవరణలో రూ. 40 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన దుకాణ సముదాయాన్ని శనివారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. పిఎసిఎస్ చైర్మన్ పాండు, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు హరిప్రసాద్ రెడ్డి, రాజు, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నిజాంపేట్ నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక...

కుత్బుల్లాపూర్, జూన్ 7,(వుదయం ప్రతినిధి),నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని భారతీయ జనతా పార్టీ నిజాంపేట శాఖ అధ్యక్షుడిగా రెండవసారి బాధితుల స్వీకరించిన అధ్యక్షులు బిక్షపతి యాదవ్ మేడ్చల్ అర్బన్ జిల్లా ఇన్చార్జి అధ్యక్షులు డాక్టర్ మల్లారెడ్డి సూచనల మేరకు నిజాంపేట శాఖకు సంబంధించిన ఆఫీస్ బేరలను ప్రకటించారు. ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణలో భారతీయ జనతా పార్టీ రోజురోజుకు బలాన్ని పుంజుకుంటుందని రాబోయే రోజుల్లో పార్టీని బూతు స్థాయి నుండి సంస్థగతంగా అభివృద్ధి చేయడానికి రానున్న రోజుల్లో జిహెచ్ఎంసి ఎలక్షన్స్ గాని మున్సిపల్ కార్పొరేషన్ ఎలక్షన్ లో గాని సత్తాను చాటడానికి పార్టీ కోసం సమయం ఇచ్చి పార్టీ కోసం పనిచేసేవారిని భారతీయ జనతా పార్టీలో ఎప్పటికీ పెద్దపీట వేస్తారని పార్టీ పదవులు ఉన్నా లేకున్నా ఏమి ఆశించకుండా పనిచేసే కార్యకర్తలు ఉన్న ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని అలాంటి వారిని భారతీయ జనతా పార్టీ ఎప్పుడు గుర్తిస్తారని అందరూ కలిసికట్టుగా పనిచేసి రాబోయే రోజులలో భారతీయ జనతా పార్టీ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో కాషాయ జెండా ఎగరేసే విధంగా కలిసికట్టుగా పనిచేయాలని నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు దేవేందర్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్, సచిన్ జనరల్ సెక్రెటరీ, శ్రీనివాస్ పోలిశెట్టి జనరల్ సెక్రెటరీ, సురేష్ సెక్రెటరీ, కౌశిక్ నాయుడు సెక్రెటరీ సతీష్ కృష్ణ సెక్రెటరీ పాండు ఎగ్జిక్యూటివ్ మెంబర్, గాజుల సుజాత ఎగ్జిక్యూటివ్ మెంబర్, నరసింహారెడ్డి ఎగ్జిక్యూటివ్ మెంబర్, వెంకటేష్ పొట్లకాయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు, నరేష్ గుప్తా ట్రేడ్ సెల్ కన్వీనర్, జోసఫ్ మైనార్టీ మోర్చా ప్రెసిడెంట్,అప్పారావు ఇంటర్నేషనల్ సెల్, సంతోష్ స్పోక్స్ పర్సన్, ప్రసాద్ కూన సోషల్ మీడియా కన్వీనర్ గా ప్రకటించారు.

# కొంకపాక గ్రామంలో ముదిరాజ్ కులస్థుల ఆరాధ్యదైవం పెద్దమ్మ తల్లి "గుడి "భూమి పూజ చేసిన....



తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఎన్నారై కన్వీనర్ శానబోయిన రాజకుమార్ ముదిరాజ్... పర్వతగిరి,జూన్07(వుదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలం కొంకపాక గ్రామంలోతెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఎన్నారై కన్వీనర్ శానబోయిన రాజకుమార్ ముదిరాజ్ ముదిరాజ్ కులస్థుల ఆరాధ్యదైవం పెద్దమ్మ తల్లి "గుడి ""భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఎన్నారై కన్వీనర్ శానబోయిన రాజకుమార్ ముదిరాజ్ భూమి పూజలో పాలుగోన్నారు.ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి ముదిరాజ్ , వరంగల్ జిల్లా మత్స్యశాఖ అధ్యక్షులు చొప్పరి సోమన్న ముదిరాజ్ జిల్లా డైరెక్టర్ అల్లాడి నరసయ్య ముదిరాజ్ , కొంకపాక ముదిరాజ్ బంధువుల ఆహ్వానం మేరకు హాజరై పెద్దమ్మ తల్లి గుడి భూమిపూజకుముఖ్యఅతిథిగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందిఈ కార్యక్రమంలో పర్వతగిరి మండలం ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు రావుల రాజు ముదిరాజ్,మండల యువత అధ్యక్షుడు పిట్టల రాజు ముదిరాజ్, పర్వతగిరి టౌన్ అధ్యక్షుడు నిరటి వెంకన్న ముదిరాజ్, మండల ఉపాధ్యక్షులు అల్లాడి ఎల్ల స్వామి,మండల కార్యదర్శి గుర్రం యాదగిరి ,యువత ఉపాధ్యక్షులు దండు అశోక్ ముదిరాజ్,కొంకపాక ముదిరాజ్ సంఘం పెద్ద మనుషులు అల్లాడి యాదగిరి,కొండసమ్మయ్య,అధ్యక్షుడు బండారి దేవేందర్ ముదిరాజ్,దండు శ్రీనివాస్ తదితరులు పాలుగోన్నారు.

# ధాన్యం కొనుగోలు చివరి దశకు చేరాయి.

**నేటి వరకు సొసైటీ ద్వారా 2 లక్షల 73 వేల బస్తాలు కొనుగోలు.**

**సొసైటీ పర్సన్ ఇన్చార్జి చైర్మన్ రామస్వామినాయక్.**



ఖానాపురం జూన్07(వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని ఏడు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని నేటి వరకు రెండు లక్షల 73 వేల దాన్యం బస్తాలను ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేసినట్లు సొసైటీ పర్సన్ ఇన్చార్జి చైర్మన్ గూగులోతు రామస్వామినాయక్ మండల ప్రజలకు రైతులకు తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ పర్సన్ ఇన్చార్జి చైర్మన్ మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని ఏడు ధాన్యం కొనుగోలు కేంద్రాలు మండల హెడ్ కోటర్, మనుబోతులగడ్డ, బండమీదిమామిడితండా, అశోక్ నగర్, బుధరావుపేట, ధర్మరావుపేట, మంగళవారిపేట, గ్రామాలలోని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోని నేటి వరకు 73వేల ధాన్యం బస్తాలను కొనుగోలు చేసినట్లు తెలుపుతూ ఏడు కొనుగోలు కేంద్రాల్లోని ఐదు కొనుగోలు కేంద్రాలలోని ధాన్యంను పూర్తిస్థాయిలో కొనుగోలు చేసినట్లు తెలుపుతూ, మిగతా రెండు సెంటర్లు మండల హెడ్ కోటర్, మనుబోతుగడ్డ సెంటర్లు మినహా మిగతా 5 సెంటర్ల ధాన్యం కొనుగోలు పూర్తి అయినట్లు పర్సన్ ఇన్చార్జి చైర్మన్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి రైతుల ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేసిన సొసైటీ సీఈవో ఎల్లబోయిన ఆంజనేయులుకు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు సొసైటీ పర్సన్ ఇన్చార్జి చైర్మన్ తెలిపారు.

# మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు కు ఘన స్వాగతం పలికిన...

**- వాషింగ్టన్ తెలుగు అసోసియేషన్..**



పర్వతగిరి, జూన్07(వుదయం ప్రతినిధి):

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం పత్రిక ప్రతినిధులకు ప్రకట ద్వారా మాజీ మంత్రివర్యులు దయాకర్ రావు ప్రకటన ద్వారా తెలిపారు.అమెరికా పర్యటనలో భాగంగా సియాటిల్‌లోని డబ్లుఏటిఏ మరియు డబ్ల్యూఏటిజి రెండు తెలంగాణా సంస్థలు మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు లకు తెలంగాణ బిఆర్ఎస్ ప్రతినిధులకు సియాటిల్, వాషింగ్టన్‌కు ఘన స్వాగతం పలుకగా ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావుమాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రముఉద్యమంనుండిపుట్టిందితెలంగాణ రాష్ట్రానికి మొట్ట మొదటి ముఖ్య మంత్రి ఉద్యమ నాయకుడు కేసీఆర్ కావటం మన అదృష్టం,ఇప్పటి వరకు నాకు నచ్చిన నాయకులు ఇద్దరే ఇద్దరు ఒకరు మంచి విజన్ ఉన్న నాయకుడు ఎన్టీఆర్, ఇంకొకరు కేసీఆర్ అన్నారు.కేసీఆర్ కూడా మంచి విజన్ తోని రాష్ట్రాన్ని ఒక్క అభివృద్ధి పథం లోకి తీసుకోచ్చిండు.,కేసీఆర్ మంచి ఆలోచన తోని మంచి అభివృద్ధి పథకాలు తీసుకొచ్చిండు,ఇక్కడ ఉన్న ఎన్ఆర్ఐ లు అందరు ఒక కమిట్మెంట్ ప్రకారం కలిసి పనిచేసుకోవాలి మన తెలంగాణ నుండి ఎవరు వచ్చిన వారికీ తగిన సౌకర్యాలు కలిపించి యూనిట్ గా కలిసి పనిచేసుకోవాలి అని పిలుపు ఇచ్చారు. స్వాగతం పలికిన వారిలో వంశీ రెడ్డి గారు, రాజేష్, సందీప్ భూషణం, గణేష్ వీరమనేని, మాణిక్యం టి మరియు ప్రదీప్ ఉన్నారు.

# ముస్లింలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఆగ్రో చైర్మన్

బాన్సువాడ, జూన్07(వుదయం ప్రతినిధి): బక్రీద్ పండగ సందర్భంగా బాన్సువాడ పట్టణ ఈద్గా వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాల్ రాజ్ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగం గంగాధర్, ఖాలేఖ్, అంజిరెడ్డి, ఎజాజ్, రోహిత్, యండి. దావూద్, నర్సన్న చారి, తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండగ బందోబస్తు పరిశీలన

నిజామాబాద్, జూన్ 7(ఎ.ఎం.ఎస్): బక్రీద్ పండుగ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ సాయి చైతన్య, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని ఈద్గాలు, మసీదుల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటులను క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ప్రధానంగా నిజామాబాదు లోని శాంతి నగర్ ఈద్గా మరియు బోధన్ లోని నర్సి రోడ్డు ఈద్గాలు పర్యవేక్షించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు రాకుండా పోలీస్ అధికారులకు ఆయన సూచనలు చేశారు.

# కందుకూరు మర్లపాడు మార్గం మధ్యలో రోడ్డు ప్రమాదం



నత్తుపల్లి జూన్ 7 (వుదయం ప్రతినిధి)ఖమ్మం జిల్లావేంసూరు మండలం కందుకూరు మర్లపాడు మార్గం మధ్యలో రోడ్డు ప్రమాదం ద్విచక్ర వాహనం కోళ్ల వ్యాన్ ఢీ...ఒకరు మృతి మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

ద్విచక్ర వాహనం పై ప్రయాణిస్తున్న మల్లెపూల సాత్విక్ (22) మృతి, సురటి జగదీష్,విస్సంపల్లి జస్వంత్ కు తీవ్ర గాయాలు జగదీష్ పరిస్థితి విషమం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు .

# ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు.



ఖానాపురం జూన్07(వుదయం ప్రతినిధి): బక్రీద్ పండుగను పురస్కరించుకొని మండలంలోని బుధరావుపేట గ్రామంలోని గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్.కె యాకూబ్ పాషా ఆధ్వర్యంలో బక్రీద్ వేడుకలను బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. బక్రీద్ పండుగ వేడుకలో సొసైటీ పర్సన్ ఇంచార్జ్ చైర్మన్ గూగులోతు రామస్వామినాయక్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య, మాజీ సర్పంచ్ కాసా ప్రవీణ్ కుమార్, గ్రామ పార్టీ మాజీ అధ్యక్షుడు నెలమర్రి నాగరాజు, నాయకులు షేక్ మౌలానా, మల్యాల మధుకర్రావు, ఆకుల లక్ష్మణ్, ఎస్ కే ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ.



పరకాల జూన్ 7 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణానికి చెందిన గౌడుగు నాగరాజ్ – భార్గవి గార్ల కూతురు చి,, లాస్య కు నూతన వస్త్ర పుష్పాలంకరణ మహోత్సవ కార్యక్రమం పరకాల పట్టణంలోని ఎఫ్ జి ఫంక్షన్ హాల్ లో జరగగా ఈ కార్యక్రమంలో పాల్గొని చిన్నారి లాస్య ను ఆశీర్వదించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీ సోదా రామకృష్ణ , సమన్వయ కమిటీ సభ్యులు బండి సదానందం గౌడ్, మార్క రఘుపతి గౌడ్, ఏకు రాజు, బండి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి సత్కారం




మధిర, జూన్ 7 (వుదయం ప్రతినిధి)

మధిర పట్టణానికి చెందిన కొత్తూరు జగన్,సంధ్యల కుమారుడు సాయి వరుణ్ తేజ్ జేఈఈ మెయిన్స్ ఆల్ ఇండియా 320 ర్యాంక్ సాధించిన సందర్భంగా శనివారం మధిర పట్టణంలోని అభిరామ్ టవర్స్ నందు మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు పట్టణానికి చెందిన ప్రముఖుల సమక్షంలో విద్యార్థిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇప్పటివరకు కష్టపడి ర్యాంకులు సాధించిన విధంగానే రానున్న కాలంలో ఇంకా ఎక్కువ కష్టపడి చదివి తల్లిదండ్రులకు గ్రామానికి పేరు తీసుకురావాలని విద్యార్థిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మధిర సేవా సమితి అధ్యక్షులు పల్ల పోతు ప్రసాదరావు, వనమా వేణుగోపాలరావు(సూరి ఖమ్మం జిల్లా ఆర్య సంఘం మాజి అధ్యక్షులు), కురువెళ్ళ కృష్ణ (వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు), సేవాసమితి కోశాధికారి లింగంపల్లి అప్పారావు, వంగవేటి రాజశేఖర్, సామినేని రామనాథం,నేరెళ్ల శ్రీనివాసరావు, కుంచం కృష్ణారావు (ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు),చల్లా సత్యనారాయణ, మాచర్ల శ్రీనివాసరావు, బాణాల శంకరాచారి, పబ్బతి రమేష్, జల్లా రాధాకృష్ణమూర్తి, వేముల నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

రాయపర్తి జూన్ 7 (వుదయం ప్రతినిధి): రాయపర్తి నూతనంగా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రాజేందర్ ను మైలారం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర శ్రీధర్ బచ్చలి యాకయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై రాజేందర్ మాట్లాడుతూ శాంతి భద్రత కల్పించడంలో కృషి చేస్తూ మండలంలోని ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారులు అందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు.

# బిజినెస్



# ఇక పోస్టల్ పిన్‌కోడ్‌కు స్వస్తి..

డిజిపిన్ అనేది ఐఐటీ హైదరాబాద్, ఇస్రో సహకారంతో పోస్టల్ శాఖ అభివృద్ధి చేసిన కొత్త డిజిటల్ అడ్రస్ సిస్టమ్. ఈ వ్యవస్థ ఉద్దేశ్యం భారతదేశంలోని ఏ ప్రదేశానికైనా లేదా ప్రదేశానికైనా ఖచ్చితమైన డిజిటల్ గుర్తింపు లేదా ఐడిని అందించడం. పోస్టల్ పిన్‌కోడ్‌లో కీలక మార్పులు జరగనుంది. మీరు చివర్లో మీ చిరునామా ఇచ్చినప్పుడు పిన్ కోడ్ వల్ల ఉపయోగం ఏమిటో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? పిన్ కోడ్ అనేది భారతదేశంలోని ఒక ప్రాంతాన్ని లేదా ప్రదేశాన్ని గుర్తించడానికి పోస్టల్ డిపార్ట్‌మెంట్ ఇచ్చిన 6 అంకెల సంఖ్య. ఇది ఏ కొరియర్ వ్యక్తిని మీ చిరునామాకు ఖచ్చితంగా మళ్లించదు. దీన్ని దృష్టిలో ఉంచుకుని, భారత పోస్టల్ డిపార్ట్‌మెంట్ ఒక కొత్త అడ్రస్సింగ్ సిస్టమ్‌ను విడుదల చేసింది. దీనికి డిజిపిన్ అని పేరు పెట్టారు. దీని ఉద్దేశ్యం దేశంలోని ఏ మూల ఖచ్చితమైన చిరునామాను డిజిటల్ రూపంలో అందించడం. ఈ కొత్త వ్యవస్థ అంటే ఏమిటి? డిజిపిన్ అనేది ఐఐటీ హైదరాబాద్, ఇస్రో సహకారంతో పోస్టల్ శాఖ అభివృద్ధి చేసిన కొత్త డిజిటల్ అడ్రస్ సిస్టమ్. ఈ వ్యవస్థ ఉద్దేశ్యం భారతదేశంలోని ఏ ప్రదేశానికైనా లేదా ప్రదేశానికైనా ఖచ్చితమైన డిజిటల్ గుర్తింపు లేదా ఐడిని అందించడం. ఇది భారత దేశాన్ని సుమారు 4ఎ ఇ 4ఎ గ్రిడ్స్ (ఇండ్లు, కార్యాలయాలు, సంస్థలు మొదలైనవాటి)గా విభజిస్తుంది. ఈ ఐడి 10-అక్షరాల కోడ్ డిజిపిన్ (ఐ×+ఖూ×చీ- ఐఅస్త్రఱ-ఖశ్రీ్రాశీఖ్రీ ×అనవఞ చీబఎఎవతీ) అంటారు. ఈ కోడ్ ఏదైనా ప్రదేశం అక్షాంశం, రేఖాంశంపై ఆధారపడి ఉంటుంది. ఈ వ్యవస్థ సహాయంతో ఏదైనా వీధి లేదా గ్రామం ఖచ్చితమైన చిరునామాను సులభంగా కనుగొనవచ్చు. ఇప్పుడు ఏ కొరియర్ లేదా ఏ వ్యక్తికి మీ చిరునామాను చేరుకోవడంలో ఎటువంటి సమస్య ఉండదు. డిజిపిన్, పిన్‌కోడ్ రెండూ చిరునామాలను గుర్తించడానికి ఉపయోగించినప్పటికీ, వాటి పని విధానం పూర్తిగా భిన్నంగా ఉంటుంది. పిన్‌కోడ్ అనేది చాలా పెద్ద ప్రాంతాన్ని గుర్తించే 6 అంకెల సంఖ్య. డిజిపిన్ అనేది భారతదేశంలోని ఏదైనా ప్రదేశం ఖచ్చితమైన స్థానాన్ని గుర్తించడంలో సహాయపడే డిజిటల్ స్థాన వ్యవస్థ. పిన్‌కోడ్ 6 అంకెలతో కూడినట్లే, డిజిపిన్ అనేది 10 అక్షరాల ప్రత్యేక కోడ్. ఈ వ్యవస్థలో మొత్తం దేశం 4ఐ4 మీటర్ల గ్రిడ్‌గా విభజించారు. దీని తరువాత, ప్రతి భాగానికి 10 అక్షరాల ప్రత్యేక కోడ్ అందిస్తారు. మొత్తంమీద డిజిపిన్ మరింత ఖచ్చితమైన




స్థానాన్ని ఇస్తుంది. అయితే పిన్‌కోడ్ ప్రాంతం గురించి సమాచారాన్ని మాత్రమే ఇస్తుంది.

# వడ్డీ రేట్లు అర శాతం తగ్గింపు




రిజర్వ్ బ్యాంక్ వరుసగా మూడోసారి వడ్డీ రేట్లకు కోత విధించింది. మూడు రోజుల పాటు జరిగిన ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) సమీక్షలో కీలక రెపోరేటును 50 బేసిస్ పాయింట్లు తగ్గించడం ద్వారా 5.50 శాతానికి చేర్చింది. ఫిబ్రవరిలో 25 బేసిస్ పాయింట్లు, ఏప్రిల్‌లో 25 బేసిస్ పాయింట్లు చొప్పున వడ్డీ రేట్లను తగ్గించింది. మొత్తంగా రుణాలపై వడ్డీ ఒక్క శాతం మేర కోత విధించడంతో పాత, కొత్త గృహ, వాహన, వ్యక్తిగత తదితర రుణగ్రహీతలపై వడ్డీ భారం కొంత తగ్గనుంది. ఆర్‌బిఐ ఎంపీసీ భేటీ తర్వాత శుక్రవారం ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మీడియాతో మాట్లాడుతూ.. ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ద్రవ్యోల్బణం స్థిరంగా తగ్గుతోందన్నారు. ప్రపంచ అనిశ్చితులు ఉన్నప్పటికీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26లో భారత జీడీపీ 6.5 శాతం పెరగొచ్చన్నారు. పెట్టుబడిదారులకు అపార అవకాశాలు కల్పిస్తోందన్నారు. రిటైల్ ద్రవ్యోల్బణం సూచీ అంచనాలను 4 శాతం నుంచి 3.7 శాతానికి తగ్గిస్తున్నామన్నారు. ద్రవ్య పరపతి విధాన కమిటీ సర్దుబాటు వైఖరి నుంచి స్థిర విధానానికి మారాలని నిర్ణయించినట్టు మల్హోత్రా తెలిపారు. మరోవైపు బ్యాంక్‌ల వద్ద నగదు లభ్యతను పెంచడానికి నగదు నిల్వల నిష్పత్తి (సీఆర్‌ఆర్)ను 100 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీంతో సీఆర్‌ఆర్ 4 శాతం నుంచి 3 శాతనికి తగ్గనుంది. దీన్ని సెప్టెంబర్ నుంచి 25 బేసిస్ పాయింట్ల చొప్పున నాలుగు విడతలుగా అమలు చేయనున్నట్టు తెలిపింది. ఈ నిర్ణయం బ్యాంకింగ్ వ్యవస్థలోకి దాదాపు రూ. 2.5 లక్షల కోట్లు నగదు లభ్యతను పెంచనుందని అంచనా వేసింది. దీంతో బ్యాంకు మరిన్ని రుణాలు మంజూరు చేసేందుకు వీలు కల్పించినట్టవుతుంది. ఈ ఏడాది జనవరి నుంచి రూ.9.5 లక్షల కోట్లు ద్రవ్యాన్ని వ్యవస్థలోకి తీసుకొచ్చామని మల్హోత్రా తెలిపారు. విదేశీ మారక నిల్వలు 691.5 బిలియన్ డాలర్లుగా ఉన్నాయన్నారు. దీంతో మరో 11 నెలల వరకు దిగుమతులకు ఇబ్బంది ఉండదన్నారు. ఈ దఫా వడ్డీ రేట్లలో పావు శాతం తగ్గింపు ఉండొచ్చని నిపుణులు అంచనా వేయగా.. ఎస్‌బీఐ మాత్రం అర శాతం కోత ఉండొచ్చని ముందస్తు భావించడం విశేషం.

# జీఎస్టీ శ్లాబ్ విషయంలో కేంద్రం కీలక నిర్ణయం




మార్కెటింగ్ రంగంలోని వారికి జీఎస్టీ అంటే పెద్దగా పరిచయం అవసరం లేని పేరు. ముఖ్యంగా వివిధ రకాల పన్నులన్నింటినీ ఒకే రకమైన పన్ను విధానంలోకి తీసుకొచ్చి వేసే పన్నును జీఎస్టీ అంటారు. దేశంలో విక్రయించే వివిధ వస్తువుల వివిధ శాతాలతో జీఎస్టీ విధిస్తారు. అయితే 12 శాతం శ్లాబ్ విషయంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. జీఎస్టీలో 12 శాతం పన్ను స్లాబ్‌ను తొలగించే ప్రణాళికను జీఎస్టీ కౌన్సిల్ త్వరలో పరిశీలించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఈ శ్లాబ్ నాలుగు నుంచి మూడుకు తగ్గించవచ్చని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందు జూన్-చివరిలో లేదా జూలైలో కౌన్సిల్ సమావేశం కానుంది. ఈ సమావేశంలో 12 శాతం శ్లాబ్ గురించి జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయం తీసుకోనుంది. కేంద్ర ఆర్థిక మంత్రి అధ్యక్షతన రాష్ట్ర ఆర్థిక మంత్రులతో కూడిన కౌన్సిల్ ఆదాయ తటస్థతను కొనసాగిస్తూ 12 శాతం స్లాబ్‌ను తొలగించడం ద్వారా రేట్లను తగ్గించే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం జీఎస్టీ విధానంలో ప్రధానంగా నాలుగు పన్ను శ్లాబులు ఉన్నాయి, 5%, 12%, 18%, 28%. అయితే దీంతో పాటు ఆభరణాలపై కూడా 3 శాతం ఉంది. చాలా మంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, నిపుణులు, జీఓఎం ప్రతినిధులు 12 శాతం +ూ స్లాబ్‌ను తొలగించే ప్రణాళికను సమర్థించారు. ఈ శ్లాబ్ కిందకు వచ్చే వస్తువులను 5 శాతం లేదా 18 శాతానికికి మార్చవచ్చని నివేదికల్లో స్పష్టం అవుతుంది. ముఖ్యంగా రోజువారీగా ఉపయోగించే సామూహిక వినియోగ వస్తువులను 5 శాతం పన్ను స్లాబ్‌కి మార్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

# గ్రామ స్థాయికి క్రెడిట్ అవగాహన..

**సిబిల్, సా-ధన్ కొత్త కార్యక్రమం!**

దేశంలో ఆర్థిక అవగాహనను పెంచేందుకు, బాధ్యతాయుత రుణ విధానాలను ప్రోత్సహించేందుకు ఒక ముఖ్య అడుగు పడింది. క్రెడిట్ సమాచారంలో అగ్రగామి సంస్థ ట్రాన్స్‌యూనియన్ సిబిల్, సూక్ష్మ రుణ సంస్థల అపెక్స్ బాడీ సా-ధన్ కలిసి పని చేయనున్నాయి. దేశవ్యాప్తంగా రుణాలపై సమగ్ర అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించడం ద్వారా, రుణదాతలు, చిన్న మొత్తంలో అప్పు తీసుకునేవారికి ఆర్థిక విషయాలపై పట్టు పెంచడమే ఈ భాగస్వామ్యం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం అని ఆయా సంస్థలు ప్రకటించాయి. ఈ సహకారం వల్ల చిన్న రుణ సంస్థల రుణ మూల్యాంకనం, పర్యవేక్షణ సామర్థ్యాలు మెరుగుపడతాయి. డేటా ఆధారిత విశ్లేషణలు, అధునాతన సాధనాలు, ప్రత్యేక శిక్షణల ద్వారా



చిన్న రుణ సంస్థలను బలోపేతం చేయనున్నారు. దీనివల్ల ఆర్థిక సేవలు అందరికీ అందుబాటులోకి వస్తాయి. బాధ్యతాయుతమైన రుణ పంపిణీకి ప్రోత్సాహం లభిస్తుంది. ఈ అవగాహన కార్యక్రమం దేశంలోని వివిధ ప్రాంతాలకు చేరేలా పలు భాషల్లో డిజిటల్ సమాచారం రూపొందించారు. కమ్యూనిటీ ఆధారిత విధానాన్ని అనుసరించి, చిన్న రుణ సంస్థలు తమ ఖాతాదారులకు రుణాలపై సరైన అవగాహన కల్పించడంలో సహాయపడుతుంది. తద్వారా, బాధ్యతాయుతమైన క్రెడిట్ అలవాట్లు పెంపొందుతాయి. ఆర్థిక సేవలు తగినంతగా అందుబాటులో లేని ప్రాంతాల్లో ఆర్థిక భాగస్వామ్యం పెరుగుతుందని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న సా-ధన్ సంస్థకు 230కి పైగా సూక్ష్మ రుణ సంస్థలు, బ్యాంకులు సభ్యులుగా ఉన్నాయి. ఈ భాగస్వామ్యంలో భాగంగా, ట్రాన్స్‌యూనియన్ సిబిల్, సా-ధన్ కలిసి ప్రాంతీయ, రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్‌లు నిర్వహిస్తాయి. క్రెడిట్ స్కోర్ ప్రాముఖ్యత, డేటా వినియోగం, పటిష్టమైన రుణ వ్యవస్థ నిర్మాణం వంటి అంశాలపై చిన్న రుణ సంస్థలకు, వారి బృందాలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిక్షణా మాడ్యూల్స్ రూపొందిస్తాయి. ట్రాన్స్‌యూనియన్ సిబిల్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ భవేష్ జైన్ మాట్లాడుతూ.. "రుణాలపై అవగాహన కేవలం అప్పు తీసుకోవడానికి మాత్రమే కాదు. ఆర్థిక ప్రపంచంలో నమ్మకాన్ని, విశ్వసనీయతను పెంచుకోవడానికి ఇది కీలకం. డిసెంబర్ 2024 నాటికి 13 కోట్ల మంది తమ సిబిల్ రిపోర్ట్, స్కోర్‌ను పరిశీలించారు. ఇది క్రెడిట్ గురించి ప్రజల్లో పెరుగుతున్న అవగాహనకు నిదర్శనం. ఈ భాగస్వామ్యం ద్వారా, చిన్న రుణ సంస్థలు, వారి ఖాతాదారులకు ఆర్థికంగా మరింత మెరుగైన భవిష్యత్తును అందించాలని మేము ఆశిస్తున్నాం" అని తెలిపారు.

# చెదిరిన మస్క్- ట్రంప్ స్నేహం



టెక్ బిలియనీర్ ఎలన్ మస్క్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య స్నేహ బంధం చెదిరింది. ట్రంప్ పేరు జెఫ్రీ ఎప్‌స్టీన్ కేసు ఫైల్స్‌లో ఉందని మస్క్ ఆరోపించడంతో ఇద్దరి మధ్య మాటల యుద్ధం వ్యక్తిగత విమర్శల వరకు వెళ్లింది. తనతో ఉన్న సంబంధాల కారణంగానే ట్రంప్ ఎన్నికల్లో గెలిచారని, కాంగ్రెస్‌లో రిపబ్లికన్‌లకు ఆధిక్యం లభించిందని మస్క్ ట్వీట్ చేశారు. మస్క్ తీరుపై ట్రంప్ అసహనం వ్యక్తం చేశారు. ఎలక్ట్రిక్ వాహనాలకు సంబంధించి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల కారణంగానే ఎలన్ మస్క్ కలత చెందారని ట్రంప్ పేర్కొన్నారు. మస్క్‌కు ప్రభుత్వం నుంచి అందుతున్న సబ్సిడీలను, కాంట్రాక్టులను కూడా రద్దు చేయాలని ప్రతిపాదించారు. జెఫ్రీ ఎప్‌స్టీన్ 2019లో బాలికలను లైంగికంగా వేధించిన కేసులో అరెస్ట్ అయ్యాడు. ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ట్రంప్ సహా పలువురు ప్రముఖుల పేర్లు ఉన్నాయి. ఎప్‌స్టీన్ ప్రయివేటు ద్వీపానికి తాను ఎప్పుడూ వెళ్లలేదని.. 2004లోనే అతనితో సంబంధాలు తెంచుకున్నానని ట్రంప్ పేర్కొన్నారు. ఇరువురి మధ్య మాటల యుద్ధంతో ఎలన్ మస్క్‌కు చెందిన టెస్లా షేర్లు కుప్పకూలాయి. గురువారం ట్రేడింగ్‌లో టెస్లా షేర్లు ఏకంగా 14శాతం లేదా 152 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.13 లక్షల కోట్లు) సంపద ఆవిరైంది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ 1 ట్రిలియన్ మార్క్‌ను కోల్పోయి 916 బిలియన్ డాలర్లకు పడిపోయింది. టెస్లా సంపద ఒక్క రోజులోనే ఈ స్థాయిలో తరిగిపోవడం సంస్థ చరిత్రలోనే ఇదే తొలిసారి కావడం గమనార్హం.

# తగ్గనున్న ఈఎంఐల భారం..

ఆర్‌బీఐ నిర్ణయంతో బ్యాంక్ ఆఫ్ ఇండియా (బీఓఐ), పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) తమ రెపో ఆధారిత వడ్డీ రేట్లు (ఆర్‌బీఎల్‌ఆర్) 0.50 శాతం తగ్గిస్తున్నట్టు ప్రకటించాయి. తగ్గించిన వడ్డీ రేట్లు ఈ నెల 9 నుంచి అమల్లోకి వస్తాయని పీఎన్‌బీ వెల్లడించింది. ఆర్‌బీఐ నిర్ణయంతో బ్యాంక్ ఆఫ్ ఇండియా (బీఓఐ), పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) తమ రెపో ఆధారిత వడ్డీ రేట్లు (ఆర్‌బీఎల్‌ఆర్) 0.50 శాతం తగ్గిస్తున్నట్టు ప్రకటించాయి. తగ్గించిన వడ్డీ రేట్లు ఈ నెల 9 నుంచి అమల్లోకి వస్తాయని పీఎన్‌బీ వెల్లడించింది. తాజా రేట్ల తగ్గింపుతో గృహ రుణాలు 7.45 శాతం నుంచి ప్రారంభం కానుండగా వాహన రుణాలు 7.8 శాతం నుంచి మొదలవుతాయని పీఎన్‌బీ తెలిపింది. కాగా బీఓఐ కూడా తన ఆర్‌బీఎల్‌ఆర్‌ను 8.85 శాతం నుంచి 8.35 శాతానికి తగ్గించినట్లు వెల్లడించింది. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు ఆర్‌బీఐ కీలక రెపో రేటును ఒక శాతం తగ్గించింది. ఇందులో అర శాతాన్ని ఈ ఏడాది జనవరి, ఏప్రిల్ నెలల్లో, మిగతా అర శాతాన్ని శుక్రవారం తగ్గించింది. దీంతో రెపో ఆధారిత గృహ రుణాల వడ్డీ రేట్లు దిగొస్తున్నాయి. అయితే ఈ వడ్డీ రేట్ల కోతతో ఎవరికి ఎంత భారం తగ్గుతుందనేది ఆయా వ్యక్తుల రుణ కాలపరిమితి, ఈఎంఐలపై ఆధారపడి ఉంటుంది. ఒకే




కాలపరిమితితో కేవలం ఈఎంఐ మాత్రమే తగ్గించుకుంటే ఒక రకంగా, అదే ఈఎంఐతో కాలపరిమితి మాత్రమే తగ్గించుకుంటే వడ్డీ భారం తగ్గుతుంది. ఈఎంఐ మాత్రమే తగ్గించుకుంటే: 20 ఏళ్ల కాలపరిమితితో ఒక వ్యక్తి 9.5 శాతం వడ్డీతో గృహ రుణం తీసుకుంటే, ఇప్పుడు అతను చెల్లించే వడ్డీ రేటు 8.5 శాతం. అదే కాలపరిమితితో ఈఎంఐ మాత్రమే తగ్గించుకుంటే అతడికి నెలకు అదా అయ్యే ఈఎంఐ రూ.1,929. అంటే 20 ఏళ్ల కాలంలో అతడికి ఆదా అయ్యే వడ్డీ రూ.4,63 లక్షలు.

# జాతీయం – అంతర్జాతీయం



## కెనడాలో జి7 సదస్సుకు హాజరు కానున్న ప్రధాని మోడీ

ఈ నెల కెనడాలో జరుగనున్న జి7 సదస్సుకు హాజరు కాబోతున్నారు ప్రధాని మోడీ. అంతేకాక కెనడాకు కొత్తగా ఎన్నికైన మార్క్ కార్నీతో కూడా సమావేశం కానున్నారు. కననాస్కిలో జరిగే శిఖరాగ్ర సమావేశానికి ఆహ్వానం పంపినందుకు ప్రధాని మోడీ కృతజ్ఞతలు తెలిపారు. కాగా కార్నీ ఆయనకు ఫోన్ చేశారు. 'ఇరు దేశాల ప్రజలకు ప్రజలకు మధ్య లోతైన సంబంధాలతో ముడిపడి ఉన్న శక్తివంతమైన ప్రజాస్వామ్య దేశాలుగా, భారత్,కెనడా పరస్పర గౌరవం, ఉమ్మడి ఆసక్తుల మార్గనిర్దేశనలో, నూతన శక్తితో కలిసి పనిచేస్తాయి. శిఖరాగ్ర సమావేశంలో మన భేటీకి ఎదురు చూస్తున్నాను'

అని మోడీ 'ఎక్స్'లో రాశారు. ఎన్నికల్లో గెలిచినందుకు కూడా మార్క్ కార్నీని ప్రధాని మోడీ అభినందించారు. ఆయనకు ముందు కెనడాకు ప్రధానిగా ఉన్న జస్టిన్ ట్రూడో హయాంలో భారత్, కెనడా దేశాల మధ్య అనేక విషయాల్లో పొరపొచ్చలు ఏర్పడ్డాయి. ప్రధానంగా ఖలిస్థాన్ వేర్పాటువాదుల కారణంగా ఇరు దేశాల మధ్య వైరుధ్యం ఏర్పడిందన్నది గమనార్హం.

## పార్లే-జీ బిస్కట్ ప్యాకెట్ ధర రూ.2,342..!

మన దేశంలో ప్రతి ఇంట్లోనూ సుపరిచితమైన పేరు పార్లే–జీ. చౌకగా లభించే తినుబండారాల్లో పార్లే బిస్కట్ ఒకటి. అయితే, యుద్ధంతో ఛిన్నాభిన్నమై, తీవ్ర ఆహార కొరతతో కరువు కోరల్లో చిక్కుకున్న గాజాలో ఇదే పార్లే–జీ బిస్కెట్లు వాటి అసలు ధరకు ఏకంగా 500 రెట్లు అధిక ధరకు అమ్ముడవుతుండటం గమనార్హం. ఈ మేరకు ఆంగ్ల మీడియా ఎన్డీటీవీలో కథనం వచ్చింది. గాజా నుంచి ఇటీవల వైరల్ అయిన ఒక పోస్టులో, ముంబై కేంద్రంగా పనిచేసే పార్లే ప్రొడక్ట్స్ తయారుచేసిన పార్లే–జీ బిస్కెట్ ప్యాకెట్ 24 యూరోలకు (సుమారు రూ. 2,342) పైగా అమ్ముడవుతోందని ఒక వ్యక్తి పేర్కొన్నాడు. భారత్‌లో అత్యంత చౌకైన ఆహార పదార్థాలలో ఒకటిగా నిలిచిన ఈ బిస్కెట్ల ధర అంత ఎక్కువగా ఉండటం చూసి సామాజిక మాధ్యమంలో చాలామంది ఆశ్చర్యం వ్యక్తం చేశారు. "చాలా కాలం నిరీక్షణ తర్వాత, రఫీఫ్‌కు ఇష్టమైన బిస్కెట్లను ఈరోజు నేను సంపాదించగలిగాను. వాటి ధర 1.5 యూరోల నుండి 24 యూరోలకు పైగా పెరిగినప్పటికీ, రఫీఫ్‌కు ఇష్టమైన ఈ చిరుతిండిని కాదనలేకపోయాను" అని ఆ పోస్టులో పేర్కొన్నారు. ఈ పోస్టును మొహమ్మద్ జవాద్ అనే వ్యక్తి ఇటీవల షేర్ చేశారు. అక్కడి పరిస్థితుల నేపథ్యంలో ఉత్పత్తులను అధిక ధరకు విక్రయిస్తున్నట్లు చెబుతున్నారు. "సమస్య సరఫరాదారులతో లేదా పన్నులతో కాదు" అని గాజా నగరంలో నివసిస్తున్న సర్జన్ డాక్టర్ ఖలీద్ అల్షవ్వా చెప్పారు. "ఈ వస్తువులు సాధారణంగా మానవతా సహాయం కింద ఉచితంగా గాజాలోకి వస్తాయి. కొద్దిమంది చేతిలోకి మాత్రమే అవి వస్తాయి. కొరత కారణంగా ఇవి బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు అమ్ముడవుతాయి" అని ఆయన వివరించారు. పార్లే–జీ ధర కొన్నిచోట్ల రూ. 2,000 పలుకుతున్నప్పటికీ, తాను మాత్రం రూ. 240కి కొనుగోలు చేయగలిగానని సదరు సర్జన్ తెలిపారు. ఉత్తర గాజాలో కొన్ని ముఖ్యమైన ఉత్పత్తుల ప్రస్తుత మార్కెట్ ధర భారతీయ రూపాయిలో చూస్తే, ఒక కిలో చక్కెర రూ. 4,914, ఒక లీటర్ వంట నూనె రూ. 4,177, ఒక కిలో బంగాళాదుంపలు రూ. 1,965, ఒక కిలో ఉల్లిపాయలు రూ. 4,423, ఒక కప్పు కాఫీ రూ. 1,800గా ఉన్నాయి.




## భారత్‌లో స్టార్ లింక్ సేవలకు అనుమతి

ఏ భారత్‌లో స్టార్ లింక్ ఇంటర్నెట్ సేవలకు అనుమతి లభించింది. దేశంలో మూడో ఇంటర్నెట్ కంపెనీగా స్టార్ లింక్ ఏర్పాటు కాబోతోంది. ఈ విషయాన్ని ఆ సంస్థ అధినేత ఎలాన్ మస్క్ అధికారికంగా ప్రకటించారు. ఇదిలా ఉంటే.. ఎలాన్‌మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ సంస్థ స్టార్‌లింక్ ఇంటర్నెట్ సర్వీసులను అందిస్తోంది. శాటిలైట్ టెక్నాలజీ ద్వారా హైస్పీడ్, తక్కువ లేటెన్సీతో ఇంటర్నెట్ సర్వీసులను అందించనుంది. ఇప్పటికే తమ కస్టమర్లకు స్టార్ లింక్ సేవలను అందించేందుకు దేశీయ టెలికాం కంపెనీలైన జియో, ఎయిర్‌టెల్ ఇప్పటికే స్టార్ లింక్‌తో ఒప్పందం చేసుకున్నాయి. మారుమూల ప్రాంతాలు, కొండ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలందించేందుకు స్టార్ లింక్ ఉపయోగపడుతుంది. సగటున 50 ఎంబీపీఎస్ నుంచి 150 ఎంబీపీఎస్ వేగంతో ఈ సేవలు లభిస్తాయి. స్పేస్‌ఎక్స్ అనుబంధ స్టార్‌లింక్ ఇప్పటికే శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను 100 దేశాల్లో అందిస్తోంది.

## మెక్సికోలో కూలిన విమానం..

దక్షిణ మెక్సికోలో విమాన ప్రమాదం చోటుచేసుకుంది. ఓ చిన్న విమానం కూలిపోయింది. ఈ ఘటనలో ముగ్గురు మృతిచెందారు. ఈ ప్రమాదంలో ఇద్దరు గ్వాటెమాలన్ పైలట్లు, ఒక మెక్సికన్ సిబ్బంది మరణించారని విమానయాన అధికారులు తెలిపారు. స్క్రూవార్మ్ ఈగల వ్యాప్తిని అరికట్టడానికి వచ్చిన గ్వాటెమాలన్ చిన్న విమానం శుక్రవారం దక్షిణ మెక్సికోలో కూలిపోయిందని అధికారులు తెలిపారు. స్క్రూవార్మ్ ఈగలను వదులుతుండగా విమానం కూలిపోయింది. మెక్సికో, యునైటెడ్ స్టేట్స్ స్క్రూవార్మ్ పై వ్యాప్తిని నివారించడానికి కలిసి పనిచేస్తున్నాయి, దీని లార్వా పశువులను చంపేస్తుంది. అమెరికాతో ఒప్పందం కుదుర్చుకున్న విమానాలను వారానికి ఏడు రోజులు కాకుండా ఆరు రోజులు నడపడానికి మెక్సికో పరిమితం చేస్తోందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ఏప్రిల్‌లో ఫిర్యాదు చేసింది. విమానయాన విడిభాగాలు, పరికరాలు, స్టర్జన్ ఎగుమతులపై మెక్సికన్ అధికారులు గణనీయమైన దిగుమతి సుంకాలను విధిస్తున్నారని వాషింగ్టన్ ఆరోపించింది. పశువుల దిగుమతులపై అమెరికా నిషేధం అన్యాయమని మెక్సికన్ అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్ అన్నారు. దానిని త్వరలో ఎత్తివేస్తారని తాను ఆశిస్తున్నానని చెప్పారు.

## ఆగస్టు 3న నీట్ పిజి పరీక్ష

న్యూఢిల్లీ : నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ పోస్ట్ గ్రాడ్యుయేట్ (నీట్ పిజి 2025) ప్రవేశ పరీక్షను ఆగస్టు 3న నిర్వహించేందుకు సుప్రీంకోర్టు శుక్రవారం అనుమతి ఇచ్చింది. నేషనల్ ఎగ్జామినేషన్ బోర్డ్ (ఎన్ఇబి) ఈ పరీక్షకు కొత్త తేదీని ప్రతిపాదించగా.. అత్యున్నత న్యాయస్థానం తాజాగా ఓకే చెప్పింది. ఒకే షిఫ్ట్‌లో పరీక్షను ముగించాలని ఇటీవల కోర్టు ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎన్ఇబి అభ్యర్థన మేరకు పరీక్ష నిర్వహణ తేదీని జూన్ 15 నుంచి మార్చుకునేందుకు వీలు కల్పించింది. వైద్య విద్యలో పోస్ట్ గ్రాడ్యుయేట్ (పిజి) కోర్సుల ప్రవేశాలకు నిర్వహించే జాతీయస్థాయి అర్హత పరీక్ష (నీట్)కు సంబంధించి ఇటీవల సుప్రీంలో విచారణ జరిగింది. పరీక్షను రెండు షిఫ్ట్‌లలో నిర్వహించడానికి అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. దానివల్ల కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొంది. పరీక్ష నిర్వహణలో పూర్తి పారదర్శకతను పాటించాలని, సురక్షితమైన పరీక్షా కేంద్రాలనే ఎంచుకోవాలని సూచించింది. రెండు ప్రశ్నపత్రాలు ఎప్పటికీ ఒకేవిధమైన కాఠిన్య లేదా సులభ స్థాయిని కలిగి ఉండవని సుప్రీంకోర్టు ధర్మాసనం అభిప్రాయపడింది. పోటీ తీవ్రత దృష్ట్యా ప్రతి మార్కు ర్యాంకు నిర్ధారణలో అత్యంత కీలకమేనని తెలిపింది.

నార్మలైజేషన్ విధానాన్ని కొన్ని ప్రత్యేక కేసుల్లో మాత్రమే అనుసరించాలని, ప్రతి ఏడాదీ నిర్వహించుకొనే పరీక్షకు అది సరికాదని ధర్మాసనం పేర్కొంది. నీట్ –పిజి 2025ని రెండు షిఫ్ట్‌లలో నిర్వహిస్తారంటూ వెలువడిన నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణలో భాగంగా సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ ఉత్తర్వులిచ్చిన సంగతి తెలిసిందే. ఆధునిక సాంకేతికత అందుబాటులోకి వచ్చినందున దేశమంతటికీ ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహించడం కష్టం కాబోదని చెబుతూ అధికారుల అభ్యంతరాలను తోసిపుచ్చింది.

## సిమ్లా ఒప్పందానికి విలువలేదు

ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడిలో 22మంది పర్యాటకులు చనిపోయిన విషయం తెలిసిందే. దీంతో దౌత్యపరంగా పాక్ పై పలు విధించింది. ఈక్రమంలో 1960లో ఇరు దేశాల మధ్య కుదిరిన సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ ప్రభుత్వం నిలిపివేసింది. పాకిస్థాన్ దేశానికి ఆ నది జలాల నీటిని కూడా నిలిపివేసింది. అంతేకాకుండా ఆపరేషన్ సింధూర్ చేపట్టి..ఆదేశంలోని ఉగ్రశిబిరాలపై బాంబుల వర్షం కురిపించింది. ఆ తర్వాత పాక్ అభ్యర్థన మేరకు భారత్ ఆపరేషన్ సిందూర్‌కు తాత్కాలిక విరామం ప్రకటించిన విషయం తెలిసిందే. భారత్ వాయుసేనల చేతిలో చావు దెబ్బ తిన్న ఆదేశ నేతలకు బుద్ధిరావడంలేదు. తాజాగా పాక్ రక్షణ మంత్రి మరోమారు అధిక ప్రేలాపనకు దిగారు. ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ సిమ్లా ఒప్పందానికి ఇక విలువలేదు.. అదొక డెడ్ డాక్యుమెంట్ అని వ్యాఖ్యానించారు. సింధూజలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేశారో లేదో తెలియదు గానీ.. సిమ్లా అగ్రిమెంట్ పనైపోయిందని ఆ దేశానికి చెందిన ది ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్‌కు వెల్లడించారు. 1971లో భారతదేశం, పాకిస్తాన్ మధ్య జరిగిన యుద్ధం తర్వాత సిమ్లా ఒప్పందానికి పునాది పడింది. ఈ యుద్ధం జరిగిన దాదాపు 16 నెలల తర్వాత, జూలై 2, 1972న, అప్పటి భారత ప్రధానమంత్రి ఇందిరా గాంధీ, పాకిస్తాన్ ప్రధానమంత్రి జుల్ఫికర్ అలీ భుట్టో మధ్య హిమాచల్ ప్రదేశ్ రాజధాని సిమ్లాలో ఈ చారిత్రాత్మక ఒప్పందంపై సంతకం జరిగింది. భారత్–పాక్ పరస్పర అంగీకారంతో కాశ్మీర్‌లోని నియంత్రణ రేఖ (%వాశీజ%)ని గుర్తిస్తాయి. ఏ పార్టీ కూడా దానిని ఏకపక్షంగా మార్చవు. రెండు దేశాలు ఒకదానికొకటి బలప్రయోగం, యుద్ధం లేదా తప్పుదారి పట్టించే ప్రచారాన్ని ఆశ్రయించకూడదని కూడా నిర్ణయించుకున్నాయి. శాంతిని కాపాడుతాం. సత్సంబంధాలను మెరుగుపరుస్తామని ఇరు దేశాలకు చెందిన అగ్రనేతలు సంతకాలు చేశారు.

## రామ మందిర నిర్మాణంలో 45 కిలోల బంగారం వినియోగం

అయోధ్యలోని రామ మందిర నిర్మాణంలో 45 కిలోల స్వచ్ఛమైన బంగారాన్ని వినియోగించినట్లు రామ మందిర నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా తెలిపారు. ఆలయ సముదాయంలోని మొదటి అంతస్తులో రామ్ దర్బార్ పవిత్రీకరణ జరిగిన మరునాడు శుక్రవారం మిశ్రా ఈ విషయాన్ని తెలిపారు. మందిర నిర్మాణంలో ఉపయోగించిన బంగారం విలువ పన్నులు లేకుండా రూ. 50 కోట్లు ఉంటుందన్నారు. మందిరం గ్రౌండ్ ఫ్లోర్‌లో ద్వారాలకు బంగారాన్ని విస్తృతంగా వాడారు. అంతేకాక రామ ప్రభువు సింహాసనానికి కూడా బంగారాన్ని వాడారు. శేషావతార్ మందిరంలో ఇప్పటికీ బంగారపు నగిషీ పని జరుగుతోందని ఆయన వివరించారు. రామ దర్బార్ పవిత్రీకరణ తర్వాత జనులు దర్శించుకునే ఏర్పాట్లు చేశారు. అయితే పరిమిత సంఖ్యలోనే భక్తులను అనుమతిస్తున్నారు. రామ మందిర పవిత్రోత్సవంకు ఆలయ గర్భగుడి వద్దకు పెద్ద సంఖ్యలో జనులు వచ్చారు. కాగా రామాలయ ట్రస్ట్ కార్యదర్శి చంపత్ రాయ్ మాట్లాడుతూ ఆలయంలో గురువారం ఏడు విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం పూర్తయిందన్నారు. ఆయన ఇంకా పవిత్రోత్సవంలో గర్భ గుడిలో రామ దర్బార్, ఈశాన్యంలో శివ లింగం, ఆగ్నేయంలో



గణపతి విగ్రహం, దక్షిణాన మధ్యలో హనుమంతుడి విగ్రహం, నైరుతిలో సూర్యుడి విగ్రహం, వాయువ్యంలో భగవతి, ఉత్తరాది దిక్కున మధ్యలో అన్నపూర్ణ మాతా విగ్రహాలను ప్రతిష్టించినట్లు ఆయన తెలిపారు. ఇదిలావుండగా ఎండ వేడిని తట్టుకునేందుకు ఎలాంటి షీల్డ్ పెట్టనందుకు చాలా మంది ఎండకు ఇబ్బంది పడ్డారని సమాచారం. ఇదిలావుండగా కొత్తగా పవిత్రీకరించిన రామ దర్బార్‌ను సాధారణ ప్రజానీకానికి ఇంకా తెరువలేదని రామ మందిర ట్రస్ట్ అధికారి స్పష్టీకరించారు.

జనవరి 22న ప్రధాని మోడీ సమక్షంలో రామ్ లల్లా విగ్రహ పవిత్రీకరణ తొలిసారి జరిగింది. అయితే గురువారం జరిగిన పవిత్రీకరణోత్సవం మందిరంలో రెండో అతి పెద్ద వేడుక.

## ట్రంప్‌కు మరో షాక్..హార్వర్డ్ యూనివర్శిటీకీ ఉపశమనం

ట్రంప్ ఆంక్షల నుండి హార్వర్డ్ యూనివర్శిటీకీ ఉపశమనం లభించింది. హార్వర్డ్‌లో విదేశీ విద్యార్థుల వీసాలపై ఆంక్షలు విధిస్తూ అమెరికా అధ్యక్షులు ట్రంప్ జారీ చేసిన ఉత్తర్వులను ఫెడరల్ కోర్టు తాత్కాలికంగా నిలిపివేసింది. హార్వర్డ్‌పై విధించిన ఆంక్షలతో యూనివర్శిటీ "తక్షణ మరియు కోలుకోలేని గాయాన్ని " ఎదుర్కొంటుందని జిల్లా జడ్జి అల్లిసన్ బరోస్ వ్యాఖ్యానించారు. అదనంగా, హార్వర్డ్ అంతర్జాతీయ విద్యార్థుల నమోదును రద్దు చేయడానికి ట్రంప్



యంత్రాంగం జారీ చేసిన ఉత్తర్వులపై బరోస్ తాత్కాలిక సస్పెన్షన్‌ను పొడిగించారు. ట్రంప్ ఆదేశాలను నిలిపివేయాలని కోరుతూ హార్వర్డ్ ఫెడరల్ కోర్టును ఆశ్రయించింది. ఈ ఆంక్షలు వైట్‌హౌస్ అవసరాలకు వ్యతిరేకమని, హార్వర్డ్ వైఖరికి చట్టవిరుద్ధమైన ప్రతీకార చర్యగా అభివర్ణించింది. బుధవారం ట్రంప్ ప్రకటన .. హార్వర్డ్ విద్య మరియు పరిశోధన విజయాలకు గణనీయంగా దోహదపడే 25 శాతం మంది విద్యార్థులను హార్వర్డ్ యూనివర్శిటీ నుండి దూరం చేయడానికి ట్రంప్ యంత్రాంగం చేసిన మరో ప్రయత్నాన్ని సూచిస్తోందని పలువురు మేధావులు పేర్కొన్నారు.

## పాకిస్తాన్‌లో ప్రభుత్వ పాఠశాలపై బాంబు దాడి..

పాకిస్తాన్‌లోని ప్రభుత్వ పాఠశాలపై బాంబు దాడి జరిగింది. వాయువ్య పాకిస్తాన్‌లోని ఖైబర్ ఫక్తుంక్వా ప్రావిన్స్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలపై శుక్రవారం ఉదయం గుర్తుతెలియని దుండగులు బాంబు దాడి చేసినట్లు అధికారులు తెలిపారు. తంక్ జిల్లాలోని గుల్ ఇమామ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగిందని అన్నారు. పేలుడు పదార్థాలను వినియోగించడంతో పాఠశాలలోని పలు తరగతి గదులు కూలిపోయాయని అన్నారు. అయితే ఈ ఘటనకు భాద్యత వహిస్తున్నట్లు ఏ సంస్థ ఇప్పటివరకు ప్రకటించలేదు. నిషేధిత తెహ్రీక్–తాలిబన్–పాకిస్తాన్ (టిటిపి)కి చెందిన అనుబంధ సంస్థలు తంక్ జిల్లాలో చురుకుగా వ్యవహరిస్తున్నాయి. ఈ సంస్థలు బాలికల విద్యకు, పాఠశాలలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. గత దశాబ్ద కాలంగా ఖైబర్ ఫక్తుంక్వా ప్రావిన్స్‌లో 450కి పైగా పాఠశాలలను ఇదే తరహాలో కూల్చివేసినట్లు స్థానిక ఎన్‌జిఒ నివేదికలో తెలిపింది.

## వియత్నాం- భారత్ మధ్యమంచి సంబంధాలు



న్యూఢిల్లీ : వియత్నాం– భారత్ మధ్య మంచి సంబంధాలు ఉన్నాయని వియత్నాం కమ్యూనిస్టు పార్టీ బృందం పేర్కొంది. ఆ సంబంధాలను మరింత బలోపేతం చేయాల్సి ఉందని తెలిపింది. శుక్రవారం నాడిక్కడ సీపీఐ(ఎం) కేంద్ర కార్యాలయాన్ని వియత్నాం కమ్యూనిస్టు పార్టీ పొలిటికల్ బ్యూరో సభ్యులు న్గుయెన్ ట్రోంగ్ న్ఘియా, కేంద్ర కమిటీ సభ్యులు ఎన్గో డాంగ్ హై, న్గుయెన్ థాన్ న్ఘి, లే హై బిన్, బ్రిగేడియర్ జనరల్ ఫామ్ న్గోక్ ఫువాంగ్, కమ్యూనికేషన్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ జనరల్ న్గుయెన్ వాన్ డక్, సెంట్రల్ కమిషన్ ఫర్ పబ్లిసిటీ డో ఫువాంగ్ థావో, విదేశాంగ మంత్రిత్వ శాఖ సీనియర్ స్పెషలిస్ట్ న్గుయెన్ ట్రోంగ్ కీన్, విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రోటోకాల్ అధికారి ఫామ్ జువాన్ నామ్, విదేశాంగ మంత్రిత్వ శాఖ సభ్యులు లూరు అన్హ్ తువాన్, లెఫ్టినెంట్ కల్నల్ హౌంగ్ ట్రోంగ్ కీన్‌లతో కూడిన బృందం సందర్శించింది. సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ, పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్. అరుణ్ కుమార్, సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు మురళీధరన్, రాజ్యసభ సభ్యులు జాన్ బ్రిట్టాస్‌లను కలిశారు. ఈ సందర్భంగా రెండు పార్టీల నేతల మధ్య చర్చలు జరిగాయి. రెండు దేశాల మధ్య ఉన్న సత్సంబంధాలను, రెండు దేశాల ప్రజల మధ్యకు తీసుకెళ్లేలా కృషి చేయాలని అభిప్రాయపడ్డారు. ప్రజల మధ్య సంబంధాలను బలపడేలా చూడాలని పేర్కొన్నారు. సీపీఐ(ఎం), వియత్నాం కమ్యూనిస్టు పార్టీ మధ్య ఎప్పటి నుంచో దగ్గర సంబంధాలు ఉన్నాయని, వియత్నాం విముక్తి పోరాట సమయంలో సీపీఐ(ఎం) అందించిన మద్దతును, ప్రజలను సమీకరించడంలో సీపీఐ(ఎం) చొరవను తాము మర్చి పోమని వియత్నాం బృందం పేర్కొంది. వియత్నాం 8 శాతం జీడీపీతో అభివృద్ధి పదంలో నడుస్తోందని, పేదరికం నానాటికీ తగ్గుతోందని తెలిపింది. జనవరిలో తమ పార్టీ 14వ మహాసభ జరగనుందని, ఈ మహాసభలో వియత్నాం అభివృద్ధికి మరిన్ని చర్యలు చేపడతామని పేర్కొంది.

ఆ మహాసభ నిర్ణయాలను సీపీఐ(ఎం)తో కూడా పంచుకుంటామని తెలిపింది. కేరళలో సీపీఐ(ఎం) నేతృత్వంలోని ఎల్డీఎఫ్ ప్రభుత్వం పరిపాలన, అభివృద్ధి చర్యలు బాగున్నాయని విన్నామని వియత్నాం బృందం తెలిపింది.

## ఢిల్లీ జామా మసీద్‌కు పోటెత్తిన ముస్లిం సోదరులు

న్యూఢిల్లీ : ఇవాళ ప్రవితమై బక్రీద్ మాసాన్ని పురస్కరించుకోని దేశవ్యాప్తంగా ఉన్న మసీదులకు ముస్లిలు సోదరులు పోటెత్తారు. తెల్లవారుజామునుంచే పవిత్ర ప్రార్థనలు చేయడానికి మసీదుల ముందు బారులు తీరారు. దేశరాజధాని ఢిల్లీలోని జామా మసీదుకు ముస్లీం సోదరులతో కిక్కిరిసిపోయింది. పవిత్ర ప్రార్థనలకు కోసం కుటుంబసభ్యులతో కలిసి వైనార్టీలు మసీదులకు కదలివచ్చారు. దీంతో ఆ మసీదు ప్రాంగణంలో కోలాహలం నెలకొంది. పరస్పరం పండగ శుభాకాంక్షలు తెలుపుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ముస్లీం



క్యాలెండర్ ప్రకారం..త్యాగానిక ప్రతీకగా జరుపుకునే అతి పవిత్రమైన పండుగ బక్రీద్. మరోవైపు రద్దీ దృష్ట్యా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా కల్పించారు. ట్రాఫిక్ జాం కాకుండా..మసీదుకు వచ్చే మార్గాల్లో పలు ఆంక్షలు విధించారు. వాహనాదారులకు ప్రత్యామ్నాయ మార్గాలను సూచించారు. చెక్ పోస్టులు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు చేపట్టారు. సీసీ కెమారాలు ఏర్పాటు చేసి నిఘా పెంచారు. మసీదుకు వచ్చే ప్రతి వాహనాన్నీ కుణ్ణంగా పరిశీలించారు.


## 2026 ఏప్రిల్‌లో బంగ్లాదేశ్ సార్వత్రిక ఎన్నికలు

బంగ్లాదేశ్ ఎన్నికలపై ఆ దేశ తాత్కాలిక నాయకుడు ముహమ్మద్ యూనస్ కీలక వ్యాఖ్యలు చేశారు. 2026 ఏప్రిల్‌లో సార్వత్రిక ఎన్నికలు జరుగుతాయని ఆయన శుక్రవారం ప్రకటించారు. గత సంవత్సరం ప్రజా తిరుగుబాటు కారణంగా ప్రభుత్వం కూలిపోయింది. అంతేకాదు, షేక్ హసీనా దేశం విడిచి పారిపోయింది. హసీనా లేకుండానే బంగ్లాదేశ్‌లో జరుగుతున్న మొదటి ఎన్నికలు ఇవే. ముహమ్మద్ యూనస్ ఎన్నికల గురించి మాట్లాడుతూ.. "2026 ఏప్రిల్ మొదటి అర్థభాగంలో ఏ రోజైనా ఎన్నికలు జరుగుతాయని.. నేను దేశ పౌరులకు తెలియజేస్తున్నాను" అని అన్నారు. విస్తృత నిరసనలు, రాజకీయ తిరుగుబాటు ఆగస్టులో షేక్ హసీనా రాజీనామాకు దారితీసింది.

# చక్కని ఆరోగ్యం

# షుగర్ సమస్యతో బాధపడుతున్నారా?

డబ్ల్యూహెచ్ఓ అంచనా ప్రకారం, షుగర్ వ్యాధి భవిష్యత్తులో మరణాలకు 7వ ప్రధాన కారణం కాగలదు. దీన్ని నియంత్రించకపోతే, మూత్రపిండాల వైఫల్యం, అధిక బరువు, తక్కువ సమయంలో తీవ్ర అలసట, పక్షవాతం వంటి సమస్యలు ప్రాణానికే ప్రమాదం. చక్కెర జబ్బుకు పూర్తి చికిత్స లేదు. కానీ, మందులు వాడటం, వ్యాయామం చేయడం, యోగా చేయడం ద్వారా దీనిని అదుపులో ఉంచవచ్చు. అంతేకాదు, రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే కొన్ని అద్భుతమైన మూలికలు ఉన్నాయి. ఇవి ఇన్సులిన్‌కు ప్రత్యామ్నాయంగా పని చేస్తాయి. దీనికి గుడుచి అని కూడా పేరు. ఇది చేదు రుచి కలిగి ఉంటుంది. తిప్పతీగ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఆస్తమా, జలుబు, రక్తహీనత, కామెర్లు వంటి అనేక వ్యాధులకు అమృతంలా పని చేస్తుంది. దీనిలో ఉండే హైపర్ గ్లైసెమిక్ వ్యతిరేక లక్షణాలు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. ఉసిరికాయ: ఆరోగ్యానికి చాలా మంచిది. చక్కెర జబ్బును నియంత్రించడంలో ఉసిరి సహాయపడుతుంది. ఉసిరిలో క్రోమియం అనే ఖనిజం ఉంటుంది. ఇది కార్బోహైడ్రేట్ల జీర్ణక్రియకు సహాయపడటమే కాకుండా, శరీరాన్ని ఇన్సులిన్‌కు మరింత సున్నితంగా మారుస్తుంది. చక్కర స్థాయిలను సహజంగా నియంత్రించడానికి సురక్షితమైన మార్గం. పసుపు: చక్కెర జబ్బును నియంత్రించడంలో పసుపు సహాయపడుతుంది. పసుపులో కర్కుమిన్ అనే పదార్థం ఉంటుంది. ఇది గ్లైసీమియాను తగ్గిస్తుంది. ఇందుకోసం, చక్కెర జబ్బు ఉన్నవారు ప్రతిరోజూ ఉదయం అల్పాహారంతో పాటు పసుపు పాలు తాగాలి. మునగ ఆకులు : మునగ ఆకులలో క్వెర్సెటిన్ అనే యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది రక్త చక్కెరను తగ్గించడంలో సహాయపడుతుంది. మునగ ఆకులలో ఉండే క్లోరోజెనిక్ ఆమ్లం శరీరం చక్కెరను మెరుగ్గా ప్రాసెస్ చేయడంలో సహాయపడటమే కాకుండా, ఇన్సులిన్‌ను ప్రభావితం చేస్తుంది.త్రికటు: ఇది మిరియాలు, పిప్పళ్ళు, పొడి అల్లం అనే మూడు మూలికలను సమాన నిష్పత్తిలో కలిపి తయారు చేస్తారు. ఈ మసాలా దినుసులలో చక్కెర జబ్బు వ్యతిరేక లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి జీవక్రియను కూడా మెరుగుపరుస్తాయి.




త్రికటు చూర్ణం చక్కెర జబ్బుకు, ముఖ్యంగా టైప్ 2 జబ్బుకు ప్రయోజనకరం. త్రికటును గోరువెచ్చని నీటిలో కలిపి తాగడం వల్ల కడుపు ఆరోగ్యం బాగుంటుంది. రక్త చక్కెర నియంత్రణలో ఉంటుంది. మంచి ప్రయోజనాల కోసం, త్రికటును గోరువెచ్చని నీటిలో కలిపి రోజుకు రెండు సార్లు ఉదయం ఖాళీ కడుపుతో, రాత్రి పడుకునే ముందు తాగాలి.
వేప: వేప ఒక ఔషధ వృక్షం
. పాము విషం, చక్కెర జబ్బు నివారణతో సహా అనేక వ్యాధులలో దీని ఔషధ గుణాలు ప్రయోజనకరం. వేపలో రక్త చక్కెరను నియంత్రించడంలో సహాయపడే యాంటీ-హైపర్ గ్లైసెమిక్ లక్షణాలు ఉన్నాయి.
మణిష్ఠ: ఇది మణిత్ అనే మొక్క వేరు. ఇది వైరస్ వ్యతిరేక, క్యాన్సర్ వ్యతిరేక, వాపు వ్యతిరేక లక్షణాలను కలిగి ఉంది. మణిష్ఠను తీసుకోవడం వల్ల గుండె జబ్బులు, చక్కెర జబ్బు, బరువు తగ్గడం, క్యాన్సర్ వంటివి నయం కావడానికి సహాయపడుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, మణిష్ఠలో చక్కెర జబ్బు వ్యతిరేక లక్షణాలు ఉన్నాయి. ఇవి రక్త చక్కెరను తగ్గించడంలో ప్రభావవంతంగా ఉంటాయి. దీనితో పాటు, మణిష్ఠ ట్రైగ్లిజరైడ్, సీరం కొలెస్ట్రాల్‌ను కూడా నియంత్రిస్తుంది. ఇది చక్కెర జబ్బును తగ్గించడంలో సహాయపడుతుంది.
బెల్ పత్రి (మారేడు): మారేడు ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ సి, రిబోఫ్లేవిన్, కాల్షియం, పొటాషియం, ఫైబర్, విటమిన్ బి1, బి6, బి12 వంటి ముఖ్యమైన పదార్థాలు ఉన్నాయి. ఇవి అనేక రకాల వ్యాధులకు అద్భుత ఔషధం. ఇది తగినంత ఇన్సులిన్ ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుంది.
దీనివల్ల రక్త చక్కెరను నియంత్రిస్తుంది. అశ్వగంధ: అశ్వగంధ చక్కెర జబ్బు ఉన్నవారికి ఇన్సులిన్ ఉత్పత్తిని, ఇన్సులిన్ సున్నితత్వాన్ని ప్రభావితం చేయడం ద్వారా సహాయపడుతుంది. అశ్వగంధ రసం రక్త ప్రవాహంలో ఇన్సులిన్ స్రావాన్ని ప్రేరేపించడమే కాకుండా, చక్కెర స్థాయిలను కూడా తగ్గిస్తుంది. ఇది టైప్ 2 చక్కెర జబ్బు ఉన్నవారికి చాలా ప్రయోజనకరం. త్రిఫల: త్రిఫల అనేది మూడు పండ్లు లేదా మూలికలను సమాన నిష్పత్తిలో కలిపి తయారు చేసేది. ఇది ఉసిరి, బహేడ, హరాత్ కలయిక. బరువు తగ్గడం నుండి చక్కెర జబ్బు వరకు అనేక వ్యాధులకు ఇది సహాయకారి. త్రిఫల, మణిష్ఠ, గోక్షుర కాలేయం, మూత్రపిండాలకు అద్భుతమైన డిటాక్సిఫైయింగ్ మూలికలు. దాల్చినచెక్క: దాల్చినచెక్క ఇన్సులిన్ సున్నితత్వాన్ని పెంచడం ద్వారా రక్త చక్కెరను తగ్గించడంలో, కణాలలోకి గ్లూకోజ్‌ను తరలించడంలో ఇన్సులిన్‌ను మరింత సమర్థవంతంగా చేయడంలో ఇది సహాయపడుతుంది.

# సపోటా ఇలా తింటే
## నమ్మలేని ఆరోగ్య ప్రయోజనాలు..!



ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. సపోటా స్ట్రెస్‌ను కూడా సమర్ధవంతంగా పనిచేస్తుంది. పోటాలో వుండే యాంటీఆక్సిడెంట్లు, టానిన్లు వాపు- నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. సపోటాలో ఉండే విటమిన్ ఎ, బి, ఇ చర్మ ఛాయను మెరుగుపరుస్తాయి. సపోటా నేరుగా తినవచ్చు లేదా జ్యూస్ కూడా తీసుకోవచ్చు. సపోటా ఇమ్యూనిటీ వ్యవస్థను బలపరుస్తుంది. కంటి ఆరోగ్యానికి కూడా తోడ్పడుతుంది. సపోటా పండ్లలోని విటమిన్ ఎ, సి కంటికి మేలు చేస్తాయి. మంచి దృష్టిని రక్షిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరంలోని విష వ్యర్థాలను తొలగించి గుండెను రక్షించడంలో ఇది మేలు చేస్తుంది. శక్తిని ఇస్తుంది. రక్తపోటును కూడా అదుపులో ఉంచుతుంది. జీర్ణ ఆరోగ్యానికి కూడా తోడ్పడుతుంది. ఇది కడుపు సంబంధిత సమస్యలకు తక్షణ ఉపశమనం కలిగిస్తుంది.సపోటాలో ఫైబర్, విటమిన్ బితో పాటు యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ వంటి వ్యాధులను నివారిస్తాయి. సపోటాలలో సుక్రోజ్ ఎక్కువగా ఉంటుంది. ఇది తక్షణ శక్తిని ఇస్తుంది. పని చేసి అలసిపోయిన వారు ఈ పండ్లను తింటే ఫుల్ ఎనర్జీ వస్తుంది. సపోటా రెగ్యులర్‌గా తినడం వల్ల చర్మం కూడా ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. సపోటా స్ట్రెస్‌ను కూడా సమర్ధవంతంగా పనిచేస్తుంది. పోటాలో వుండే యాంటీఆక్సిడెంట్లు, టానిన్లు వాపు- నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. సపోటాలో ఉండే విటమిన్ ఎ, బి, ఇ చర్మ ఛాయను మెరుగుపరుస్తాయి. సపోటా నేరుగా తినవచ్చు లేదా జ్యూస్ కూడా తీసుకోవచ్చు. ఎముకలకు మేలు చేసే కాల్షియం, ఫాస్పరస్, ఐరన్ వంటి పోషకాలు సపోటాలో ఉన్నాయి. ఇవి ఎముకలను బలోపేతం చేస్తాయి.

# నెల రోజులు ఈ ఒక్కటి మానేస్తే చాలు!

ప్రతిరోజూ మనం తాగే టీ, కాఫీ నుండి తినే ప్రతి ఆహారం వరకు, చక్కెర ఒక భాగమైపోయింది. ఆధునిక ఆహారపు అలవాట్లలో మనం ఎక్కువగా తీసుకునే పదార్థం చక్కెర. ఇది తక్షణ శక్తిని ఇస్తుంది. కానీ, అధికంగా చక్కెర వాడితే అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. చక్కెరలో అధిక కేలరీలు ఉంటాయి. ఇవి మన శరీరంలో కొవ్వు రూపంలో పేరుకుపోతాయి. ఒక నెల చక్కెరను మానేస్తే, శరీరానికి అధిక కేలరీలు చేరవు. దీంతో బరువు తగ్గడం మొదలవుతుంది. ముఖ్యంగా, పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వు తగ్గి, మీ శరీరం మరింత అందంగా మారుతుంది. అధిక చక్కెర వాడకం ఇన్సులిన్ నిరోధకతకు దారితీస్తుంది. ఇది చక్కెర జబ్బు వచ్చే అవకాశాన్ని పెంచుతుంది. చక్కెరను మానేసిన తర్వాత, రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. దీంతో ఇన్సులిన్ సున్నితత్వం మెరుగుపడుతుంది. చక్కెర జబ్బు వంటి వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది. చక్కెర తక్షణ శక్తిని ఇస్తుంది. కానీ, ఇది త్వరగా అలసటను కూడా తెస్తుంది. ఒక నెల చక్కెరను మానేస్తే, శరీరం సహజ శక్తి వనరులైన పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలపై ఆధారపడుతుంది. దీనివల్ల ఎక్కువ సేపు శక్తి ఉంటుంది. రోజంతా అలసట లేకుండా ఉత్సాహంగా ఉండగలరు. చక్కెర శరీరంలో వాపును పెంచుతుంది. దీనివల్ల మొటిమలు, దద్దుర్లు, చర్మం త్వరగా ముడతలు పడటం వంటి సమస్యలు వస్తాయి. ఒక నెల చక్కెరను తినకపోతే, చర్మం మృదువుగా, కాంతివంతంగా మారుతుంది. అంతేకాదు, చర్మంపై నూనె ఉత్పత్తి కూడా తగ్గుతుంది. చక్కెర మెదడుకు తాత్కాలిక సంతోషాన్ని ఇస్తుంది. కానీ, ఆ తర్వాత మానసిక ఒత్తిడిని, కోపాన్ని పెంచుతుంది. చక్కెరను మానేసిన తర్వాత, మానసిక ఒత్తిడి తగ్గుతుంది. మనసు ప్రశాంతంగా ఉంటుంది. మీ నిద్ర కూడా మెరుగుపడుతుంది. ఇది మీ మానసిక



ఆరోగ్యాన్ని మరింత పెంపొందిస్తుంది. అధిక చక్కెర వాడకం రక్తపోటును పెంచుతుంది. ఒక నెల చక్కెరను మానేస్తే, రక్తపోటు తగ్గి, గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.
పళ్లు పుచ్చిపోవడానికి, పళ్లలో చీము పట్టడానికి చక్కెర ప్రధాన కారణం. ఒక నెల రోజుల పాటు చక్కెరను మానేస్తే, పళ్లలో బ్యాక్టీరియా పెరుగుదల తగ్గుతుంది. పళ్ల సమస్యలు కూడా తగ్గుతాయి.
ఒక నెల చక్కెరను మానేయడం వల్ల మీ శరీరానికి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. బరువు తగ్గడం, ఆరోగ్యకరమైన చర్మం, మంచి మానసిక స్థితి, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం తగ్గడం వంటివి ఇందులో ఉన్నాయి. చక్కెరను మానేయడం సవాలుగా ఉన్నప్పటికీ, దాని ప్రయోజనాలు చాలా గొప్పవి. కాబట్టి, మీ ఆహారంలో సహజమైన తీపిని చేర్చుకుని, చక్కెర వినియోగాన్ని తగ్గించడానికి ప్రయత్నించండి.

# సన్నగా స్లిమ్ అవ్వాలనుకుంటున్నారా..?



బరువు తగ్గే క్రమంలో అన్ని రకాల జాగ్రత్తలు పాటించడం వల్లనే మంచి ఫలితాలు పొందగలుగుతారని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా బరువు తగ్గాలనుకునే వారు ప్రతిరోజు తప్పకుండా ఫైబర్ అతిగా ఉండే ఆహార పదార్థాలు మాత్రమే తీసుకోవలసి ఉంటుందని సూచిస్తున్నారు. బరువు తగ్గాలనుకునేవారు తప్పకుండా కొన్ని రకాల డ్రింక్స్ తాగడం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.స్పీడ్ గా బరువు తగ్గి సన్నగా స్లిమ్ అవ్వాలనుకుంటున్నారా..? రోజూ నిమ్మరసం ఇలా కలిపి తీసుకుంటే వారాల్లోనే కేజీల బరువు తగ్గుతారు..! బరువు తగ్గడం అనేది కష్టంతో కూడుకున్న పని.. అయినప్పటికీ, కొన్ని ఆహారపు అలవాట్లు, జీవన శైలి మార్పులతో ఎంతో సింపుల్గా వెయిట్ లాస్ అవ్వచ్చు అంటున్నారు నిపుణులు. బరువు తగ్గే క్రమంలో అన్ని రకాల జాగ్రత్తలు పాటించడం వల్లనే మంచి ఫలితాలు పొందగలుగుతారని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా బరువు తగ్గాలనుకునే వారు ప్రతిరోజు తప్పకుండా ఫైబర్ అతిగా ఉండే ఆహార పదార్థాలు మాత్రమే తీసుకోవలసి ఉంటుందని సూచిస్తున్నారు. బరువు తగ్గాలనుకునేవారు తప్పకుండా కొన్ని రకాల డ్రింక్స్ తాగడం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.బరువు తగ్గాలని ప్రయత్నించే ప్రతిరోజూ ఉదయాన్నే నిమ్మరసం, తేనె గోరువెచ్చని నీటిలో కలుపుకొని తాగడం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. నిమ్మరసం, తేనె గోరువెచ్చని నీటిలో కలుపుకొని తాగడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ పరిమాణాలు కూడా తగ్గిపోతాయి. ఇలా ప్రతిరోజు ఈ నీటిని తాగడం వల్ల ఎలాంటి దీర్ఘకాలిక వ్యాధులైన దరిచేరమని కొంతమంది ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పరగడుపున ఒక నిమ్మకాయ రసం గ్లాసుడు నీళ్లలో కలుపుకుని కొంచెం తేనె వేసుకుని తాగడం వల్ల అధిక బరువు సమస్యతో ఇబ్బంది పడుతున్న వారికి మేలు చేస్తుంది. క్రమంగా ఈ అలవాటు మీ బరువును కంట్రోల్ చేస్తుంది. త్వరలోనే బరువు తగ్గుతారు. ఈ అలవాటు వల్ల రోజంతా ఉత్సాహంగా చలాకీగా ఉంటుంది. నిమ్మకాయ వల్ల నోటి అరుచి, పైత్యం తగ్గుతాయి. ప్రతిరోజు నిమ్మరసం తాగడం వల్ల శరీరంలో ఉన్న అధిక వేడి సైతం దూరం చేస్తుంది.

# సాయంత్రం 6 గంటలలోపు డిన్నర్ చేయడం వల్ల ఇన్ని లాభాలా..?

సినిమా హీరోయిన్లు, కొంతమంది సెలబ్రిటీలు సాయంత్రం 6 లోపే డిన్నర్ పూర్తి చేస్తారట. ఇలా త్వరగా డిన్నర్ పూర్తి చేయడం వల్ల తాము మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉన్నట్లు వారే స్వయంగా వెల్లడించిన సందర్భాలు కూడా అనేకం వార్తాల్లో వింటూ ఉంటాం.. అయితే, నిజంగానే సాయంత్రం 6గంటల లోపుగా డిన్నర్ పూర్తి చేయటం వల్ల ఎలాంటి లాభాలు ఉన్నాయి..?ఆరోగ్య నిపుణులు అభిప్రాయం ప్రకారం.. సాయంత్రం 6 లేదా 7 గంటలలోపు డిన్నర్ ముగించేవారు యవ్వనంగా, ఆరోగ్యంగా ఉంటారని అనేక పరిశోధనలు చెబుతున్నాయి. అందుకే రాత్రి 6 గంటలలోపు రాత్రి భోజనం ముగించాలని నిపుణులు



సూచిస్తున్నారు. సాయంత్రం 6 లోపు భోజనం చేయడం వల్ల పడుకునే లోపే ఆహారం పూర్తిగా జీర్ణం అవుతుంది. దీని వల్ల అజీర్తి, మలబద్దకం, ఉబ్బరం వంటి సమస్యలు రావు. బరువు తగ్గేందుకురాత్రిపూట త్వరగా భోజనం చేయడం వల్ల కేలరీలు ఎక్కువగా బర్న్ అవుతాయి. అదే లేటుగా తింటే కొవ్వు పేరుకుపోతుంది. ఇది బరువు పెరగడానికి కారణం అవుతుంది.నిద్రరాత్రిపూట త్వరగా భోజనం చేయడం వల్ల జీర్ణ వ్యవస్థపై భారం పడదు. దీని వల్ల శరీరానికి కావాల్సిన విశ్రాంతి లభిస్తుంది. దీంతో నిద్ర బాగా పడుతుంది. నిద్రలేమి తగ్గుతుంది. షుగర్ కంట్రోల్‌సాయంత్రం పూట త్వరగా డిన్నర్ చేయడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. డయాబెటిస్ రిస్క్ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంరాత్రిపూట తొందరగా తినడం వల్ల గుండె ఆరోగ్యంగా మారుతుంది. లేటుగా తింటే బీపీ, కొలెస్ట్రాల్ లెవెల్స్ పెరుగుతాయి. ఇవి గుండె జబ్బులకు కారణం అవుతాయి. యాసిడ్ రిఫ్లెక్స్‌పడుకునే ముందు తినడం వల్ల ఫుడ్ సరిగా జీర్ణం అవ్వదు. దీంతో యాసిడ్ రిఫ్లెక్స్, గుండెలో మంట వంటి సమస్యలు వస్తాయి. 6లోపు డిన్నర్ చేస్తే ఈ సమస్యలు రావు. ఆకలి కంట్రోల్‌రాత్రిపూట త్వరగా తినడం వల్ల అతిగా తినడం కంట్రోల్ అవుతుంది. ఫుడ్ క్రేవింగ్స్ తగ్గుతాయి. ఆకలి కంట్రోల్ అవుతుంది. దీంతో ఓవరాల్ హెల్త్ మెరుగుపడుతుంది. మానసిక ఆరోగ్యంరాత్రిపూట త్వరగా తినడం వల్ల బాగా నిద్రపడుతుంది. దీని వల్ల శక్తి స్థాయిలు పెరుగుతాయి. ఒత్తిడి తగ్గుతుంది. మానసికంగా ఆరోగ్యంగా ఉండొచ్చు.

# రోజూ గుప్పెడు తింటే వారంలో మ్యాజిక్ చూస్తారు..

బ్లూ బెర్రీలు.. బెర్రీ జాతికి చెందిన ఈ పండ్లు చూసేందుకు ద్రాక్షలా చిన్నగా ఉండి.. తియ్యటి రుచిని కలిగి ఉంటాయి. పుష్కలమైన పోషకాలు నిండి ఉన్నందున వీటిని పోషకాలకు పవర్ హౌస్ అని కూడా చెబుతుంటారు. వీటిని ఎక్కువగా స్మూథీల్లో వేసుకొని తీసుకుంటారు. క్రమం తప్పకుండా వారం రోజుల పాటు ఈ బ్లూ బర్రీలు తినటం వల్ల మీరు ఊహించని ఆరోగ్య ప్రయోజనాలు పొందుతారని నిపుణులు చెబుతున్నారు. బ్లూబెర్రీస్ రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయ పడతాయి. దీంతో గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి. కడుపు చుట్టూ ఉన్న కొవ్వును, బెల్లీ ఫ్యాట్ కరిగించడానికి చక్కటి ఔషధంగా బ్లూబెర్రీస్ దోహదం చేస్తాయి. బ్లూబెర్రీస్ మూత్ర విసర్జనలో సమస్యలను తగ్గిస్తాయి. మూత్రపిండాల నుంచి విషాన్ని బయటకు పంపేందుకు దోహదం చేస్తుంది. డయాబెటీస్‌తో బాధపడుతున్నవారు బ్లూబెర్రీస్ హ్యాపీగా తినొచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఇది వారిలో ఇన్సూలిన్ నిరోధకతను మెరుగు చేస్తుంది. బ్లూబెర్రీస్‌లో ఉండే అధిక ఆల్కలాయిడ్ కంటెంట్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది టైప్ 2 డయాబెటీస్‌తో బాధపడేవారు తప్పక తీసుకోవాలని అంటున్నారు. ఈ పండ్లలో సమృద్ధిగా లభించే ఫైబర్ జీర్ణక్రియను సులభతరం చేస్తుంది. జీర్ణ సమస్యలను నయం చేస్తుంది. కీళ్లనొప్పులు, ఆస్తమా, కడుపునొప్పి, వాంతులు వంటి సమస్యలకు కూడా బ్లూబెర్రీ చక్కటి ఔషధంగా ఉపయోగపడుతుంది. బ్లూబెర్రీస్ కండరాలను బలోపేతం చేయడానికి.. మెదడు కార్యకలాపాలను ప్రేరేపిస్తాయి. మెదడు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అంతేకాదు.. వెయిట్ లాస్ జర్నీలో ఉన్నవారు బ్లూబెర్రీస్ తినటంవల్ల మంచి ఫలితం ఉంటుంది. పైగా, ఇది శరీరానికి మంచి హైడ్రేషన్ అందిస్తుంది. బ్లూబెర్రీస్‌లోని విటమిన్ సీ, ఈ కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయపడతాయి. ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి మెరిసే.. ఆరోగ్యకరమైన చర్మాన్ని అందిస్తాయి. బ్లూ బెర్రీస్ మధుమేహాన్ని నివారించడమే కాకుండా చర్మాన్ని అందంగా ఉంచుతుంది. ఇందులో ఆంథోనిసైనిన్స్ అనే పవర్‌ఫుల్ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది ఫ్రీ ర్యాడికల్ డ్యామేజ్ కాకుండా కాపాడతాయి. అలాగే, కంటి చూపును కూడా మెరుగు చేస్తాయి.

# సినిమా



## బడ్జెట్ చెప్తే ఐటీ వాళ్లు మా ఆఫీస్‌కి వస్తారు

మంచు విష్ణు హీరోగా నటించి, భారీ బడ్జెట్‌తో నిర్మించిన సినిమా 'కన్నప్ప'. ఈనెల 27న థియేటర్లలోకి రానుంది. కొన్నిరోజుల క్రితం ఈ మూవీకి సంబంధించిన హార్డ్ డిస్క్ దొంగతనానికి గురవడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్ అయింది. అది దొరికిందా లేదా అనేది పక్కనబెడితే విష్ణు ఇప్పటికే ప్రమోషన్స్ మొదలుపెట్టేశాడు. ఈ క్రమంలోనే తెలుగులో రౌండ్ టేబుల్ పేరుతో ఓ ఇంటర్వ్యూ ఇచ్చాడు. ఇందులో కన్నప్ప బడ్జెట్ గురించి ఆసక్తికర విషయాల్ని వెల్లడించాడు. కన్నప్ప సినిమాకు బడ్జెట్ ఎంతయిందని ఇంటర్వ్యూయర్ అడగ్గా.. కచ్చితంగా మూడంకెల ఖర్చు అయిందని విష్ణు చెప్పుకొచ్చాడు. అయితే రూ.100 కోట్లు అయిందా? రూ.200 కోట్లు అయిందా? అని మరోసారి అడగ్గా.. ఈ ఏడాది ఇప్పటికే రిలీజైన చిత్రాల కంటే తమ 'కన్నప్ప' ఎక్కువని పేర్కొన్నడు. అలానే ఈ ఏడాదిలోనే విడుదలయ్యే పవన్ కల్యాణ్ 'ఓజీ' కంటే తమ మూవీ బడ్జెట్ ఎక్కువని క్లారిటీ ఇచ్చాడు. ఎంతో చెబితే ఐటీ వాళ్లు.. తన ఆఫీస్‌కి వస్తారు? ఎందుకు ఈ గొడవ? అని విష్ణు చెప్పుకొచ్చాడు. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కన్నప్ప సినిమా తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని గతంలో చెప్పిన మంచు విష్ణు.. గత కొన్నేళ్లుగా ఈ మూవీపైనే ఉన్నాడు. ఇందులో మంచు విష్ణు హీరో కాగా.. ప్రభాస్, మోహన్ లాల్, మోహన్ బాబు, కాజల్ తదితర స్టార్స్ ఇందులో నటించారు. దీంతో మూవీపై కాస్తంత బజ్ ఉంది. కానీ చాన్నాళ్ల క్రితం టీజర్ రిలీజైనప్పుడు మాత్రం కాస్త గట్టిగానే ట్రోలింగ్ వచ్చింది. కానీ తర్వాత మరో టీజర్ విడుదల చేసినప్పుడు మాత్రం అది కాస్త తగ్గిందని చెప్పొచ్చు. మరికొన్ని రోజుల్లో థియేటర్లలోకి రానున్న 'కన్నప్ప'.. విష్ణు కెరీర్‌ని ఎలా మారుస్తుందో చూడాలి?

## మైత్రీ మూవీ మేకర్స్ '8 వసంతాలు' నుంచి ఇంట్రెస్టింగ్ అప్‌డేట్

టాలీవుడ్ యువ దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం '8 వసంతాలు దాదాపు 7 సంవత్సరాల తర్వాత మెగాఫోన్ పట్టిన ఈ దర్శకుడు ప్రస్తుతం లేడీ ఓరియెంటెడ్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. '8 వసంతాలు సినిమాను టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై రవి శంకర్ నిర్మిస్తుండగా.. ఈ సినిమాలో మ్యాడ్ చిత్రంతో గుర్తింపు తెచ్చుకున్న అనంతిక సనిల్ కుమార్ లీడ్ రోల్‌లో నటిస్తుంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసిన చిత్రయూనిట్ తాజాగా మరో అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ సినిమా నుంచి 2వ టీజర్‌ను విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ వెల్లడించింది. జూన్ 7న మధ్యాహ్నం 3:33 గంటలకు ఈ మూవీ నుంచి రెండవ టీజర్‌ను పంచుకోబోతున్నట్లు మైత్రీ ప్రకటించింది. ఇక ఈ సినిమాను జూన్ 20న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ చిత్రంలో అనంతిక సనీల్ కుమార్ శుద్ధి అయోధ్య అనే మార్షల్ ఆర్ట్స్ యోధురాలిగా కనిపించబోతుంది. ఇక ఈ సినిమా కథ విషయానికి వస్తే.. 365 రోజులని అంకెలతో కొలిస్తే ఒక సంవత్సరం%ా% అదే అనుభవాలతో కొలిస్తే ఒక వసంతం. 8 వసంతాలు అంటే '8 స్ప్రింగ్స్' ఇది 8 సంవత్సరాల కాలంలో కాలక్రమానుసారంగా సాగే కథనం, ఒక అందమైన యువతి జీవితంలోని ఒడిదుడుకులు, ఆసక్తికరమైన ప్రయాణాన్ని ఎక్స్ ఫ్లోర్ చేయనుంది.






## హరిహర వీరమల్లు వాయిదా.. దానివల్లే ఆలస్యమన్న నిర్మాత

జూన్‌లో రిలీజవుతున్న పెద్ద సినిమాల్లో హరిహర వీరమల్లు ఒకటి. జూన్ 12న ఈ మూవీ విడుదల కావాల్సి ఉంది. కానీ అది అయ్యే పనిలా కనిపించడం లేదని చాలారోజులగా ప్రచారం జరుగుతోంది. చివరకు అదే నిజమైంది. ఇప్పటికే పలుమార్లు సినిమాను పోస్ట్‌పోన్ చేసిన చిత్రబృందం తాజాగా మరోసారి మూవీని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. కొత్త రిలీజ్ డేట్‌ను త్వరలోనే ప్రకటిస్తామని నిర్మాత ఏ.ఎం రత్నం వెల్లడించాడు.

వాయిదా తప్పట్లేదు

జూన్ 12న సినిమా మీ ముందుకు తీసుకురావడానికి ఎంతగానో ప్రయత్నించినప్పటికీ అది కుదర్లేదని పేర్కొన్నాడు. తప్పనిసరి పరిస్థితుల్లో వాయిదా వేయక తప్పడం లేదన్నాడు. హరిహర వీరమల్లును మరింత గొప్పగా మలచాలన్నదే తమ ప్రయత్నం అని, ప్రతి ఫ్రేమ్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, అద్భుతమైన చిత్రంగా మలిచే ప్రయత్నంలో నిమగ్నమై ఉన్నామని వివవరణ ఇచ్చాడు. దీనికోసమే మరికాస్త సమయం అవసరమవుతుందని, అందరి ఎదురుచూపులకు బహుమతిగా గొప్ప చిత్రాన్ని అందిస్తామని హామీ ఇచ్చాడు.

ఎప్పటికీ గుర్తుండిపోయేలా..


ప్రతి దృశ్యం ఆశ్చర్యపరిచేలా, ప్రతి శబ్దం ప్రతిధ్వనించేలా, ప్రతి సన్నివేశం ఎప్పటికీ గుర్తుండిపోయేలా చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నామన్నాడు.. త్వరలో ట్రైలర్‌తోపాటు కొత్త విడుదల తేదీ ప్రకటిస్తాం అని తెలిపాడు. హరిహర వీరమల్లు సినిమాకు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్నారు. కీరవాణి సంగీతం అందిస్తున్నారు.



## బాహుబలి రీరిలీజ్.. రెండు పార్ట్‌లని ఒక్క పార్ట్‌గా ..

ప్రస్తుతం రీరిలీజ్‌ల ట్రెండ్ టాలీవుడ్ చాలా ఎక్కువైంది. పాత సినిమాలని ప్రత్యేక సందర్భాలలో రిలీజ్ చేస్తూ ఉండడం మనం చూస్తూనే ఉన్నాం. ఇప్పుడు తెలుగు సినిమాను ప్రపంచ వ్యాప్తి చేసిన బాహుబలి సినిమాని కూడా రీరిలీజ్ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ మధ్య మహేష్ బాబు ఖలేజా రీరిలీజ్ చేయగా, ఈ మూవీకి భారీ స్పందన వచ్చింది. ఆ సినిమా సుమారు రూ.10 కోట్ల కలెక్షన్లను అందుకొని అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇప్పటికీ ఖలేజా థియేటర్లలో ఆడుతుంది. అంతక ముందు ప్రభాస్ వర్షం సినిమా రాగా, దానికి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలోనే బాహుబలి సినిమాను కూడా రీరిలీజ్ చేయాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ప్రభాస్ హీరోగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన బాహుబలి ఫ్రాంచైజ్ రెండు భాగాలుగా విడుదలై, ప్రపంచవ్యాప్తంగా భారీ వసూళ్లను రాబట్టింది. ఈ సినిమాల క్రేజ్ ఇప్పటికీ ఏ మాత్రం తగ్గలేదు. బాహుబలి సినిమాల రీరిలీజ్ చేస్తే బాగుంటుందని పలు సందర్భాలలో ఫ్యాన్స్ తమ అభిప్రాయాలు చెప్పుకొచ్చారు. బాహుబలి సినిమాలను అక్టోబర్ 2025లో థియేటర్లలో రీ రిలీజ్ చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. అయితే ఫ్యాన్స్ కోసం టీమ్ ఓ ప్లాన్ వేసింది. బాహుబలి రెండు భాగాలను కలిపి ట్రిమ్డ్ వెర్షన్‌గా ప్రేక్షకుల ముందుకు తెచ్చే ఆలోచన చేస్తున్నారట. ఈ నిర్ణయం సినిమాను కొత్తగా అనుభవించాలనుకునే ప్రేక్షకులకు మరింత వినోదం అందిస్తుంది. బాహుబలి రెండు పార్టుల్లోని అనవసర సీన్స్ ను తీసేసి, బాగా ఇంట్రెస్టింగ్ ఎపిసోడ్స్ ను మాత్రమే ఉంచి ఓ భాగంగానే రిలీజ్ చేయాలని చూస్తున్నారట. ఇప్పటికే ఎడిటింగ్ వర్క్ ను కూడా మొదలుపెట్టారని అంటున్నారు. ఈ వార్తలు నిజమైతే బాహుబలిని ఒకే కథగా ప్రేక్షకులకి ముందుకు వచ్చి రీరిలీజుల్లో కూడా ట్రెండ్ సృష్టించడం ఖాయం అంటున్నారు. బాహుబలి సినిమా తరువాత టాలీవుడ్ పేరు మారు మోగిపోయిన విషయం తెలిసిందే. ఈ మూవీ తరువాత ఎన్ని పాన్ ఇండియా సినిమాలు వచ్చినా.. బాహుబలి పేరు మాత్రం చరిత్రలో అలా నిలిచిపోతుంది.

## వెట్రిమారన్ 'వాడివాసల్' నుంచి తప్పుకున్న సూర్య?



రెట్రో సినిమాతో ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చాడు నటుడు సూర్య. భారీ బడ్జెట్‌తో వచ్చిన ఈ చిత్రం మిశ్రమ స్పందనలకు అందుకుంది. అయితే ఈ సినిమా అనంతరం వరుస సినిమాలను లైన్‌లో పెడుతున్నాడు సూర్య. ఆయన నటిస్తున్న చిత్రాలలో ఆర్జే బాలాజీ చిత్రంతో పాటు వెట్రిమారన్ వాడివాసల్, వెంకీ అట్లూరి చిత్రాలు ఉన్నాయి. సూర్య కెరీర్‌లో 45 సినిమాగా వస్తున్న ఆర్జే బాలజీ చిత్రం అటు మైథాలాజీతో పాటు యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తుంది. ఇదే కాకుండా వెంకీ అట్లూరితో తన 46వ సినిమా చేస్తున్నాడు సూర్య. ఇదిలావుంటే వెట్రిమారన్ దర్శకత్వంలో వాడివాసల్ అనే సినిమా కూడా సైన్ చేశాడు సూర్య. అయితే తాజాగా ఈ ప్రాజెక్ట్ నుంచి సూర్య తప్పుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. తాజా వార్తల ప్రకారం వెట్రిమారాన్ తన తర్వాతి ప్రాజెక్ట్ శింబుతో చేయబోతున్నట్లు తెలుస్తుంది. అయితే ఇది వాడివాసల్ సినిమానా లేదా కొత్త ప్రాజెక్టా అనేది తెలియాల్సి ఉంది. అయితే, శింబు కూడా ప్రస్తుతం చాలా బిజీగా ఉన్నారు. ఇప్పటికే కమల్ హాసన్ థగ్‌లైఫ్‌లో నటించిన శింబు ప్రస్తుతం మూడు ప్రాజెక్ట్‌లను ఒకే చేశాడు. ఇందులో డ్రాగన్ దర్శకుడు అశ్వత్ మారిముత్తుతో ఒక సినిమా కాగా.. దేశింగు పెరియసామి, రామ్‌కుమార్ బాలకృష్ణన్ దర్శకత్వంలో సినిమాలు చేయనున్నాడు. మరోవైపు వాడివాసల్ ఆగిపోయిందా.. లేదా వాయిదా పడిందా అనే దానిపై క్లారిటీ రావాల్సి ఉంది. 'వాడివాసల్' ప్రాజెక్ట్ చాలా కాలంగా ప్రీ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటున్న విషయం తెలిసిందే. జల్లికట్టు నేపథ్యంతో తెరకెక్కనున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొనగా.. దీనికోసం సూర్య జల్లికట్టు శిక్షణ కూడా తీసుకున్నాడు. ఈ సినిమాను వీ క్రియేషన్స్ పతాకంపై కలైపులి ఎస్ థాను నిర్మించనున్నారు.

# రైతాంగ ప్రయోజనాలకు ఎప్పటికైనా కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష

-మొదటిపేజీ తరువాయి

హరీశ్ రావు తెలంగాణ భవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'తెలంగాణ ఉద్యమానికి శీర్షిక నీళ్లు, నిధులు, నియామకాలు. అందుకే పదేండ్ల కేసీఆర్ ప్రభుత్వం ఈ మూడు రంగాల్లో సంపూర్ణమైన న్యాయం చేసింది. నీళ్ల విషయంలో కృష్ణా, గోదావరిలో ప్రతినీటి బొట్టును ఒడిసిపట్టి చుక్క నీటిని వదలకుండా కాళేశ్వరం లాంటి ప్రాజెక్టును కాలంతో పోటీపడి కట్టినా, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని దాదాపు 90 శాతం పూర్తిచేసినా, సీతారామ ప్రాజెక్టును కూడా 90 శాతం పూర్తిచేసి తెలంగాణ రైతాంగం ప్రయోజనం కోసం కేసీఆర్ సర్కారం నిరంతరం పనిచేసింది. కానీ నేడు నీళ్లు, నిధులు, నియామకాలు అనే శీర్షిక ఎక్కడో పోయింది. ఇవాళ రాష్ట్రంలో జరుగుతున్న నిందలు, దందాలు, చందాలు. బీఆర్ఎస్ మీద నిందలు, బిల్డర్లు కాంట్రాక్టర్లతో దందాలు, రాహుల్ గాంధీకి చందాలు.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పని ఇది. నిస్సిగ్గుగా రాష్ట్ర ముఖ్యమంత్రి గానీ, బీజేపీ నీళ్ల విషయంలో చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడానికి హరీశ్‌రావు వివరంగా సమాచారం అందిస్తారు.గుజరాత్‌లో మార్బీ అనే ప్రాంతంలో ఒక పెద్ద బ్రిడ్జి కూలి పోయి 140 మంది చనిపోయినా ఏ ఎన్‌డీఎస్‌ఏ పోదు, ఏజెన్సీ పోదు. ఆ 140 మంది చావులకు ఫలానావాడు బాధ్యుడని ఏ ఏజెన్సీ గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ మాట్లాడదు. బీహార్‌లో నాలుగు రోజులకి ఒక బ్రిడ్జి కూలిపోతున్నా అడిగే నాథుడు లేడు. అదే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోయి రూ.100 కోట్లు నష్టం జరిగితే ఎన్‌డీఎస్‌ఏ రాదు, ఎవడు రాడు. అలానే అవినీతి, కమీషన్ల కక్కుర్తితో ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలిపోయి 8 మంది చనిపోయినా.. ప్రమాదం జరిగి 100 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డి, కేంద్రంలో ఉండే ఒక్క మంత్రి ఒక్క మాట కూడా మాట్లాడరు. ఎవరూ బాధ్యత



తీసుకునేవారు లేరు. అలాగే వట్టెం పంప్ హౌస్ మునిగిపోతే దాని గురించి మాట్లాడే వాళ్ళు లేరు, పెద్ద వాగు ప్రాజెక్ట్ రెండు సార్లు కొట్టుకు పోయినా అడిగేవాడు లేడు.కానీ కాళేశ్వరంలో 100 కాంపోనెంట్లు ఉంటే ఒక్క మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లలో ఒక దగ్గర పగుళ్లు వస్తే దాన్ని పట్టుకొని దున్నపోతు ఈనిందని కాంగ్రెస్ వాడు అంటే దాన్ని పట్టుకొని దుడ్డెని కట్టేయమని బీజేపీ వాళ్లు రెండు రోజుల్లో ఎన్‌డీఎస్‌ఏ రిపోర్టును వారి పార్టీ ఆఫీసులో తయారు చేశారు ప్రజలను భ్రమింపచేసే ప్రయత్నం చేశారు. దానికి తిరుగులేని విధంగా ఎల్ అండ్ టీ సంస్థ ఎన్‌డీఎస్‌ఏ నివేదికను తిరస్కరిస్తున్నామని స్పష్టం చెప్పింది. అది చెత్తబుట్టలో పడేయడానికి తప్ప ఎందుకు పనికిరాదని చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీని కట్టిన సంస్థ పనికిరానిదైతే కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని అదే సంస్థతో ఎందుకు కట్టించావని రేవంత్ రెడ్డిని అడుగుతున్నా. కాంగ్రెస్ కార్యాలయాన్ని కూడా తెలంగాణ నుంచి పోయిన మూటలతో కట్టారని అందరికీ తెలుసు. వాస్తవాలు తెలియజెప్పడానికి, కాంగ్రెస్, బీజేపీలు కుమ్మక్కై నీళ్లిచ్చిన కేసీఆర్ మీద, నీళ్లిచ్చి కన్నీళ్లు తుడిచిన కేసీఆర్ ప్రభుత్వంపైన అభాండాలు వేసే ప్రయత్నం చేస్తున్నారు. కమిషన్ పేరుతో నాటకాలు ఆడుతున్న విషయంలో వాస్తవాలను బట్టబయలు చేయడానికే హరీశ్ రావును తానే కోరాను. ఈ పరంపరలో ఇది మొదటి మీటింగ్. డాలస్, లండన్‌లో చాలామంది ఎన్‌ఆర్‌ఐలు తమకు కూడా వివరాలు చెప్పాలని, మేము కూడా సోషల్ మీడియాలో చెప్తామన్నారు. ఈ విషయంలో ఒకడేమో బట్టకాల్చి మీదేస్తుంటే.. మరొకడేమో తానా అంటే తందానా అంటున్నడు. కాంగ్రెస్, బీజేపీ ఇద్దరు కలిసి తెలంగాణ బొండిగ పిసికే ప్రయత్నం చేస్తున్నరు. తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేసిన పనిని కావాలని అపవాదులు వచ్చేవిధంగా అనుమానాలు కలిగేలా ప్రచారం చేస్తున్నరు, వాస్తవాలు చెప్పాలని కోరారు. జిల్లాల్లో కూడా ఇలాంటి మీటింగ్‌లు ఏర్పాటు చేస్తాం. ఇది మొదటి ప్రయత్నం కాదు. ఇప్పటికే మేడిగడ్డం పోయాం. దానిని వెంటనే రిపేర్ చేయాలని, నీళ్లిచ్చే అవకాశం ఉన్నా ఇవ్వడం లేదని ఎన్‌డీఎస్‌ఏ యాక్ట్ కూడా చూపెట్టాం. ఓనరే రిపేర్ చేయాలని అందులో ఉంది. ప్రభుత్వం దానిని ఇప్పటికీ పట్టించుకోవడం లేదు. రైతుల పొలాలను ఎండబెడుతున్నది. ఈ విషయంలో ప్రభుత్వం తన వైఖరిని చెప్పాలి. గోదావరి జలాల విషయంలో ఏపీ అనుమతుల్లేకుండా కడుతున్న ప్రాజెక్టు మీద ముఖ్యమంత్రి మాట్లాడడు, బీజేపీ కేంద్ర మంత్రులు మాట్లాడరు, కాంగ్రెస్ బీజేపీ వాళ్లు నోరు తెరవరు. అందుకే గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర రైతాంగానికి, రైతాంగ ప్రయోజనాలకు ఏనాటికైనా కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష.' అని కేటీఆర్ అన్నారు.

# కాంగ్రెస్‌లో కొత్త వర్సెస్ పాత

**హైదరాబాద్ :** అక్కడ నేతల మధ్య అంతర్గత కుమ్ములాటలు.. ఇక్కడ క్యాడర్‌లో కన్ఫ్యూజన్. కొత్త నేతలతో పాత నేతల లొల్లి.. వీటికి పరిష్కారం వెతకండి అంటూ సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి చేరేలా కార్యాచరణ రూపొందించాలన్నారామె. గత పదిరోజులుగా తెలంగాణలో మకాం వేశారు కాంగ్రెస్ రాష్ట్ర వ్యవ హారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్. పార్టీ నేతలతో మీనాక్షి వరుస సమీక్షలు నిర్వహించారు. వారి అభిప్రాయాలను తీసుకున్నారు. ఉమ్మడి జిల్లాలకు కొంతమంది అబ్జర్వర్స్‌ను నియమించి.. పార్లమెంట్, అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా మంతనాలు జరిపారు. వారి సమస్యలను, సూచనలను నోట్ చేసుకున్నారు జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లిన మీనాక్షి ఆయనతో కీలక విషయాలను చర్చించారు. పదిరోజుల పాటు నేతలతో మాట్లాడిన విషయాలను వివరించారు. చాలా నియోజకవర్గాల్లో నేతలు పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నారు. కొత్తగా కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన నేతల వల్ల పాత నేతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. ఆధిపత్యపోరుతో పార్టీ క్యాడర్ ఇబ్బందులు పడుతున్నారని రేవంత్‌కు చెప్పారు మీనాక్షి. చాలా నియోజకవర్గాల్లో కాంగ్రెస్ సోషల్ మీడియా టీమ్ బలహీనంగా ఉందన్నారు నటరాజన్. ప్రభుత్వ పథకాలను నేతలు ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోతున్నారన్నారామె. ఈ సమస్యలన్నింటికి పరిష్కార మార్గాలు చూపాలని రేవంత్‌కు తెలిపారు మీనాక్షి.మరోవైపు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 15 రోజులకోసారి మంత్రివర్గ సమావేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ప్రతి నెలలో మొదటి, మూడవ శనివారం రోజున మంత్రివర్గ సమావేశం నిర్వహించాలని భావిస్తున్నారు. విధానపరమైన నిర్ణయాల విషయంలో ఆలస్యం కాకుండా ఉండేందుకే ఈ నిర్ణయమన్నారు సీఎం రేవంత్.
మీనాక్షి నటరాజన్ సమీక్షల్లో చాలా మంది నేతలు జిల్లాలు, నియోజకవర్గాల్లో ఒక నేతపై మరొక నేత ఫిర్యాదులు చేసుకున్నారు. దాంతో పాటు ఆధిపత్యపోరుకు సంబంధించి ఫిర్యాదులు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి సంబంధించి జిల్లాలు,



నియోజకవర్గాల్లో నేతలు సోషల్ మీడియాలో చాలా వీక్‌గా ఉన్నారని, చాలా మందికి సోషల్ మీడియాపై అవగాహన లేదని, ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలకు సంబంధించి వివరాలు తెలియవని, వాటిపై వారికి అవగాహన లేకపోవవడంతో జనాలకు వివరించలేకపోతున్నారని మీనాక్షికి ఫిర్యాదులు అందాయి. అన్ని విషయాలను ఆమె సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. ఈ సమస్యలన్నింటికి పరిష్కార మార్గాలు చూపవలసిందిగా ఆమె సీఎంను కోరారు. అలాగే కొత్తగా కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన నేతల వల్ల పాత నేతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారని దీనికి చెక్ పెట్టాలని మీనాక్షి నటరాజన్ భావిస్తున్నారు. వీటన్నింటికి సంబంధించిన విషయాలను సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు.తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రతినెలా రెండుసార్లు కేబినెట్ సమావేశాలు నిర్వహించనుంది. 15 రోజులకోసారి మంత్రివర్గ సమావేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. విధానపరమైన నిర్ణయాల విషయంలో ఆలస్యం లేకుండా వేగం పెంచాలని.. అందుకే రెండు మూడు నెలలకోసారి కాకుండా క్షేత్రస్థాయిలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులపై క్రమం తప్పకుండా కేబినేట్‌లో సమీక్ష చేయాలని నిర్ణయించారు. మంత్రులతో ఎప్పటికప్పుడు చర్చించేందుకు వీలుగా రెండు వారాలకోసారి మంత్రి వర్గ సమావేశం ఉండేలా ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రతి నెలలో మొదటి, మూడవ శనివారం రోజున మంత్రివర్గ సమావేశం నిర్వహించేందుకు ఆలోచన చేస్తున్నారు. కాగా ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఇప్పటి వరకు 17 సార్లు కేబినేట్ భేటీలు జరిగాయి.

# ఆఫీసులో ఉద్యోగుల ముద్దులు..

**వరంగల్ :** ప్రభుత్వం ఉద్యోగం ఇచ్చి, జీతం ఇచ్చి.. పనులు చేయండ్రా అని పంపితే .. వారు చేస్తున్న పనులు మాత్రం వేరే ఉన్నాయి. కుర్చీలో కూర్చుని పని చేయకుండా.. తోటి ఉద్యోగినితో ముద్దు ముచ్చట్లు పెట్టుకుంటున్నాడు. ఇద్దరూ కొత్తగా చేరిన వారే. ప్రేమలో ఉన్నారో.. దోమలు కుడుతున్నాయని కంగారు పడుతున్నారో కానీ.. ఉద్యోగానికి వచ్చినప్పటి నుండి అదే పని. దాంతో చిరాకేసిన కొంత మంది కిటికీ నుంచి వీడియో తీసి.. వారి బాగోతాన్ని సోషల్ మీడియాలో పెట్టారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్యాలయంలో ఈ ఘటన జరిగింది. విధులు నిర్వహించాల్సిన వీరు ముద్దు ముచ్చట తో రాసలీలల్లో మునిగిపోయారు. నిత్యం వేలాది మంది ప్రజలు వివిధ పనులకోసం కార్పొరేషన్ కార్యాలయానికి వస్తూంటారు. వారు అదే పనిగా తిరగడం తప్ప పనులు కావు. ఎందుకంటే.. ఉద్యోగులు ఇలాంటి పనులు చేస్తూంటారు. కార్పొరేషన్ కార్యాలయంలోని ఎకౌంట్స్ విభాగంలో రెగ్యులర్ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఆ ఇద్దరూ అకౌంట్స్ సరి చేసుకోవడానికే సమయం ఉండదు. ఇక ఇతర పనులు ఎక్కడ చేస్తారు. బిల్లులు రావాల్సిన వారు.. మంజూరు కావాల్సిన వారు అదేపనిగా కార్యాలయం చుట్టూ తిరుగుతూనే ఉంటారు. పనులు కావు. వీరినిర్వాకాలు చూసి చాలా మంది గుట్టు బయట పెట్టాలనుకున్నారు. రాసలీలల్లో మునిగిపోయిన సమయంలో కార్యాలయానికి వచ్చిన ఎవరో వీడియో చిత్రీకరించారు. అయితే ఈ ఘటన బుధవారం సాయంత్రం చోటు చేసుకోగా ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. రాసలీలల పై ఇద్దరు ఉద్యోగులను ఉన్నతాధికారులు మందలించారు.ఈ ఉద్యోగుల అనుచిత ప్రవర్తన మొదట ఉన్నతాధికారుల దృష్టికి వచ్చినప్పుడు, వారిని కేవలం మందలించి విడిచిపెట్టినట్లు సమాచారం. అయితే, ఈ హెచ్చరికలను వారు ఏ మాత్రం లెక్కచేయకుండా, తమ తీరును మార్చుకోకపోవడం విస్మయానికి గురిచేస్తోంది. కార్యాలయ ప్రాంగణాన్ని తమ వ్యక్తిగత ప్రవర్తనలకు వేదికగా మార్చుకోవడం పట్ల తోటి ఉద్యోగులు కూడా తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజా సేవకు అంకితం కావాల్సిన ప్రభుత్వ కార్యాలయాలు ఇలాంటి అసాంఘిక చేష్టలకు కేంద్రంగా మారడం బల్దియా గౌరవానికి భంగం కలిగిస్తుందని నగర ప్రజలు అభిప్రాయపడుతున్నారు.ఈ పరిస్థితిపై ఉన్నతాధికారులు ఇకనైనా కళ్ళు తెరిచి, తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని తోటి ఉద్యోగులు, నగర ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అనుచిత ప్రవర్తనకు పాల్పడిన వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం ద్వారా మాత్రమే ఇలాంటి ఘటనలను అరికట్టవచ్చని, కార్యాలయ వాతావరణంలో వృత్తిపరమైన ప్రమాణాలను పునరుద్ధరించవచ్చని సూచిస్తున్నారు. రాసలీలలు పాల్పడిన ఇద్దరి పై అధికారులు విచారణ చేపట్టారు. విచారణ అనంతరం చర్యలు తీసుకుంటారా.. లేక మందలించి వదిలేస్తారా వేచి చూడాలి.ఈ ఇద్దరూ ఉద్యోగులు కొత్తగా చేరిన వారని చెబుతున్నారు. తాము ప్రేమలో ఉన్నామని వారు సమర్థించుకునే ప్రయత్నం చేసినట్లుగా చెబుతున్నారు.

## తెలంగాణ కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఫిక్స్

-మొదటిపేజీ తరువాయి

ముగ్గురికి చోటు దక్కే అవకాశం ఉంది. అయితే ఈ ముగ్గురు ఎవరనే దానిపై ఉత్కంఠ నెలకొంది. మంత్రి వర్గంలో చోటు దక్కించుకునేందుకు అనేక మంది పోటీ పడుతున్నారు. ఎస్సీ సామాజిక వర్గం నేతలు, రెడ్డి సామాజిక వర్గం నేతలు మంత్రి వర్గంలో స్థానం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు ఎస్సీ సామాజికవర్గానికి కేబినెట్‌లో ప్రాధాన్యత లేదు. ముదిరాజ్‌లకు కచ్చితంగా అవకాశం ఇస్తానని గత ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అంతేకాకుండా మైనార్టీలకు కూడా కేబినెట్‌లో చోటు లభించలేదు. ఈ క్రమంలో రేపటి కేబినెట్ విస్తరణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలకు చోటు లభించే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఇక రేవంత్ కొత్త టీం ఎవరనేది రేపు (మే 8) తెలిసే అవకాశం ఉంది.

## ఏపీ గ్రీన్ కో ప్రాజెక్టు ఒక అద్భుతం

-మొదటిపేజీ తరువాయి

వాట్స్ సోలార్ పవర్, ఒక వెయ్యి మెగా వాట్స్ విండ్ పవర్, 1680 మెగా వాట్స్ జల విద్యుత్ ఉత్పత్తి చేసి పీక్ అవర్‌లో ఇతర రాష్ట్రాలకు సప్లై చేసేందుకు గ్రీన్ కో ప్రాజెక్టు సంసిద్ధంగా ఉందని భట్టి అన్నారు. గ్రీన్ కో ప్రాజెక్టులు దేశంలో ఇంకా రావాలని, వీటివల్ల దేశ జీడీపీ పెరుగుతుందని భట్టి స్పష్టం చేశారు. కాగా, జనవరిలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిన్నాపురంలోని గ్రీన్‌కో ప్రాజెక్టును సందర్శించారు. పనులను సమీక్షించారు. ఈ ప్రాజెక్టు వల్ల రాష్ట్రంతోపాటు దేశానికే మంచిపేరు వస్తుందని అన్నారు. ఇలాంటి సమీకృత ప్రాజెక్టు దేశంలో మరోచోట లేదని పవన్ చెప్పారు. హెలికాప్టర్ ద్వారా గ్రీన్‌కో సోలార్‌పవర్ ప్రాజెక్టును పవన్ పరిశీలించారు.

## కాళేశ్వరం కొట్టిన దెబ్బ.. ఆనాటి కథలు..

-మొదటిపేజీ తరువాయి

కాళేశ్వరం కమిషన్‌కు ఈటెల అసత్యాల వాంగ్మూలం ఇచ్చారన్నారు. కమిషన్ అడిగిన ప్రశ్నలకు ఈటెల పొంతనలేని సమాధానం ఇచ్చారని, ఆయన చెప్పిన సబ్ కమిటీ.. కాళేశ్వరం కోసం వేసింది కాదన్నారు. కాళేశ్వరంకు శాంక్షన్ ఇచ్చిన తర్వాత పెండింగ్ ప్రాజెక్టుల కోసం వేసిన సబ్ కమిటీ అదని తుమ్మల క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. ప్రాణహిత, దేవాదుల, కాంతలపల్లి, తుపాకుల గూడెం పనుల కోసం సబ్ కమిటీ వేశారని మంత్రి తుమ్మల అప్పటి బీఆర్ఎస్ పాలనా సమయంలో జరిగిన విషయాల్ని గుర్తు చేసుకున్నారు. ఆ సబ్ కమిటీ కాళేశ్వరం బ్యారేజీలపై ఎలాంటి నివేదిక ఇవ్వలేదని.. కాళేశ్వరం నిర్మాణానికి సబ్ కమిటీ ఆమోదం తెలిపిందనడం అబద్ధమని మంత్రి చెప్పారు. కాళేశ్వరం కేబినెట్ ఆమోదం పొందలేదని మంత్రి తుమ్మల తేల్చిచెప్పారు. 'కాళేశ్వరం ఎప్పుడూ కేబినెట్ ముందుకు రాలేదు. పరిపాలన అనుమతులతోనే కాళేశ్వరం అమలులోకి వచ్చింది. ఈటెల రాజేందర్ ప్రజలకు తప్పుడు సమాచారం ఇచ్చారు. కాళేశ్వరం ముందు ఈటలకు అబద్ధాలు ఆడాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది. ఈటెల పట్ల గౌరవం ఉంది. కానీ ఆయన ప్రకటన చూసిన తర్వాత కొంత బాధేసింది. నేను స్వయంగా కమిషన్‌కు సబ్ కమిటీ రిపోర్ట్‌ను ఇవ్వాలి అనుకుంటున్న. కమిషన్ వివాదంలోకి నన్ను ఎందుకు లాగాల్సి వచ్చిందో ఈటెలే చెప్పాలి. తుమ్మల కూడ కాళేశ్వరం కోసం సబ్ కమిటీ రిపోర్ట్ పై సంతకం చేశారని ఇచ్చిన వాగ్మూలం బాధాకరం. కాళేశ్వరం కేబినెట్ ఉమ్మడి నిర్ణయం అని చెప్పడం సరికాదు. హరీష్ రావు అబద్దాల హరీష్ రావుగా మారిపోయారు'. అని ఈటెల అన్నారు. కాళేశ్వరం కేబినెట్ ముందుకు వచ్చినట్లు రుజువు చూపించాలని ఆయన ఈటెలను డిమాండ్ చేశారు. కాగా, తుమ్మల గతంలో బీఆర్ఎస్ పార్టీలో ఉండే వారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలోకి చేరి ప్రస్తుతం మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

## చలాన్లు ఎగ్గొట్టి,, బండి వదిలి వెళ్లిపోయాడు

**వరంగల్ :** చక్కని బైక్ ఉంది. దూసుకుపోవడానికి రోడ్లున్నాయి. ఇంకేం అనుకున్నాడో కుర్రాడు. కానీ రూల్స్ ప్రకారం వెళ్తే సమస్యలు ఉండేవి కావు. కానీ అడ్డదిడ్డంగా నడపడం అలవాటుగా చేసుకున్నాడు. రోడ్డు మీద సీసీ కెమెరాలు ఉంటాయని.. అవి లేని చోట ట్రాఫిక్ పోలీసులు కెమెరాతో రెడీగా ఉంటారని భయపడలేదు. ఆ వారేం చేస్తారులే అన్నట్లుగా రెచ్చిపోయాడు. బైక్ తో విన్యాసాలు చేశాడు. చివరికి ఇప్పుడు ఆ బైక్ కే ఎసరు వచ్చింది. ఎందుకంటే పోలీసులు సీజ్ చేశారు. వరంగల్‌లో వాహన తనిఖీల్లో భాగంగా సాయంత్రం హన్మకొండ ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్ సీతా రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది అశోక జంక్షన్ వద్ద పెండింగ్ చలాన్లు ద్విచక్ర వాహనాల తనిఖీలు చేశారు. ఈ క్రమంలో ఓ బైక్ ను ఆపి చలాన్లు చెక్ చేశారు. చలాన్ మిషన్ కనీసం ఒక్క నిమిషం పాటు రీడింగ్ తీసుకుంది. డీ మార్ట్ సరుకుల బిల్లుగా అలా ప్రింట్ చేస్తూనే ఉంది. పోలీసులు కూడా ఆ బైక్ డ్రైవర్ వైపు.. ఆ బైక్ వైపు చూస్తూనే ఉన్నారు. ఓ నిమిషం తర్వాతా చాలా పెద్ద చలానా బిల్లుతో ప్రింట్ ఆగిపోయింది. మొత్తం 109 ట్రాఫిక్ చలాన్లు ఉన్నాయి. వాటి విలువ 26 వేల 310 రూపాయలు .ఆ బైకర్ ను హన్మకొండ ప్రాంతానికి చెందిన భిక్షపతి గా గుర్తించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ జంపింగ్, హెల్మెట్ లేకుండా వాహనం వంటి చలాన్లు ఉన్నాయి. అన్నింటికీ ఫోటోలు ఉన్నాయి. వాహనదారుడు భిక్షపతి కి పెండింగ్ చలాన్ల రసీదు అందజేశారు. ఫైన్లు చెల్లించేవరకు వాహనాన్ని పోలీస్ కస్టడీలోకి తీసుకొని ట్రాఫిక్ స్టేషన్ కు తరలించారు. ఇక్కడ కొసమెరుపేమిటంటే పోలీసులు తనిఖీలు చేస్తున్నప్పుడు కూడా భిక్షపతికి హెల్మెట్ లేదు. అలా దూసుకు వచ్చి దొరికిపోయాడు. మామా?లుగా ఆ బైక్ సెకండ్ హ్యాండ్ లో అమ్మితే యాభై వేలు కూడా వస్తాయో రావో కానీ ఇప్పుడు ఇంటికి వెళ్లి ఇరవై ఆరు వేల రూపాయలు తీసుకుని రావాల్సి ఉంటుంది. ఆ భిక్షపతి జులాయిగా తిరుగుతాడని పెద్దగా ఆలోచించి చెప్పాల్సిన పని లేదు. ఎందుకంటే కాస్త కనీస బాధ్యతగా ఏదైనా ఉద్యోగమో.. వ్యాపారమో చేసుకుని బతుకూంటే.. ఇంత నిర్లక్ష్యంగా ఉండదు. వంద కంటే ఎక్కువ సార్లు అది కూడా నాలుగైదు రోజులకోసారి ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి పోలీసులకు దొరకడు. సాధారణంగా ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించాలంటే ఎవరైనా .. పోలీసులు లేని చోట.. సీసీ కెమెరాలు లేని చోట చూసుకుని మాత్రమే చేస్తారు. కానీ భిక్షపతి మాత్రం ఇలాంటివి ఏమీ పట్టించుకోలేదు. తన దారి రహదారి అని దూసుకెళ్లాడు. కానీ ఎప్పుడో సారి దొరికిపోకతప్పదు. అలా దొరికిపోయి.. ఇప్పుడు నడుచుకుంటూ ఇంటికి పోవాల్సి వచ్చింది. ట్రాఫిక్స్ రూల్స్ ఉల్లంఘించడం హీరోయిజం కాదు.. చేజేతులా నష్టాన్ని.. వినాశనాన్ని కొని తెచ్చుకోవడమే.

## భూ భారతిలో భూ మిత్ర ఆప్షన్

**నల్గొండ :** తెలంగాణలో భూ భారతి పోర్టల్ అందుబాటులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే పలు మండలాల్లో సేవలు ప్రారంభమయ్యాయి. అయితే ఈ కొత్త పోర్టల్ లో 'భూమిత్ర' అనే కొత్త సర్వీస్ అందుబాటులోకి వచ్చింది. రైతులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు.తెలంగాణలో వ్యవసాయ భూముల నిర్వహణకు భూ భారతి పోర్టల్ అందుబాటులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే పలు మండలాల్లో ఈసేవలు ప్రారంభమయ్యాయి. దీని ఆధారంగానే రిజిస్ట్రేషన్ల ప్రక్రియతో పాటు పలు సేవలు అందుతున్నాయి.తాజాగా ఈ పోర్టల్ కు సంబంధించి ప్రభుత్వం మరో కొత్త అప్డేట్ ఇచ్చింది. పోర్టల్ లో భూ మిత్ర ఆప్షన్ అందుబాటులోకి వచ్చినట్లు తెలిపింది. ఈ ఆప్షన్ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత సేవలను పొందవచ్చు.ఆ ఆప్షన్ ద్వారా? భూ భారతిలో యూజర్లు అడిగే ప్రశ్నలకు అప్పటికప్పుడు సమాధానమిచ్చేలా ఈ చాట్ బాట్ పని చేస్తుందని ప్రభుత్వం తాజాగా వెల్లడించింది.రైతులు ప్రాథమికంగా ఇచ్చే వివరాలతో సరైన సమాచారం ఇవ్వడానికి ఈ భూ మిత్ర ఉపయోగపడుతుందని ప్రభుత్వం వెల్లడించింది. హెల్ప్ డెస్క్ కింద ఈ చాట్‌బాట్(భూ మిత్ర)ను వినియోగించనున్నారు.ప్రాసెస్ ఇలా?. ఈ సేవలను పొందటానికి ముందుగా (తెలంగాణ భూ భారతి) వెబ్ సైట్ లోకి వెళ్లాలి. హోం పేజీలో చివర్లో కనిపించే భూమిత్ర ఆప్షన్ పై క్లిక్ చేయాలి. ప్రాథమికంగా ఇక్కడ కొన్ని ప్రశ్నలు ఉంటాయి.. అవి కాకుండా ఇంకా ఏమైనా ప్రశ్నలు కూడా అడగొచ్చు. టైప్ చేసి సెండ్ చేస్తే? వెంటనే మీకు రిప్లై వస్తుంది. తద్వారా భూముల వివరాలు, లావాదేవీల నిర్వహణలో వచ్చే సందేహాలను నివృత్తి చేసే అవకాశం ఉంటుంది.ఇక తెలంగాణ ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన భూ భారతి పోర్టల్ లో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, ఆర్ఓఆర్ కరెక్షన్, నాలా, అప్పీల్, భూముల వివరాలు, భూముల మార్కెట్ విలువ, నిషేధిత భూములు, ఈ చలాన్ అప్లికేషన్ స్టేటస్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ వివరాలను తెలుసుకునే సేవలు అందుబాటులో ఉండేలా రూపకల్పన చేశారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.

## జువ్వాడి నర్సింగరావు రజనీ దంపతుల పెళ్లిరోజు...

**పట్టణంలోని నిరాశ్రయులకు అన్న వితరణ...**
**కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్**



కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు రజని దంపతుల పెళ్లిరోజు సందర్భంగా పట్టణంలోని నిరాశ్రయులకు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ చిటిమెల్లి రంజిత్ గుప్తా ఆధ్వర్యంలో అన్న వితరణ చేపట్టారు ఈ సందర్భంగా తిరుమల గంగాధర్ మాట్లాడుతూ ఇలాంటి పెళ్లి రోజులు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో తిరుమల గంగాధర్ చిటిమెల్లి రంజిత్ గుప్తాతో తో పాటు ఎతిరాజం నర్సయ్య నేతి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ప్రశాంత వాతావరణంలో బక్రీద్...

**ఈద్గాలు మసీదుల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షన...**
**జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**



జగిత్యాల జూన్ 07 (వుదయం ప్రతినిధి) జిల్లాలో ఈద్గాలు మసీదుల వద్ద బక్రీద్ ప్రార్థనలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ తెలిపారు జిల్లా కేంద్రంతో పాటు కోరుట్ల మెట్ పల్లి లో గల పలు ఈద్గాల వద్ద జరుగుతున్న ప్రార్థనలు ఎస్పి స్వయంగా పరిశీలించారు ఈద్గా మసీదుల వద్ద ప్రార్థనలకు ఎలాంటి అంతరాయం లేకుండా ట్రాఫిక్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు ముస్లింల త్యాగనిరతికి ధర్మ నిబద్ధతకి ప్రతీక బక్రీద్ పండుగ అని అత్యంత భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండగ జరుపుకుంటున్న ముస్లింల కు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు ఈకార్యక్రమంలో జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ తో పాటు డిఎస్పీలు రఘు చందర్ రాములు సిఐ లు వేణుగోపాల్ సురేష్ అనిల్ కుమార్ ఎస్ఐలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన కొమిరెడ్డి లింగారెడ్డి



కోరుట్ల జూన్ 07 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి పట్టణ 11వ వార్డు వెంకట్రావుపేట ఈద్గా వద్ద బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసి బక్రీద్ పండుగ గొప్పతనాన్ని చాటిన టిపిసిసి నాయకులు కొమిరెడ్డి లింగారెడ్డి ఈ కార్యక్రమంలో కొమిరెడ్డి లింగారెడ్డి తో పాటు గంగోని బాలయ్య ఖమ్మం నాగరాజ్ మేడిపల్లి రాజన్న పులి జనార్ధన్ మధు నాయక్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు

## పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు...



కోరుట్ల జూన్ 07 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో శనివారం శనివారం ముదిరాజు సంఘం 2 ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి ఆలయ ప్రత్యేక ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం మహా అన్నప్రసాద వితరణ చేపట్టారు పెద్దమ్మతల్లి దీవెనలు అందరిపై ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# మెట్పల్లిలో బక్రీద్ వేడుకలు...

ఇస్లాం విశ్వాసానికి త్యాగానికి ప్రత్యేకంగా జరుపుకునే పర్వదినం బక్రీద్ పండుగ...
మహమ్మద్ ప్రవక్త బోధించిన సమైక్యతను సోదర భావాన్ని అందరూ అనుసరించాలి...
కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు
జువ్వాడి కృష్ణారావు కు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన 7వ వార్డ్ ఇంచార్జ్ అబ్దుల్ జాకీర్...





మెట్ పల్లి జూన్ 07 (వుదయం విలేఖరి) మెట్ పల్లి పట్టణంలో బక్రీద్ పండుగ సందర్భంగా ఈద్గా వద్ద మైనార్టీ సోదరులను కలిసి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అనంతరం ఆయన మాట్లాడుతూ దైవ ప్రవక్త ఈబ్రహీం మహెూన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లిం సోదర సోదరీమణులందరూ బక్రీద్ పండుగను జరుపుకుంటారని పేదల పట్ల జాలి దయా కరుణ కలిగి ఉండటమే బక్రీద్ పండుగ పర్వదినం ఇచ్చే సందేశం అని ప్రజలందరూ అల్లాహ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా దేవునిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవించాలని ఇస్లాం విశ్వాసానికి త్యాగానికి ప్రతీకగా జరుపుకునే పర్వదినం బక్రీద్ పండుగ అని ఇట్టి బక్రీద్ పండుగ భక్తి విశ్వాసానికి ప్రత్యేక మహమ్మద్ ప్రవక్త బోధించిన సమైక్యతను సోదర భావాన్ని అందరూ అనుసరించాలని ఆకాంక్షిస్తూ అందరిలో స్నేహభవాన్ని కలిగించాలని కోరుకుంటున్నానన్నారు త్యాగానికి సహనానికి ప్రత్యేకంగా నిలిచే బక్రీద్ పండుగను శాంతి సామరస్యాలు వెండి విరిసేలా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు బక్రీద్ పండుగ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులందరూ బక్రీద్ పండుగను సుఖసంతోషాలతో భక్తుశ్రద్ధలతో ప్రశాంతమైన వాతావరణంలో ప్రతి ఒక్కరు పండుగ జరుపుకోవాలని కోరుకుంటున్నామన్నారు అనంతరం ఏడవ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అబ్దుల్ జాకీర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు ని తన స్వగృహానికి ప్రత్యేకంగా ఆహ్వానించి సన్మానించిన జాకీర్ సంఘీభావంతో ఒకరినొకరు అలై బలై మన సమాజం యొక్క గొప్ప సాంప్రదాయమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు భౌతికంగా కాకుండా భావోద్వేగంగా మానవతా విలువలతో మిళితమైన పండుగలే నిజమైన సమాజ బలం అని పేర్కొన్నారు ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి తిప్పిరెడ్డి నాయకులు వెంకట్ రెడ్డి కొమిరెడ్డి లింగారెడ్డి మహేందర్ అంజా గౌడ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బోడుప్పల్ లో ఘనంగా బక్రీద్ వేడుకలు



మేడిపల్లి జూన్07(వుదయం ప్రతినిధి): త్యాగానికి, విశ్వాసానికి, మానవతా విలువలకు, మత, సామాజిక ఐక్యతను పెంపొందించే బక్రీద్ పండుగను మేడ్చల్ మాల్కాజ్గిరి జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. నగరంలోని ప్రఖ్యాత కుతుబ్షాహీ అలంగీర్ మస్జీద్ నందు ముస్లింలు ప్రత్యేక "ఈద్ అల్ అధా " ప్రార్థనలు నిర్వహించారు. ఖుర్బానీ అంటే బలిదానం ఇవ్వడం, త్యాగం అనే అర్థాలున్నాయని ముస్లీం పెద్దలు అన్నారు. ఖుర్బానీ ఇవ్వడానికి హజరత్ ఇబ్రహీం అనే ప్రవక్త త్యాగమే కారణమని చెప్పారు. బక్రీద్ రోజున మాంసాన్ని మూడు భాగాలుగా చేసి ఒక భాగం పేదలకు, రెండో భాగం బంధువులకు, మరో భాగం తన కుటుంబం కోసం వినియోగించడం ఆనవాయితీ అని ముస్లీం సోదరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ తాజుద్దీన్,మహబూబ్ అలీ, ఖాదర్,హమీద్,పాషా,షఫీ, ఉరూజ్, ఫిరోజ్,అబ్బాస్, నిజాం,జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యార్థికి సన్మానం...



కోరుట్ల జూన్ 07 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామానికి చెందిన మరి పెల్లి మహెూన్నత తెలంగాణ మోడల్ స్కూల్ విభాగంలో 5వ తరగతిలో మండల స్థాయిలో మొదటి ర్యాంకు సాధించి తెలంగాణ రాష్ట్రంలో 10వ ర్యాంకు సాధించారు
ఉత్తమ ర్యాంకు సాధించిన మరిపెల్లి మహెూన్నత్ ను శనివారం పైడిమడుగు లోని వారి స్వగృహానికి వెళ్లి శాలువాతో సత్కరించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో మరింత శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తోపాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జనార్ధన్ నరేందర్ గౌడ్ పంచాయతీ కార్యదర్శి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## కుల మతాలకు అతీతంగా రక్తదానం...

**ముస్లింలు త్యాగానికి ప్రతీకగా జరుపుకునే పండుగ బక్రీద్...**
**అత్యవసర సమయంలో రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచిన ఆసిఫ్ ఖాజా...**



మెట్ పల్లి జూన్ 07 (వుదయం విలేఖరి) కోరుట్ల పట్టణంలోని శ్రీ శ్రీనివాస నర్సింగ్ హెూమ్ లో (డాక్టర్ ప్రభాకర్ హాస్పిటల్) చికిత్స పొందుతున్న కోరుట్ల మండలం నాగులపేట గ్రామానికి చెందిన అంజమ్మ అనే మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం బి పాజిటివ్ రక్తం అవసరమని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ రక్తదాతల అనుసంధానకర్త ఎనుగందుల ఉదయ్ కుమార్ బిగుట్ల కార్తీక్ సంప్రదించగా మెట్పల్లి పట్టణంలోని ఎస్సారెస్పీ క్యాంప్ లో నివాసముంటున్న ఆసిఫ్ ఖాజా ని సంప్రదించగా ఆసిఫ్ ఖాజా వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంకు కు వెళ్లి రక్త దానం చేయడం జరిగింది. ఆసిఫ్ కాజా బక్రీద్ పండుగ రోజున తనకు ఈ అవకాశం రావడం సంతోషంగా ఉందని ఈ అవకాశం కల్పించిన వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు అత్యవసర సమయంలో రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచిన ఆసిఫ్ ఖాజాని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రక్తదాతల అనుసంధానకర్త ఉదయ్ కుమార్ వంశీ యువజన సంఘాల సభ్యులు పేషెంట్ బంధువులు ఆసుపత్రి వైద్యులు స్నేహితులు అభినందించారు

## రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలి



నాగర్ కర్నూల్ జూన్ 07 (వుదయం ప్రతినిధి)ప్రాణాపాయ,అపద సంకట స్థితిలో ఉన్న వ్యక్తికి అవసరమైన రక్తదానం చేయడంతో వారీ ప్రాణాలు కాపాడుటలో యువత ముందుండాలని యువ శక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు అన్నారు. శనివారం నాడు నాగర్ కర్నూలు జిల్లా కేంద్రానికి చెందిన తిరుపతయ్య తీవ్రమైన రక్తహీనతతో బాధపడుతూ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి లో చికిత్సకు చేరారు. వైద్యులు నిర్ధారించి రక్తం తక్కువగా ఉంది ఎబి పాజిటివ్ రక్తం వెంటనే ఎక్కించాలి అనడంతో ఈ ప్రాంతంలో రక్తం లేకపోవడంతో యువశక్తి ఫౌండేషన్ ద మిషన్ సభ్యులు ప్రదీప్ వెంటనే స్పందించి అతనికి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచాడు. ఆరోగ్యవంతమైన యువతి యువకులు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని నాగర్ కర్నూలు జిల్లా యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షులు మహేందర్ తెలిపారు. ఈరోజు హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్ లో కిడ్నీ ఆపరేషన్ కోసం ఓ నెగటివ్,వనపర్తి జిల్లాలో తలసీమియా చిన్నారికి బి పాజిటివ్,నారాయణపేట జిల్లాలో గర్భిణీ స్త్రీకి బి నెగిటివ్ రక్తం, పాలమూరు జిల్లాలో గర్భిణీ స్త్రీకి బి నెగటివ్ రక్తం అందించామని కాగితాల మధు తెలిపారు. వివిధ జిల్లాలో యువత ముందుకు రావడంతో రక్తదానం ఉచితంగా అందజేస్తున్నామని ఆయన తెలిపారు. ఆపదలో ప్రాణాపాయ స్థితిలో రక్తం అవసరమైన వారు 9949446340,9908806285 నెంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు. రక్తదానం చేసిన యువతను అభినందించారు.

## భక్తి, విశ్వసనానికి ప్రతీక బక్రీద్..



రామకృష్ణాపూర్/జూన్ 07(వుదయం ప్రతినిధి) త్యాగాలకు ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగ వేడుకలు పట్టణంలో ముస్లిం సోదరులు శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక పాత పోలీస్ స్టేషన్ ఎదురుగా గల ఈద్గా వద్ద మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరొకరు అలయ్ బలయ్ చేసుకుంటూ బక్రీద్ శుభాకాంక్షలు తేలుకున్నారు. తమకు ఉన్నదంట్లో కొంత పేదలకు సహాయ పడాలని, నిస్వార్థపరంగా ఇతరులకు సేవ చేయడమే బక్రీద్ పండగ విశిష్టత అని మత పెద్దలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, ఎస్సై రాజశేఖర్ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, సభ్యులు యాకూబ్ అలీ, ఎండీ సలీం, తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ శిబిరాన్ని వినియోగించుకోవాలి

**–లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఏదునూరి శ్రీనివాస్**

పెద్దవంగర, జూన్ 7 (వుదయం ప్రతినిధి):ఆధునిక శాస్త్రీయ పద్ధతులపై నిర్వహించే శిక్షణ శిబిరాన్ని రైతులు వినియోగించుకోవాలని లయన్స్ క్లబ్ పెద్దవంగర అధ్యక్షుడు ఏదునూరి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రైతు విజ్ఞాన యాత్రలో భాగంగా ఈనెల 12 న హైదరాబాద్ లో రైతులు ఒక రోజు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. పత్తి, మిర్చి, వరి, ఇతర పంటలు సాగు చేసే రైతులు ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి గల రైతులు తమ పేర్లను రేపు సాయంత్రం 5 గంటల వరకు 9948170538 నమోదు చేసుకోవాలన్నారు.

## జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల జూన్ 07 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఓద్దినేని హరిచరణ్ రావు తండ్రి సురేందర్ రావు ఇటీవల మరణించగా శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు మేడిపల్లి మండల కేంద్రంలోని హరిచరణ్ రావు స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ పరామర్శలో జువ్వాడి కృష్ణారావు తోపాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ బోయిన్పల్లి సత్యనారాయణ రావు తదితరులు పాల్గొన్నారు

## నూతన జంటను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ కవిత



కోరుట్ల జూన్ 07 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కుమార్తె ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శనివారం మేడిపల్లి మండలం కొండాపూర్ మాజీ సర్పంచ్ ద్యావనపల్లి అభిలాష్ వివాహ ఇటీవల జరగగా శనివారం కొండాపూర్ లోని అభిలాష్ స్వగృహానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఓరుగంటి రమణ ఈనాడు వేణు జిల్లా ప్రజా ప్రతినిధులు నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ...

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు**



మెట్ పల్లి జూన్ 07 (వుదయం విలేఖరి) త్యాగానికి ప్రత్యేక బక్రీద్ పండుగ అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం కోరుట్ల నియోజకవర్గం లోని మెట్పల్లి పట్టణ ఈద్గాలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ తో కలిసి ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం పట్టణంలోని పలువురు ముస్లిం ప్రముఖుల ఇళ్లలోకి వెళ్లి వారి కుటుంబ సభ్యులను వృద్ధులను ఇతరులను కలిసి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తోపాటు మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ జెట్టి లింగం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి పట్టణానికి చెందిన ముస్లిం ప్రముఖులతో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు